పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 63 | గురువారం 4-6-2026 | పేజీలు 12 | వెల 5/-

# ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం

- ఇరవై ఒక్క మంది మృతి
- మంటల్లో చిక్కుకున్న విదేశీయులు
- సహాయక చర్యలు కొనసాగింపు








**న్యూఢిల్లీ, జూన్ 3 మీడియా టుడే**
దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం జరిగిన ఘోర అగ్నిప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. దక్షిణ ఢిల్లీలోని మాలవీయ నగర్ ప్రాంతంలో ఉన్న ఓ భవనంలో చెలరేగిన మంటల కారణంగా కనీసం ఇరవై ఒక్క మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. మృతుల్లో విదేశీ పౌరులు కూడా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాలవీయ నగర్ ప్రాంతంలోని భవనం దిగువ అంతస్తులో ఉన్న భోజనశాలలో ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది. అక్కడ ప్రారంభమైన మంటలు వేగంగా పై అంతస్తులకు వ్యాపించాయి. భవనంలో బస చేస్తున్న వారు ఒక్కసారిగా మంటలు, దట్టమైన పొగతో చిక్కుకుపోయారు. ప్రమాదం సంభవించిన సమయంలో పలువురు నిద్రలో ఉన్నట్లు తెలుస్తోంది. మంటల తీవ్రత పెరగడంతో ప్రాణాలు కాపాడుకునేందుకు కొందరు పై అంతస్తుల నుంచి కిందకు దూకారు. స్థానికులు వెంటనే స్పందించి రహదారిపై పరుపులు ఏర్పాటు చేసి వారిని రక్షించేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారమవుతున్నాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఎనిమిది అగ్నిమాపక వాహనాలతో మంటలను అదుపులోకి తెచ్చారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, ఇతర అత్యవసర బృందాలు కలిసి నలభై మందికి పైగా బాధితులను రక్షించి సమీప ఆసుపత్రులకు తరలించాయి. పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ భవనం విదేశాల నుంచి వైద్య చికిత్సల కోసం వచ్చిన వారు ఎక్కువగా బస చేసే కేంద్రంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఆఫ్రికా, మధ్య ఆసియా దేశాలకు చెందిన పలువురు అక్కడ నివసిస్తున్నట్లు వెల్లడైంది. మృతుల్లో కూడా విదేశీయులు ఉన్నట్లు ప్రాథమిక సమాచారం వెలువడింది. అగ్నిప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. భోజనశాలలోనే మంటలు ప్రారంభమై ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబాలకు సంతాపం తెలిపారు.

# తెలంగాణ-దక్షిణాఫ్రికా కొత్త బంధం

## నైపుణ్య రంగంలో భాగస్వామ్యం
## వైద్య పర్యాటకానికి కొత్త ఊతం
## పెట్టుబడులపై పరస్పర ఆసక్తి



**హైదరాబాద్, జూన్ 3 మీడియా టుడే**
తెలంగాణ రాష్ట్రం, దక్షిణాఫ్రికా మధ్య విద్య, నైపుణ్యాభివృద్ధి, వైద్య పర్యాటకం, పెట్టుబడుల రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించేందుకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాల్ మషాటిలే నేతృత్వంలోని ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంతో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరు పక్షాలు పరస్పర ప్రయోజనాల దిశగా కలిసి పనిచేయాలని అంగీకరించాయి. సమావేశంలో ముఖ్యమంత్రి హైదరాబాద్‌ను విద్య, నైపుణ్య శిక్షణ, సాంకేతిక రంగాలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్న విధానాన్ని వివరించారు. సమాచార సాంకేతికం, ఔషధ తయారీ, రక్షణ, అంతరిక్ష రంగాలకు అవసరమైన నైపుణ్య మానవ వనరులను తెలంగాణ అందిస్తోందని తెలిపారు. ప్రపంచంలోని ప్రముఖ సంస్థల సామర్థ్య కేంద్రాలు హైదరాబాద్‌లో ఏర్పాటవుతున్నాయని, ఇది రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఆధునిక వైద్య సేవలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయని ముఖ్యమంత్రి వివరించారు. తక్కువ వ్యయంతో నాణ్యమైన వైద్య చికిత్సలు అందుబాటులో ఉండటంతో అనేక దేశాల ప్రజలు నగరానికి వస్తున్నారని చెప్పారు. నైపుణ్య మానవ వనరుల కేంద్రంగా, వైద్య పర్యాటక కేంద్రంగా హైదరాబాద్‌ను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వెల్లడించారు. ఈ ఏడాది డిసెంబరులో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సుకు దక్షిణాఫ్రికా పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు హాజరుకావాలని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. గత ఏడాది నిర్వహించిన సదస్సు అపూర్వ విజయాన్ని సాధించిందని, ప్రపంచవ్యాప్తంగా ప్రముఖులు పాల్గొన్నారని గుర్తు చేశారు. దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాల్ మషాటిలే ఈ ఆహ్వానాన్ని స్వాగతిస్తూ ప్రతినిధి బృందంతో కలిసి హాజరయ్యేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో ముప్పై వేల ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్న భారత భవిష్య నగర ప్రణాళికను కూడా ముఖ్యమంత్రి వివరించారు. శూన్య కాలుష్య లక్ష్యంతో అంతర్జాతీయ ప్రమాణాల మౌలిక వసతులు కలిగిన ఆధునిక నగరంగా దీన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాల్ మషాటిలే మాట్లాడుతూ భారత్, దక్షిణాఫ్రికా దేశాల మధ్య చారిత్రక సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఆఫ్రికా ఖండంలోని విస్తృత మార్కెట్లకు భారత సంస్థలకు దక్షిణాఫ్రికా ఒక ముఖ్య ద్వారంగా నిలుస్తుందని చెప్పారు. ముఖ్యంగా ఔషధ పరిశ్రమలకు భారీ అవకాశాలు ఉన్నాయని పేర్కొంటూ, ఇరు ప్రాంతాల మధ్య ఆర్థిక, పారిశ్రామిక సహకారం మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రష్యా నుంచి భారత్‌కు చేరిన నాల్గవ
# సుదర్శన్ ఎస్-400 స్క్వాడ్రన్



**న్యూఢిల్లీ,జూన్ 3 మీడియా టుడే**
రష్యా నుంచి ఎస్-400 సుదర్శన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టం నాల్గవ స్క్వాడ్రన్ భారత్‌కు చేరుకుంది. దీంతో భారత గగనతల రక్షణ మరింత బలోపేతం కానుంది. ఎస్-400 సుదర్శన్ సుదీర్ఘ శ్రేణి ఎయిర్‌డిఫెన్స్ సిస్టం రష్యా నుంచి నౌకలో భారత్‌కు వచ్చినట్టు రక్షణ శాఖ వర్గాలు బుధవారంనాడు తెలిపాయి. త్వరలోనే ఆపరేషన్ ఏరియాలో దీనిని మోహరించనున్నట్టు వెల్లడించాయి. భారత్ 2018లో రూ.35,000 కోట్లతో 5 స్క్వాడ్రన్ల కొనుగోలుకు రష్యాతో ఒప్పందం చేసుకుంది. ఇందులో 3 స్క్వాడ్రన్లను రెండేళ్ల క్రితమే భారత్ అందుకుంది. నాల్గవది తాజాగా భారత్ చేరుకుంది. మరి కొద్ది నెలల్లోనే 5వ స్క్వాడ్రన్ కూడా భారత్‌కు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ జరిపిన డ్రోన్, క్షిపణులను ఎస్-400 సుదర్శన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ అత్యంత సమర్ధవంతంగా కూల్చివేసింది. ఏకకాలంలో 300 లక్ష్యాలను ట్రాక్ చేసి, 40 నుంచి 400 కిలోమీటర్ల దూరంలోని శత్రు క్షిపణులను, డ్రోన్లు, స్టెల్త్ ఫైటర్ జెట్‌లను ఈ ఎయిర్ డిఫెన్స్ సిస్టం సమర్ధవంతంగా తిప్పికొట్ట గలదు. కాగా, భారత్ సైతం రష్యా సిస్టమ్ తరహాలోనే శత్రువిమానాలను కుప్పకూల్చే డిఫెన్స్ సిస్టమ్ 'కుషా'ను స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేస్తోంది. దీని అభివృద్ధి, ఉత్పత్తిలో భాగస్వామిగా ఇండియన్ డిఫెన్స్ మేజర్ సోలార్ ఇండస్ట్రీలు భాగస్వామిగా వ్యవహరిస్తున్నాయి. రష్యా నుంచి ప్రస్తుతం అందుకున్న ఎస్-400 సుదర్శన్ ఎయిర్ డిఫెన్స్‌ను పశ్చిమబెంగాల్‌లో మోహరించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

## విద్వేషాలు దేశానికి
# శ్రేయస్కరం కాదు

### ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**అమరావతి, జూన్03: మీడియా టుడే**
'తెలంగాణ భారతదేశంలో అంతర్భాగం. ఎవరైనా అక్కడకు వెళ్ళవచ్చు, ఆస్పత్రిలో చూపించుకోవచ్చు. హద్దులకు ఫెన్సింగ్‌లు వేస్తారేమో కానీ, మనుషుల మనసులకు వేయలేరు కదా!' అని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్య మంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అమరావతిలో పర్యటించిన ఆయన.. అక్కడి 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రం కోరుకోవడం వేరని, కానీ తెలుగువారి కోసం ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఎప్పుడూ వేరే రాష్ట్రం వారు రాకూడదని చెప్పలేదని గుర్తుచేశారు. తెలంగాణలో ఆంధ్రా కాంట్రాక్టర్లు, ఏపీలో తెలంగాణ కాంట్రాక్టర్లు పనులు చేసుకుంటున్నప్పుడు ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం ఎందుకని పవన్ ప్రశ్నించారు. పుష్కర కాలం తర్వాత కూడా ఇంత ద్వేషం ఉంటుందని తాను అనుకోలేదన్నారు. 'హైదరాబాద్ నా ఇల్లు, నా పార్టీ అక్కడే ఆవిర్భవించింది. అక్కడికి వెళ్ళడానికి ఎవరి అనుమతి తీసుకోవాల్సిన అవసరం నాకు లేదు. తెలంగాణలో పుట్టిన భూమి పుత్రులు సభలు పెట్టుకుంటే తప్పేంటి?'అని నిలదీశారు. ఈ వివాదం చినికి చినికి గాలివాన అయిందే తప్ప దీని వెనుక ఎలాంటి కుట్ర లేదన్నారు. బీఆర్ఎస్ నేత కేటీఆర్‌తో తనకు సోదర సమాన బంధం ఉందని, ఆయన తప్పుగా మాట్లాడి ఉండరని అభిప్రాయపడ్డారు. అలాగే ఈ వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి పాత్ర కూడా ఉండదన్నారు. కాంగ్రెస్ పార్టీలోని కొంతమంది నేతలే పనిగట్టుకుని ఇలాంటి విద్వేషాలు రేపుతున్నారని పవన్ మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు ఇతర రాష్ట్రాలకు వెళ్లి పోటీ చేయవచ్చు కానీ, తాము వస్తే బెదిరిస్తారా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ దేశమంతా తిరిగినా ప్రయోజనం ఏముందని, బూర్గుల రామకృష్ణారావు, పీవీ నరసింహారావు వంటి మహనీయుల త్యాగాలను గుర్తించాలని హితవు పలికారు. ఇలాంటి ప్రాంతీయ విద్వేషాలకు ముగింపు పలకడమే తన తపన అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.


# 114 రఫేల్స్ కావాలి!

## ఫ్రాన్స్‌కు ఎల్‌వోఆర్ జారీ చేసిన భారత్
## ఒప్పందంపై చర్చించేందుకు ఫ్రాన్స్ వెళ్లిన ఐఏఎఫ్ చీఫ్
## రక్షణ రంగం బలోపేతం దిశగా కీలక ముందడుగు



**న్యూఢిల్లీ, జూన్ 2: మీడియా టుడే**
భారత రక్షణ రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక ముందుడుగు పడింది. భారత వాయుసేన (ఐఏఎఫ్) కోసం 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించి రక్షణ శాఖ ఫ్రాన్స్‌కు అధికారికంగా అభ్యర్థన పత్రం (లెటర్ ఆఫ్ రిక్వెస్ట్) జారీ చేసింది. సుమారు రూ.3.25 లక్షల కోట్ల విలువైన ఈ రక్షణ ఒప్పందం కోసం రక్షణ శాఖకు చెందిన సేకరణ విభాగం గతవారం ఈ అభ్యర్థన పత్రాన్ని సమర్పించినట్టు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ భారీ డీల్‌పై చర్చించేందుకు వైమానిక దళాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ సోమవారం ఫ్రాన్స్‌కు చేరుకున్నారు. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా ఆయన ప్రతిపాదిత ఒప్పందంపై చర్చించడంతోపాటు రఫేల్ యుద్ధ విమానాల తయారీ సంస్థ దసో ఏవియేషన్ ప్లాంట్‌ను సందర్శించే అవకాశం ఉంది. ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ పర్యటన అనంతరం ఈ నెలలోనే ప్రధాని మోదీ కూడా ఫ్రాన్స్ పర్యటనకు వెళ్లే అవకాశం ఉంది. ఈ సందర్భంగా రఫేల్ ఒప్పందం చర్చకు వచ్చే అవకాశం ఉంది. కాగా, భారత్ సమర్పించిన లెటర్ ఆఫ్ రిక్వెస్ట్ (ఎల్‌వోఆర్)ను ఫ్రాన్స్ పరిశీలించి దానిపై 2-3 నెలల్లో స్పందించే అవకాశం ఉంది. అందులో ధర, ఉత్పత్తి సామర్థ్యం, లాజిస్టిక్స్ సపోర్ట్ వంటి అంశాలను వెల్లడిస్తుంది. ధర, ఇతర అంశాలపై తుది చర్చల అనంతరం ఈ ఏడాది చివరినాటికి ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. ప్రతిపాదిత ఒప్పందం ప్రకారం.. మేకిన్ ఇండియా కార్యక్రమం కింద ఫ్రాన్స్‌కు చెందిన దసో ఏవియేషన్ ఒక భారతీయ సంస్థతో కలిసి 90 నుంచి 94 రఫేల్ యుద్ధ విమానాలను భారత్‌లోనే తయారు చేయాల్సి ఉంటుంది. మిగిలిన విమానాలను మాత్రం దసో ఏవియేషన్ ఫ్రాన్స్‌లోనే తయారుచేసి వాటిని ఎగిరే స్థితిలో భారత్‌కు అందజేస్తుంది. 114 రఫేల్స్ ఒప్పందంతోపాటు.. విమాన వాహక యుద్ధనౌకల కోసం భారత నౌకాదళం దసో ఏవియేషన్ నుంచి ప్రత్యేకంగా రూపొందించిన 26 రఫేల్ మెరైన్ యుద్ధ విమానాలను సేకరించనుంది. దీనికి సంబంధించిన ఒప్పందం గతేడాది ఏప్రిల్ 28న కుదిరింది. 2016లో కుదిరిన ఒప్పందం కింద అందుకున్న 36 రఫేల్ ఫైటర్ జెట్లను వాయుసేన ఇప్పటికే వినియోగిస్తోంది. తాజా ప్రతిపాదిత ఒప్పందం కుదిరి 114 రఫేల్స్‌ను అందుకుంటే భారత్ వద్ద ఉండే రఫేల్స్ బలం 176కు పెరుగుతుంది. భారత వాయుసేన అధికారికంగా తన బలాన్ని 42 స్క్వాడ్రన్లకు పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ.. పాత విమానాల సేవల విరమణ, కొత్త విమానాల సేకరణ, ఉత్పత్తిలో జాప్యం కారణంగా ప్రస్తుతం ఐఏఎఫ్ వద్ద 29 యాక్టివ్ స్క్వాడ్రన్లు మాత్రమే ఉన్నాయి.మిగ్-21లను దశలవారీగా తొలగించిన తర్వాత భారత్‌కు ఫైటర్ జెట్ల కొరత తీవ్రమైంది.

## కాంగ్రెస్‌కు రాజ్యసభ సీటు
# కేటాయించిన విజయ్ టీవీకే



చెన్నై: తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం తమ కీలక భాగస్వామ్య పార్టీ అయిన కాంగ్రెస్‌కు రాజ్యసభ స్థానం కేటాయించింది. తమిళనాడు నుంచి రాజ్యసభ స్థానానికి జూన్ 18న ఎన్నిక జరుగనుంది. కాంగ్రెస్‌కు రాజ్యసభ సీటును కేటాయించిన విషయాన్ని ముఖ్యమంత్రి విజయ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. 'ఈనెల 18న తమిళనాడులో రాజ్యసభకు ఎన్నిక జరుగనుంది. ఆ రాజ్యసభ సీటును మా భాగస్వామ్య పార్టీ అయిన కాంగ్రెస్‌కు కేటాయించాలని టీవీకే నిర్ణయం తీసుకుంది' అని విజయ్ పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మైలం నియోజకవర్గం నుంచి ఎన్నికైన రాష్ట్ర మాజీ మంత్రి సీవీ షణ్ముగం తన రాజ్యసభ స్థానానికి మే 7న రాజీనామా చేశారు. దీంతో ఆ స్థానానికి ఎన్నిక జరుగుతోంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం జూన్ 8వ తేదీ వరకూ రిటర్నింగ్ అధికారి ముందు నామినేషన్లు దాఖలు చేసుకోవలసి ఉంటుంది. 9వ తేదీ ఉదయం 11 గంటలకు నామినేషన్ల పరిశీలన ఉంటుంది. 11వ తేదీతో నామినేషన్ల ఉపసంహారణ గడువు ముగుస్తుంది. ఒకరు కంటే ఎక్కువ మంది పోటీలో ఉంటే జూన్ 18వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 4 వరకూ సెక్రటేరియట్‌లో పోలింగ్ నిర్వహిస్తారు.

# వనపర్తి. కొత్తకోట ఇంచార్జి సహాయ ఎస్సీ అభివృద్ధి అధికారిగా

## బాధ్యతలు స్వీకరించిన కొప్పునూర్ వసతిగృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి




**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జూన్ 4**

చిన్నంబావి : కొప్పునూర్ వసతిగృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి వనపర్తి కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం వనపర్తి మరియు కొత్తకోట ఇంచార్జి ఎస్సీ అభివృద్ధి అధికారిగా జాయిన్ అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – జిల్లాలోని ఎస్సీ హాస్టల్ విద్యార్థుల సంక్షేమశీ చూడటమే కాకుండా విద్యార్థుల స్కాలర్షిప్స్ చూడటం,ఎస్సీ యువత కులాంతర వివాహం చేసుకుంటే వాళ్ళ గ్రామానికి వెళ్లి విచారణ చేసి అన్నీ సరిగ్గా ఉంటే ప్రభుత్వం అందించే డబ్బుల మంజూరికై సిపార్సు చేయడం జరుగుతుంది.హాస్టల్లో మెనూ సక్రమంగా అమలుపరచడానికి అవసరమయ్యే సరకులు కొనడానికి మరియు ఇతరత్ర పనులకోసం అవసరమైన బడ్జెట్ మంజూరు చేయడానికి పై అధికారికి సిపార్సు చేయబడుతుంది.దళిత హాస్టల్ విద్యార్థులకు,ప్రజలకు ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రకాల ప్రయోజనాలు రావడానికి విశేష కృషి చేయబడుతుంది.ఇట్టి ప్రయోజనాలను దళిత విద్యార్థులు,దళిత ప్రజలందరూ తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రవీందర్ రెడ్డి ఎస్సీ విద్యార్థులకు,ప్రజలకు ఉపయోగపడే వృత్తిలో జాయిన్ అయినందుకు ఆఫీస్ సిబ్బంది, జిల్లాలోని వివిధ వసతిగృహ సంక్షేమ అధికారులు,వర్కర్స్ అభినందనలు తెలియజేశారు.

# ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో ముందస్తు చర్యలను ముమ్మరం చేయాలి

**జిల్లాల వారీగా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలి**

**రైతులకు వాతావరణ ఆధారిత సాంకేతిక సలహాలు అందించాలిలి**

**వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్రమోహన్, ఐఏఎస్**



**హైదరాబాద్, జూన్ 3**

ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయ శాఖ చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై ఈరోజు రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ కె. సురేంద్రమోహన్, ఐఏఎస్ అధ్యక్షతన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, సహకార శాఖ మరియు వ్యవసాయ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వ్యవసాయ సంచాలకులు డా. బి. గోపీ, ఐఏఎస్ కూడా సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నందున అన్ని జిల్లాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షపాతం లోటు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాల వారీగా కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసి అమలు చేయాలని ఆదేశించారు.ప్రత్యామ్నాయ పంట ప్రణాళికలు, విత్తనాల లభ్యత, ఎరువుల సరఫరా, నీటి సంరక్షణ చర్యలు మరియు రైతులకు అవగాహన కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తక్కువ నీటి అవసరమున్న పంటల సాగుపై రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిం చాలని ఆదేశించారు .వాతా వరణ శాఖ సూచనలను నిరం తరం పరిశీలిస్తూ రైతులకు క్షేత్రస్థాయిలో సకాలంలో సాంకేతిక సలహాలు అందించాలని, వ్యవసాయ విస్తరణ వ్యవస్థను మరింత సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. వ్యవసాయ శాఖ, వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వాతావరణ శాఖల సమన్వయంతో రైతులకు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాలని పేర్కొన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎల్‌నినో పరిస్థితుల ప్రభావాన్ని తగ్గించేందుకు అవసరమైన ముందస్తు చర్యలు, ప్రత్యామ్నాయ పంట ప్రణాళికలు మరియు రైతులకు అందించాల్సిన సాంకేతిక మార్గదర్శకాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ, సహకార శాఖ, వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు మరియు జిల్లా వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ ఎరువుల సరఫరాపై ప్రత్యేక దృష్టి

**ఎరువుల విక్రయాల్లో ఇతర ఉత్పత్తులకు లింకు చేసి అమ్మొద్దు**

**ఎంఆర్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు**

**: వ్యవసాయ సంచాలకులు డా. బి. గోపీ, ఐఏఎస్**




**హైదరాబాద్, మీడియా టుడే జూన్ 3**

మంగళవారం ఉదయం వ్యవసాయ కమిషనరేట్ కార్యాలయంలో వ్యవసాయ సంచాలకులు డా. బి. గోపీ, ఐఏఎస్ అధ్యక్షతన ఎరువుల డీలర్ల సంఘం ప్రతినిధులు, హోల్‌సేల్ డీలర్లు మరియు ఎరువుల తయారీ సంస్థల ప్రతినిధులతో ఖరీఫ్ (వానాకాలం) సీజన్‌లో ఎరువుల సరఫరా, నిల్వలు మరియు విక్రయాలపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సంచాలకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన ఎరువులు రైతులకు సకాలంలో అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాల వారీగా ఎరువుల నిల్వలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఎలాంటి కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఎరువుల విక్రయాల సందర్భంగా పురుగుమందులు, సూక్ష్మపోషకాలు లేదా ఇతర వ్యవసాయ ఉత్పత్తులను బలవంతంగా కొనుగోలు చేయించే లింకింగ్ విధానాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరాదని స్పష్టం చేశారు. రైతులు కోరిన ఎరువులను మాత్రమే విక్రయించేలా చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో ఫిర్యాదులు వచ్చినట్లయితే వెంటనే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.అదేవిధంగా గరిష్ట చిల్లర ధర (వీ=ా) కంటే అధిక ధరలకు ఎరువులను విక్రయించినట్లు గుర్తించినట్లయితే సంబంధిత డీలర్లు, విక్రేతలపై ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు-1985 ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో తనిఖీలు ముమ్మరం చేసి రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని సూచించారు. ఎరువుల సరఫరా, నిల్వలు మరియు పంపిణీ వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఈ కార్యక్రమంలో శ్రీ రాహుల్ రాజ్ ప్రత్యేక సంచాలకులు సహకార శాఖ ,వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, ఎరువుల తయారీ సంస్థల ప్రతినిధులు, డీలర్ల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మెదక్‌లో ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

## మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు



**మెదక్ జిల్లా మీడియా టుడే ప్రతినిధి జూన్ 3**

జనహృదయ నేత జనం మెచ్చిన నాయకులు మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు. హరీష్ రావు జన్మదిన వేడుకలను మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ని సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,న్యాయవాది జీవన్ రావు,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు పార్టీ శ్రేణులతో కలిసి మెదక్ పట్టణంలోని సాయి బాలాజీ గార్డెన్‌లో కేక్ కట్ చేసి హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ రక్తదాన శిబిరంలో న్యాయవాది జీవన్ రావుతో పాటు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ,పలువురు యువకులు,అభిమానులు రక్తదానాన్ని చేశారు.ఈ సందర్భంగా పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ గులాబీ జెండాను చేతబట్టినప్పటి నుంచి ఆయన అడుగుజాడల్లో నడిచిన వ్యక్తి తన్నీరు హరీష్ రావు అని పేర్కొన్నారు. 2001 నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో కేసీఆర్‌తో కలిసి ప్రతి జిల్లాను సందర్శిస్తూ ఉద్యమకారులను ఉత్తేజపరిచిన నాయకుడు హరీష్ రావు అని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం కేసీఆర్ ప్రభుత్వంలో హరీష్ రావు ఇరిగేషన్ మరియు ఆర్థిక శాఖ మంత్రిగా సమర్థవంతంగా పనిచేశారని తెలిపారు. ఇరిగేషన్ మంత్రిగా కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని, ఆర్థిక శాఖ మంత్రిగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో విశేష కృషి చేశారని కొనియాడారు.ప్రజాసేవే ధ్యేయంగా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న హరీష్ రావు రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన చూపుతున్న చిత్తశుద్ధి, అంకితభావం, సేవాతత్పరత ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని అన్నారు. హరీష్ రావు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు.మెదక్ ఎంసీహెచ్ ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తం కొరత ఉందని తెలిసిన వెంటనే హరీష్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో రక్తదానం చేసిన యువకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, సేకరించిన రక్తాన్ని మెదక్ రక్తనిధి ద్వారా పేద ప్రజలకు అందుబాటులో ఉంచుతామని చెప్పారు. దీనివల్ల రక్తం కొరత సమస్య కొంత మేర తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.మరోసారి మెదక్ జిల్లా తరపున,బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల తరపున హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి. జగపతి, కృష్ణారెడ్డి,గంగా నరేందర్, మున్సిపల్ కౌన్సిలర్ దీపక్ కుమార్,మాజీ కౌన్సిలర్లు మాయ మల్లేశం,ఆర్.కే. శ్రీనివాస్, చంద్రకళ,నాయకులు కృష్ణ గౌడ్, లింగా రెడ్డి, సోములు, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాలా గౌడ్,మెదక్, హవేలీఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు మంజ గౌడ్, సీహెచ్. శ్రీనివాస్ రెడ్డి,నియోజకవర్గంలో వివిధ మండలాల సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీలు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యువతా మేలుకో భవిష్యత్తును కాపాడుకో!

## సామాజిక వేత్త మారం శ్రీనివాస్



**మిర్యాలగూడ, జూన్ 3 (మీడియా టుడే):**

నేను పదే పదే చెబుతూనే ఉన్నాను..పది ఏళ్ల పిల్లల్లోనే మార్పు మొదలవుతుంది జాగ్రత్త అని, కానీ జరుగుతున్నది చూస్తుంటే గుండె తరుక్కుపోతుంది. తల్లిదండ్రులుచిన్న పిల్లలకు ఏడ్చినప్పుడల్లా ఫోన్ చేతిలో పెడుతున్నారు. గేమ్స్, రీల్స్‌కు బానిసలను చేస్తున్నారు. ఆ పసి మనసులను మీరే చెడగొడుతున్నారు. పాన్ షాపు, సిగరెట్ డబ్బాల దగ్గర వృద్ధులు ఉండాలి. కానీ 15 ఏళ్ల కుర్రాళ్లు నిలబడి ఉంటున్నారు. లిక్కర్ షాపుల క్యూలైన్ లో పెద్దవాళ్లు ఉండాలి. కానీ 20 ఏళ్ల యువకులు సీసాలు పట్టుకొని తిరుగుతున్నారు. యువతకు 40-50 ఏళ్లు వచ్చేసరికే అడ్డమైన వ్యసనాలకు బానిసై షుగర్, బిపి, గుండె జబ్బులు, కిడ్నీ ఫెయిల్యూర్, యాక్సిడెంట్లు, అంగవైకల్యంతో రోడ్డున పడుతున్నారు. ఈరోజు రోడ్ల మీద చూడండి 80% శ్రద్ధాంజలి ఫ్లెక్సీలు 25 నుండి 35 ఏళ్ల యువతవే ఒక తరం మొత్తం సమాధి అవుతుంది. ఒక సామాజిక వేత్తగా నా యొక్క విన్నపం తల్లిదండ్రులారా పిల్లలకు 16 ఏళ్ల వరకు స్మార్ట్ ఫోన్ ఇవ్వకండి. వాళ్లతో టైం గడపండి. యువతా..నీ జీవితం నీ చేతుల్లోనే ఉంది. కిక్ కోసం కుటుంబాన్ని రోడ్డున పడేయకు. ప్రభుత్వాలారా..స్కూళ్లలో వ్యసనాలపై అవగాహన కార్యక్రమాలు పెట్టండి. ఒక తరాన్ని కాపాడుకుందాం. ఇది నా ఆవేదన, నా విజ్ఞప్తి.

# దాతల సహకారం అభినందనీయం, సర్పంచ్



**నడిగూడెం ,జూన్ 3 (మీడియా టుడే)-:**

సూర్యాపేట జిల్లా ,నడిగూడెం మండలం రామాపురం లో వేంచేసియున్న ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో తిప్పిరెడ్డి బసిరెడ్డి జ్ఞాపకార్థం ,వారి సతీమణి కాంతమ్మ, కుమారుడు తిప్పిరెడ్డి వీరారెడ్డి కూతురు, పుష్పావతి,ల సహకారంతో రేకుల షెడ్డు , గర్భగుడి గేటు, వాటర్ ట్యాంకు, మోటరు , బల్లాలు వగైరా సుమారు మూడు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించి దాతృత్వం చాటుకున్నారు. దాతలను స్థానిక సర్పంచ్ బూతుకూరు వెంకటరెడ్డి , ఉప సర్పంచ్ మందుల నాగార్జున్, సీనియర్ జర్నలిస్ట్ ఏనుగుల వీరాంజనేయులు, ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తిప్పిరెడ్డి హనుమారెడ్డి, సింగారెడ్డిశేషి రెడ్డి, గురువా రెడ్డి, మోహన్ రెడ్డి, పుల్లారెడ్డి, చిన్న కోటిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటప్ప రెడ్డి గ్రామస్తులు అభినందించారు.

# కొలతలతో సంబంధం లేకుండా కూలీ ఇవ్వాలి,పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి. జూవీ డిమాండ్




**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి, (జూన్ 3)**

కొలతలతో సంబంధం లేకుండా ప్రతి కూలికి ప్రభుత్వం నిర్ణయించిన 307 రూపాయలు, కరువు భత్యం 20 రూపాయల కూలీ ఇవ్వాలని జూవీ జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు.గద్వాల మండలం గోనుపాడు గ్రామంలో ఉపాధి కూలీలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విబిజి రాంజీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నిర్ణయించిన కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.గోనుపాడు గ్రామంలో గత 3 నెలలుగా కూలీలు పెండింగ్ లో ఉన్నాయని 100 నుండి 150 కూలీ మాత్రమే కూలి ఖాతాలో జమ అవుతున్నాయని వారానికి ఒకసారి కూలీ డబ్బులు ఇవ్వడం లేదని అన్నారు. పని ప్రదేశాలలో మంచి నీరు,ా=ా ప్యాకెట్లు ఇవ్వడం లేదని జాబ్ కార్డులలో అదనపు కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయడం లేదని కొంతమంది కి ఫోటో క్యాప్చర్ వంటి సమస్యలు వస్తున్నట్లు తమ దృష్టికి తెచ్చారని అన్నారు .ప్రభుత్వం నిర్ణయించిన కూలీ అమలు కానప్పుడు ఇక కూలీలు పనిచేసి ఏం ప్రయోజనమని ప్రశ్నించారు.కుటుంబ సభ్యుల పేర్లు జాబ్ కార్డులో నమోదు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు.సాంకేతిక నిపుణులు ఉన్నపటికీ ఇంకా క్షేత్ర స్థాయిలో ఫోటో క్యాప్చర్ బ్యాంకు ఖాతా వంటి సమస్యలు పదే పదే ఉత్పన్నం అవుతుంటే అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యటనలు జరిపి కూలీలతో నేరుగా మాట్లాడకపోవడం వల్ల కూలీల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు.అనంతరం గోనుపాడు గ్రామ కన్వీనర్ గా వెంకటేష్, కో కన్వీనర్ గా బలరాం, కమిటీ సభ్యులుగా హసీనా, నీలమ్మ, మద్దిలేటి, ఆంజనేయులు ,సుభాన్, సవారమ్మ, గోపాల్, మల్లీశ్వరి లను ఎన్నుకున్నారు.జూన్ 5 న జిల్లా కేంద్రంలోని వాల్మీకి కమ్యూనిటీ హాల్ లో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలకు ప్రతి ఒక్క కూలీ హాజరు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో భాష,రంజాన్ బి, చంద్రమ్మ, దౌలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పిట్టల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో హరీష్‌రావు జన్మదిన వేడుకలు

**- కేక్ కటింగ్, ఉచిత వైద్య, దంత వైద్య, రక్తదాన శిబిరాల్లో పాల్గొన్న బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్, జూన్ 3 (మీడియా టుడే ప్రతినిధి):**

మాజీ మంత్రి, తెలంగాణ ఉద్యమకారుడు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు జన్మదినం సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలోని చిల్కానగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ యువజన నాయకుడు పిట్టల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కేక్ కటింగ్‌తో పాటు ఉచిత వైద్య శిబిరం, దంత వైద్య శిబిరం, మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై హరీష్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర అభివృద్ధిలో హరీష్‌రావు చేసిన సేవలను ఆయన కొనియాడారు. ప్రజా సేవ లక్ష్యంగా నిర్వహిస్తున్న వైద్య, రక్తదాన శిబిరాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. అనంతరం రక్తదాతలను, వైద్య సిబ్బందిని అభినందించిన ఎమ్మెల్యే, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, హరీష్‌రావు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
గురువారం, జూన్ 4, 2026

# అధికార పార్టీ నాయకులు ఒంటెద్దు పోకడ మానుకోవాలి

**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి అందని ఆహ్వానాలు**

**బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుడిగం కిరణ్ కుమార్ వర్మ**



**చిలుకూరు జూన్ 3 (మీడియా టుడే)–:** చిలుకూరు మండలం రామచందర్ నగర్ గ్రామంలో మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకల సందర్భంగా సర్పంచి పాయిలి నాగరాజు జాతీయ జెండా ఆవిష్కరించారు వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా మాజీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుడిగం కిరణ్ కుమార్ వర్మ బుధవారం గ్రామంలో విలేకరుల సమావేశం పెట్టి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచి గ్రామ పంచాయతీ కార్యదర్శి తీరు బాగాలేదని అధికార పార్టీ దాహంతో ఒంటెద్దు పోకడ పోతున్నారని ఎద్దేవ చేశారు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలకు ఆహ్వానం పంపాక పోవటం పై ఆగ్రహం వ్యక్తం చేశారు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో ఏనాడు ప్రతిపక్ష నాయకులను చిన్నచూపు చూడ లేదని అందరిని కలుపుకోపోతూ గ్రామంలో గ్రామపంచాయతీలో కన్నుల పండుగ కార్యక్రమాలు జరుపుకునే వారము అని అన్నారు కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతిపక్ష నాయకులను గ్రామంలో పెద్దలను పక్కనపెట్టి మేము ఏది చేసినా సెల్లు బాకు అవుతుందని వంటేద్దు పోకడ పోతున్నారని అన్నారు ఇప్పటికైనా గ్రామంలో అన్ని పార్టీలను కలుపుకొని పోవాలి అన్నారు లేని పక్షాన రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు అని అన్నారు,

# నతానియల్ పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి

**మెదక్ జిల్లా మీడియా టుడే జోన్ 3**

మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఇన్‌చార్జి నతానియల్ ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి మెదక్ పట్టణంలోని దయారావీధిలోని వారి నివాసానికి చేరుకుని నతానియల్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా పద్మా దేవేందర్ రెడ్డి భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు.నతానియల్ అనారోగ్యంతో మృతి చెందడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు.తన బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో సుమారు 12 సంవత్సరాల పాటు నతానియల్ అందించిన సేవలను కొనియాడారు.పార్టీ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత, అంకితభావం ఎప్పటికీ గుర్తుండిపోతాయని తెలిపారు. నతానియల్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని ఆకాంక్షించారు.వీరి వెంట మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి,మాజీ కౌన్సిలర్ చంద్రశేఖర్ గౌడ్, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం.అంజ గౌడ్, నాయకులు లింగారెడ్డి, శ్రీను నాయక్, స్వామి నాయక్, యంబిపూర్ మహేష్,రంజిత్ నాయక్ తదితరులు ఉన్నారు

# కొల్చారం పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ

**పెండింగ్ కేసులు త్వరగా పూర్తి చేయాలి**

**నంబర్ ప్లేట్లు, సరైన పత్రాలు లేని వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**




**మెదక్ జిల్లా మీడియా టుడే ప్రతినిధి జూన్ 3**

మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ బుధవారం కొల్చారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, సిబ్బంది విధుల నిర్వహణ, స్టేషన్ నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించే దిశగా ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, బీట్ వ్యవస్థ అమలు, నేరాల నివారణకు చేపడుతున్న చర్యలను సమీక్షించిన ఎస్పీ, స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ప్రతిరోజూ వాహన తనిఖీలు నిర్వహించాలని, సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎస్ఐ మోహినొద్దీన్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మెదక్ పట్టణ మొబైల్ షాపు అసోసియేషన్ అధ్యక్షులుగా శ్రీకాంత్



**మెదక్ జిల్లా మీడియా టుడే ప్రతినిధి జూన్03:** మెదక్ పట్టణ మొబైల్ షాపు అసోసియేషన్ ఎన్నికలు బుధవారం రోజు మెదక్ పట్టణంలో నిర్వహించారు. ఈసందర్భంగా నూతన కమిటీనీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పెండేకర్ శ్రీకాంత్,ఉపాధ్యక్షులుగా సారా రాజేష్ పాల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈకార్యక్రమంలో పట్టణంలోని మొబైల్ షాపుల యాజమానులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలు సహించం : హెచ్.ఆర్. మోహన్

**- గద్దర్‌పై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని పవన్ కళ్యాణ్‌కు డిమాండ్**




**ఉప్పల్, జూన్ 3 (మీడియా టుడే ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రం వేలాది మంది అమరుల త్యాగాలు, విద్యార్థుల బలిదానాలు, ఉద్యోగులు, రైతులు, మహిళలు, కళాకారులు మరియు ప్రజల సుదీర్ఘ పోరాట ఫలితంగా ఏర్పడిన పవిత్ర గడ్డ అని కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం అధికార ప్రతినిధి హెచ్.ఆర్. మోహన్ పేర్కొన్నారు. తెలంగాణ గురించి నిర్లక్ష్యంగా, అవమానకరంగా మాట్లాడే హక్కు ఎవరికీ లేదని ఆయన అన్నారు.జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల మనోభావాలను తీవ్రంగా గాయపరిచాయని హెచ్.ఆర్. మోహన్ ఆరోపించారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసిన ప్రజాకవి గద్దర్ గురించి అవమానకరంగా మాట్లాడటం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు.తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన వారు, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేసిన వారు ఈరోజు తెలంగాణ ప్రజలకు నీతులు చెప్పే స్థితిలో లేరని విమర్శించారు. తెలంగాణ సమాజం తన చరిత్రను, ఉద్యమాన్ని, అమరులను, సంస్కృతిని ఎల్లప్పుడూ గౌరవిస్తుందని తెలిపారు.తెలంగాణ ఉద్యమంలో అమరులైన యువత, విద్యార్థులు, ప్రజల త్యాగాలను తక్కువ చేసి మాట్లాడే ప్రతి ప్రయత్నాన్ని తెలంగాణ సమాజం ప్రజాస్వామ్య పద్ధతుల్లో గట్టిగా తిప్పికొడుతుందని అన్నారు. గద్దర్ కేవలం ఒక వ్యక్తి కాదని, తెలంగాణ ఉద్యమానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఆయనను అవమానించడం అంటే తెలంగాణ ప్రజల భావోద్వేగాలను అవమానించడమేనని అన్నారు.పవన్ కళ్యాణ్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని తెలంగాణ ప్రజలకు, గద్దర్ అభిమానులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ గడ్డపైకి వచ్చే ప్రతి నాయకుడు ఈ నేల చరిత్రను, ఉద్యమ వారసత్వాన్ని, ప్రజల ఆత్మగౌరవాన్ని గౌరవించాల్సిందేనని పేర్కొన్నారు.తెలంగాణ ప్రజల స్వాభిమానాన్ని కించపరిచే వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం తీవ్రంగా ఖండిస్తోందని, ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి హెచ్.ఆర్. మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.

# గ్రామ, వార్డు సభలను సజావుగా నిర్వహించాలి

**ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్లకు అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**




**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (జూన్ 3)** గ్రామ, వార్డు సభల్లో ప్రభుత్వం సూచించిన అంశాలన్నింటినీ ప్రస్తావిస్తూ సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.బుధవారం గద్వాల కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఈనెల 4, 6, 8,10వ తేదీల్లో జిల్లా వ్యాప్తంగా నిర్వహించు సభలపై కలెక్టర్ గూగుల్ మీట్ ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడారు. సభల నిర్వహణకు షెడ్యూల్ తయారు చేసి దాని ప్రకారం ముందుకెళ్లాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు,ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఎంఏఓలు నోడల్ అధికారులుగా ఆయా గ్రామ, వార్డు సభలను నిర్వహించాలన్నారు. జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీలలో రెండు వార్డులకు కలిపి ఒకచోట సభను నిర్వహించేలా షెడ్యూల్ రూపొందించాలని పేర్కొన్నారు.ఈ సభల్లో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, వర్షపు నీరు హార్వెస్టింగ్, తదితర అంశాలపై అవగాహన కలిగించాలన్నారు.గ్రామ సభల్లోనూ రైతులకు ఆయిల్ ఫామ్,హార్టికల్చర్, ఫార్మర్ రిజిస్ట్రీ, నానో యూరియా, తదితర అంశాలపై పిపిటి ద్వారా తెలియజేయాలన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ అక్టోబర్ 1వ తేదీన ఫైనల్ ఓటర్ జాబితా ప్రకటనతో ముగుస్తుందని పేర్కొన్నారు. పోలింగ్ స్టేషన్ల వారీగా విధులు నిర్వహించే బిఎల్వోలు ఓటర్ల ఇంటికి వచ్చినప్పుడు అవసరమైన డాక్యుమెంట్స్ ను సమర్పించేలా ఈ సభల్లో ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు.నకిలీ ఓటర్లను తొలగించేందుకు, అర్హులైన ప్రజలందరికీ ఓటు హక్కు కల్పించేందుకు భారత ఎన్నికల సంఘం ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను చేపట్టిందన్నారు. జనాభా గణన 2027లో భాగంగా మొదట ఇండ్ల గణన ప్రక్రియను ప్రస్తుతం నిర్వహిస్తున్నందున ఎన్యుమరేటర్లు ఏ ఒక్క ఇంటిని వదలకుండా నిర్దేశిత సమాచారాన్ని సేకరించాలన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప వానాకాలం పంటలు, విత్తనాలు, ఎరువులు, వర్షపాతం, తదితర అంశాలపై క్షుణ్ణంగా మాట్లాడారు. సంబంధిత శాఖల అధికారు లందరూ సమన్వయంతో పనిచేసి గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, పలువురు జిల్లా అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో రాయితీపై జీలుగు విత్తనాల పంపిణీ ప్రారంభం

**సబ్సిడీ జీలుగు విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి**

**కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి.**



**కోదాడ, జూన్ 03 (మీడియా టుడే)–:** కోదాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో బుధవారం రైతులకు రాయితీపై జీలుగు విత్తనాలను పంపిణీ చేశారు. పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి రైతులకు విత్తన బస్తాలను అందజేసి మాట్లాడారు. వానాకాలం సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పచ్చిరొట్ట ఎరువుగా ఉపయోగపడే జీలుగు విత్తనాలను ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో అందిస్తోందన్నారు. 30 కేజీల బస్తాకు రాయితీ పోగా రైతులు తమ వాటా కింద రూ. 2452 చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. విత్తనాలు కావలసిన రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ ప్రతులను వ్యవసాయ అధికారులతో ధ్రువీకరించుకొని తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సబ్సిడీ విత్తనాలను రైతు సోదరులందరూ సద్వినియోగం చేసుకో వాలని కోరారు.రైతులు తొందరపడ కుండా, వర్షాలు పడ్డాక భూమిలో సరైన పదును (తేమ) చూసుకుని జీలుగు విత్తనాలు చల్లుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు పిచ్చయ్య, నగేష్, పిఎసిఎస్ సీఈఓ మంద వెంకటేశ్వర్లు, సొసైటీ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# గద్వాలజిల్లా పూడూరులో అనుమతులు లేకుండా చెరువు మట్టి తరలింపు

**ఇటుక బట్టీల మాఫియా హల్చల్!- నిద్రమత్తులో రెవెన్యూ మైనింగ్ అధికారులు**



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (జూన్ 3)** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం పరిధిలోని పూడూరు గ్రామ పరిసరాల్లో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా చెరువుల నుండి ఒండ్రు మట్టిని ఇటుక బట్టీలకు యథేచ్ఛగా తరలిస్తూ ప్రకృతి సంపదను దోచేస్తున్నారు. తాజాగా పూడూరు పరిధిలోని రహదారిపై భారత్‌బెంజ్ భారీ టిప్పర్ల ద్వారా మట్టిని అక్రమంగా రవాణా చేస్తున్న దృశ్యాలు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.నిబంధనలు బేఖాతరు.. పగలు, రాత్రి తవ్వకాలుప్రభుత్వ నిబంధనల ప్రకారం చెరువు మట్టిని కేవలం రైతుల పొలాల సారవంతం కోసమే ఉపయోగించాలి. వాణిజ్య అవసరాలకు తరలించాలంటే మైనింగ్, ఇరిగేషన్ మరియు రెవెన్యూ శాఖల నుండి ముందస్తు అనుమతులు (పర్మిట్లు) తప్పనిసరి. కానీ పూడూరు పరిసరాల్లోని ఇటుక బట్టీల నిర్వాహకులు, కొందరు అక్రమార్కులు చేతులు కలిపి రాత్రి పగలు తేడా లేకుండా భారీ హిటాచీలతో తవ్వకాలు జరుపుతున్నారు. భారీ వాహనాల రాకపోకలతో గ్రామీణ రహదారులు పూర్తిగా ధ్వంసమవుతున్నాయని, తీవ్ర దుమ్ము ధూళితో ఇబ్బంది పడుతున్నామని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారుల పర్యవేక్షణ కరువైందా?మండల కేంద్రానికి సమీపంలోనే ఇంత పెద్ద ఎత్తున అక్రమ రవాణా సాగుతున్నప్పటికీ, సంబంధిత రెవెన్యూ, మైనింగ్ అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. మాఫియా ధాటికి చెరువుల ఉనికి ప్రమాదంలో పడుతోందని పర్యావరణ ప్రేమికులు ఆందోళన చెందుతున్నారు.తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ఇప్పటికైనా గద్వాల నియోజకవర్గ ఉన్నతాధికారులు, మైనింగ్ మరియు పోలీస్ యంత్రాంగం తక్షణమే స్పందించాలని పూడూరు గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్న భారీ వాహనాలను సీజ్ చేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన ఇటుక బట్టీల నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ప్రభుత్వ సంపదను కాపాడాలని కోరుతున్నారు.

# గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు

**మెదక్ జిల్లా మీడియా టుడే ప్రతినిధి జూన్ 3**

మెదక్ ప్రాంతానికి చెందిన ఐదేళ్ల చిన్నారి ఎర్ర ప్రాణ్య తండ్రి ఎర్ర ప్రసాద్ మెదక్ పట్టణం రాయరా వీధిలో నివాసం ఉంటున్నారు. ప్రాణ్యా చిన్నప్పటినుండే కీబోర్డ్ అద్భుతంగా వాయిస్తూ అబ్రుపరిచేది. ఈ విషయాన్ని గమనించిన తల్లిదండ్రులు ప్రాణ్యా ను గచ్చిబౌలి విక్టరీ స్టేడియంలో హాల్లో నిర్వహించిన కాంపిటీషన్ కు పంపించగా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించింది. ఎర్ర ప్రాణ్యా ఫిబ్రవరి 2న హైదరాబాద్ నగరంలో నిర్వహించిన కీబోర్డు ప్రతిభ పోటీల్లో పాల్గొని గంట పాటు కీబోర్డును ఆపకుండా వాయిస్తూ రికార్డు సృష్టించారు. ఈ పోటీల్లో 22 దేశాల నుంచి 2000 మంది కీబోర్డ్ వాయిద్యా కారులు పాల్గొన్నారు .ఇందులో ప్రతిభ చూపిన 777 మందికి రికార్డుల్లో చోటు లభించింది ప్రాణ్యాకు శుక్రవారం గచ్చిబౌలిలోని విక్టరీ ఆడిటోరియంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్లు అందజేశారు.



# గొర్రెల మృతితో తీవ్ర నష్టం

**బాధిత గొర్రెల కాపరి కుటుంబానికి అండగా నిలిచిన**

**TGSGDCFL చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య**



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (జూన్ 3)** నల్గొండ జిల్లా డిండి సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు గ్రామానికి చెందిన గొర్రెల కాపరి చుట్టికొండ ఎల్లయ్య కి చెందిన సుమారు 150 గొర్రెలు మృతి చెందడం అత్యంత బాధాకరమైన ఘటన.ఈ ప్రమాదం వల్ల ఒక పశుపోషక కుటుంబం జీవితాంతం కూడబెట్టుకున్న ఆస్తిని, జీవనాధారాన్ని ఒక్కసారిగా కోల్పోయింది.విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మేకలు అభివృద్ధి సహకార సమాఖ్య (౹+టా+ఙజఖీా) చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య అత్యవసరంగా స్పందించారు.పశుసంవర్ధక క్రీడలు ౿ యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గార్లతో ఫోన్‌లో మాట్లాడి ఘటన తీవ్రతను వివరించారు. అనంతరం పశు సంవర్ధక శాఖ ఉన్నతాధికారులు, స్థానిక ఙూ౫ా అధికారులతో సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు.అంతటితో ఆగకుండా సరితమ్మ స్వయంగా ప్రమాద స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. బాధితుడు చుట్టికొండ ఎల్లయ్యను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. జీవనాధారంగా ఉన్న గొర్రెలను కోల్పోయి తీవ్ర ఆవేదనలో ఉన్న కుటుంబానికి ప్రభుత్వం తరఫున తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు.గొర్రెల కాపరుల కష్టం నాకు తెలుసు. ఒక కుటుంబం జీవనాధారాన్ని కోల్పోయిన ఈ క్లిష్ట సమయంలో వారితో పాటు నేనూ ఉంటాను. ప్రభుత్వం నుండి అన్ని విధాలా సహాయం అందేలా నా వంతు కృషి చేస్తాను అని సరితమ్మ భరోసా ఇచ్చారు.గొర్రెల పెంపకాన్ని జీవనాధారంగా చేసుకున్న వేలాది కుటుంబాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న సరితమ్మ ఈ ఘటనలోనూ తక్షణ స్పందనతో బాధిత కుటుంబానికి అండగా నిలవడం పట్ల స్థానిక ప్రజలు, పశుపోషకులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

## పిట్టల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా హరీష్‌రావు జన్మదిన వేడుకలు

**- ఉచిత వైద్య, దంత వైద్య, మెగా రక్తదాన శిబిరాలు.. కేక్ కట్ చేసిన బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి**




**ఉప్పల్, జూన్ 3 (మీడియా టుడే ప్రతినిధి):** మాజీ మంత్రి, తెలంగాణ ఉద్యమకారుడు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు పిట్టల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గంలోని చిల్కానగర్ చౌరస్తాలో ఉచిత వైద్య శిబిరం, దంత వైద్య శిబిరం, మెగా రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు.శిబిరాల్లో చిల్కానగర్ డివిజన్‌కు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారు. అలాగే బీఆర్ఎస్ యువజన నాయకులు, స్థానిక యువత స్వచ్ఛందంగా రక్తదానం చేసి సామాజిక బాధ్యతను చాటిచెప్పారు. సుమారు 150 మంది యువకులు రక్తదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.అనంతరం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రక్తదానం చేసిన యువకులకు రక్తదాత గుర్తింపు కార్డులను అందజేశారు. హరీష్‌రావు జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, స్థానిక నాయకులతో కలిసి కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర అభివృద్ధిలో హరీష్‌రావు చేసిన సేవలను కొనియాడారు. ఆయన జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లాలో 85 శాతం ధాన్యం కొనుగోలు పూర్తి

**164 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేత - 68,518 రైతుల వద్ద నుంచి**

**3,31,982.080 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా,**

**53,086 మంది రైతుల ఖాతాల్లోకి రూ. 571.48 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు**

**వారం రోజుల్లో అన్ని కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసి, కేంద్రాలను ముసి వేస్తాము**

**ఇటు సమీక్షలు.. అటు క్షేత్ర పర్యటనలు.. రైతుల కోసం కలెక్టర్ నిరంతర కృషి**

**రైతు కష్టానికి భరోసా.. క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి**

**కొనుగోలు కేంద్రాల నుంచి సమీక్షల వరకు కలెక్టర్ క్రియాశీల పర్యవేక్షణ**

**ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహణ - కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని వెంటవెంటనే గోదాములు, మిల్లులకు తరలింపు**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 3**

రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్ నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేస్తూ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.ప్రతిరోజూ సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ, ధాన్యం కొనుగోళ ్లు, రవాణా, మిల్లులకు తరలింపు, సమస్యలపై ఆరా తీస్తున్నారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశిస్తున్నారు.మరోవైపు జిల్లాలోని వివిధ మండలాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్వయంగా సందర్శిస్తూ, రైతులతో మాట్లాడుతున్నారు. కాంటా ప్రక్రియ, తేమ శాతం పరీక్షలు, రికార్డుల నిర్వహణ, ధాన్యం నిల్వలు, రవాణా ఏర్పాట్లను పరిశీలిస్తూ, కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు.ధాన్యం బస్తాలు కేంద్రాల్లో ఎక్కువ కాలం నిల్వ ఉండకుండా వెంటనే మిల్లులకు తరలించాలని సంబంధిత శాఖలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అవసరమైన చోట అదనపు వాహనాలు, హమాలీలను అందుబాటులో ఉంచి కొనుగోళ్లను వేగవంతం చేస్తున్నారు. ఇప్పటివరకు 68,518 రైతుల వద్ద నుంచి 3,31,982.080 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా,53,086 మంది రైతుల ఖాతాల్లోకి రూ. 571.48 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. 164 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేశామన్నారు .కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఓపీఎంఎస్ లో నమోదు చేయడం జరిగిందని,ప్రతి మిల్లు, కేంద్రం వారీగా కొనుగోలు వివరాలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలు, అలాగే మిల్లుల వద్ద ఎంత అన్లోడింగ్ పెండింగ్ ఉంది అనే వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు.ధాన్యం రవాణా, నిల్వ, లోడింగ్, అన్లోడింగ్, కొనుగోలు కేంద్రాల నిర్వహణలో ఎటువంటి ఆలస్యం లేకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.జిల్లాలో ప్రస్తుతం 600 లారీలు, 50 డీసీఎంలు, 300 ట్రాక్టర్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు.గోదాములు, రైస్ మిల్లుల వద్ద నిలిచిపోయిన లారీలను వెంటనే అన్‌లోడ్ చేసి, తిరిగి కొనుగోలు కేంద్రాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు లక్ష్యాలను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.మిల్లులకు వచ్చే ధాన్యాన్ని మరింత మంది హమాలీలను పెట్టుకొని, త్వరగా దిగుమతి అయ్యేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు.రవాణా, గోదాముల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కొనుగోలు కేంద్రాల పనితీరు పట్ల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, నిరంతరం పర్యవేక్షించాలనీ మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు.



## తెలంగాణరాష్ట్రంలోమాల కార్పొరేషన్ ఏర్పాటు చేసి మాలలను ఆదుకోవాలి

**కార్పొరేషన్ కు వెయ్యి కోట్లు కేటాయించాలి**

**మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంతేటి వీరభద్రం**



**నేలకొండపల్లి జూన్ 3 మీడియాకు**

తెలంగాణ రాష్ట్రంలో మాలలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి1000 కోట్ల నిధులు కేటాయించాలని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు.ఖమ్మం జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మాజీ నెంబర్ గుంతేటి వీరభద్రం డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేసి మాలలకు తీరని అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. బుధవారం నేలకొండపల్లి మండల పరిధిలోని సదాశివ పురం గ్రామంలోనిమాల మహానాడు మండల నాయకుడు దుంపల సుధాకర్ గృహంలో ఆయన మీడియా టుడే ప్రతినిధితో మాట్లాడుతూ. ఎస్సీవర్గీకరణవలనమాలకులానికి అన్యాయం జరిగిందని.రాష్ట్ర ప్రభుత్వం నియమించే ఉద్యోగాలలో మాలలకు ఒక్క ఉద్యోగం కూడా దక్కలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటంతో కరెన్సీ నోటును ముద్రించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సీ రిజర్వేషన్ను15% నుంచి 20శాతానికి పెంచాలని. వెంటనే ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను నియమించాలని. ఎస్సీల కి కేటాయించిన సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య లభిస్తుంది: సర్పంచ్ ల్యాద శ్యామ రావు




**జెడీ మల్లంపల్లి, జూన్ 03(మీడియా టుడే )**

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, దీనికి మంచినీళ్లపల్లి పాఠశాల విద్యార్థులు ఏటా గురుకులాల్లో వంద శాతం సీట్లు సాధించడమే నిదర్శనమని గ్రామ సర్పంచ్ ల్యాద శ్యామ రావు అన్నారు. బుధవారం మల్లంపల్లి మండలం ఎంపీపీఎస్ మంచినీళ్లపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.దిలీప్ అధ్యక్షతన నిర్వహించిన 'బడిబాట' గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజా ప్రభుత్వంలో అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాలల మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గురుకుల ప్రవేశ పరీక్షలో సీట్లు సాధించిన విద్యార్థులు మంద రేవంత్, ఎల్లావుల జన్వితలను, వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించి, ఆర్థిక సాయం అందజేశారు. ప్రతి ఏటా ఉత్తమ ఫలితాలు సాధించే విద్యార్థులకు తన వంతుగా ఆర్థిక ప్రోత్సాహం అందిస్తానని సర్పంచ్ ప్రకటించారు. అనంతరం గ్రామంలో వంద శాతం అడ్మిషన్ల కోసం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమాశంకర్, వార్డు సభ్యులు పంజాల సురేష్, స్వప్న, కాంగ్రెస్ జిల్లా నాయకులు గొర్రె కుమార్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ ఎమ్మెల్యే సమస్య చెప్పండి పరిష్కారం పొందండి

**మెదక్ జిల్లా మీడియా టుడే మే 3**



నర్సాపూర్ నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జూన్ 5 న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 70755 18752 నంబర్‌కు కాల్ చేసి ఎమ్మెల్యేతో నేరుగా మాట్లాడి మీ సమస్యలను వివరించవచ్చు. ప్రజలకు అందుబాటులో ఉండే లక్ష్యంతో ఈ ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

## గద్వాల ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ను కలిసిన పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటనారాయణ

**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (జూన్ 3)**





జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి. వెంకటనారాయణ వేరువేరుగా కలిసి పూల మొక్కలను వారికి అందజేశారు. బదిలీపై జోగులాంబ గద్వాలకు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ జి. వెంకటనారాయణ జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ ను ఐ డి ఓ సి నందు గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ జి. వెంకటనారాయణ మీరు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిగా మంచి ప్రగతి సాధించాలని జిల్లాలోని పశుసంపదను పాడి పశువులను పెంపొందించేందుకు కృషి చేయాలని మీకు నా సహకారం ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇస్తూ గతంలో ధరూరు, ములకలపల్లి లో డాక్టర్ గా పనిచేసినప్పుడు వారి పాత జ్ఞాపకాలను వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గా మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సూచించారు

## అధికారులకే కాదు సంఘాల నాయకులకు కనబడని ఏటూరునాగారం

# వై జంక్షన్ జయంతి, వర్ధంతి రోజుకే పరిమితమైన గౌరవం

### - మిగతా రోజులు విగ్రహాల అవమానమా




**ములుగు జిల్లా ఏటూరునాగారం జూన్03(మీడియా టుడే)**
ఏజెన్సీ ప్రాంతానికి ముఖద్వారంగా, ములుగు జిల్లాలో అత్యంత ప్రాధాన్యత కలిగిన రెవెన్యూ డివిజన్ కేంద్రంగా గుర్తింపు పొందిన ఏటూరునాగారం నేడు అభివృద్ధి, పర్యాటక రంగాల్లో ముందుకు సాగుతున్నప్పటికీ, పట్టణ ప్రవేశ ద్వారంలా ఉండాల్సిన వై జంక్షన్ మాత్రం నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వీరనారి చాకలి ఐలమ్మ, గిరిజన పోరాట యోధుడు కొమురం భీమ్ విగ్రహాలు ఏర్పాటు చేసిన ఈ ప్రధాన కూడలి ప్రస్తుతం చెత్తాచెదారం, ఎండిపోయిన గడ్డి, పాడైన ఫెన్సింగ్, రాజకీయ జెండాలు, అస్తవ్యస్త వాతావరణంతో దర్శనమిస్తోంది. జిల్లాకు వచ్చే పర్యాటకులు, ప్రయాణికులు ముందుగా చూసే ప్రదేశం ఇదే కావడంతో పట్టణ ప్రతిష్ఠ దెబ్బతింటోందని ప్రజలు చెబుతున్నారు.జయంతి, వర్ధంతి రోజుల్లోనే గుర్తుకొస్తున్నారా?ప్రతి సంవత్సరం జయంతి, వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించే ప్రజాప్రతినిధులు, అధికారులు, సంఘాల నాయకులు మిగతా రోజుల్లో ఈ విగ్రహాల నిర్వహణను పూర్తిగా విస్మరిస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.మహనీయుల విగ్రహాల ముందు ప్రసంగాలు చేయడం మాత్రమే కాదు... వాటి గౌరవాన్ని కాపాడటం కూడా బాధ్యత కాదా? అని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు.

**సంఘాల నాయకులూ స్పందించాలి**
కొమురం భీమ్‌ను ఆత్మగౌరవ ప్రతీకగా భావించే గిరిజన సంఘాలు, చాకలి ఐలమ్మను గర్వకారణంగా చెప్పుకునే రజక సంఘాలు కూడా సంవత్సరానికి ఒక్కసారి నివాళులర్పించడం కంటే, విగ్రహాల సంరక్షణపై శాశ్వత చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**ఏటూరునాగారానికి ఉన్న ప్రత్యేకతకు తగ్గ వాతావరణం కావాలి**
ఏటూరునాగారం ప్రకృతి సౌందర్యం, అటవీ సంపద, ఆహ్లాదకరమైన వాతావరణం, పర్యాటక అవకాశాలతో ప్రత్యేక గుర్తింపు పొందింది. మేడారం, బొగత జలపాతం, తాడ్వాయి అటవీ ప్రాంతాలు సందర్శించే వేలాది మంది పర్యాటకులు ఈ మార్గం గుండా ప్రయాణిస్తుంటారు.అయితే పట్టణానికి స్వాగత ద్వారంలా ఉండాల్సిన వై జంక్షన్ వద్ద చెత్త, నిర్లక్ష్యం కనిపించడం వల్ల పర్యాటకుల్లో ప్రతికూల అభిప్రాయం ఏర్పడుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**జంగాలపల్లి తరహాలో సుందరీకరణ చేయాలి**
మేడారం మార్గంలోని జంగాలపల్లి ద్వారం వద్ద విగ్రహాలు, లైటింగ్, అందమైన ఉద్యానవనం, ఆకర్షణీయమైన బోర్డులతో సుందరీకరణ చేపట్టినట్లు, ఏటూరునాగారం వై జంక్షన్‌ను కూడా ఆధునికంగా తీర్చిదిద్దాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

**అధికారులకు ప్రజల విజ్ఞప్తి**
ములుగు జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, ప్రజాప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు వెంటనే స్పందించి:విగ్రహాల పరిసరాల్లోని చెత్తాచెదారాన్ని తొలగించాలిరాజకీయ జెండాలు, అనవసర బ్యానర్లను తొలగించాలిఫెన్సింగ్‌ను మరమ్మతు చేయాలిపచ్చదనం పెంచేలా ఉద్యానవనం ఏర్పాటు చేయాలిఆధునిక ఎల్ఈడీ లైటింగ్ ఏర్పాటు చేయాలిస్వాగత ద్వారంలా ఆకర్షణీయంగా అభివృద్ధి చేయాలివిగ్రహాల నిర్వహణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలిఅని స్థానికులు, పర్యాటకులు కోరుతున్నారు. పూలమాలలు కాదు... శాశ్వత గౌరవం కావాలికొమురం భీమ్, చాకలి ఐలమ్మ వంటి మహనీయుల పేర్లు కేవలం జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు మాత్రమే పరిమితం కాకూడదు. వారి స్ఫూర్తిని ప్రతిబింబించేలా విగ్రహాల వద్ద పరిశుభ్రత, సుందరీకరణ, గౌరవప్రదమైన వాతావరణం నెలకొనాలి. ఏటూరునాగారం వై జంక్షన్‌ను జిల్లాకు ఆదర్శప్రాయమైన ప్రవేశ ద్వారంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు సంయుక్తంగా ముందుకు రావాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా స్పందించి చర్యలు చేపడితే ఏటూరునాగారం ప్రతిష్ఠ మరింత పెరుగుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఇంటింటి నల్లాకు ట్యాపులు బిగించుకోవాలి

### నీటి వృథాపై మిషన్ భగీరథ అధికారుల హెచ్చరిక



**ములుగు జిల్లా ఏటూరునాగారం జూన్ 03(మీడియా టుడే)**
తాళ్లగడ్డ గ్రామంలో ప్రతి ఒక్కరూ తాగునీటిని బాధ్యతాయుతంగా వినియోగించాలని, నీటి వృథాను అరికట్టాలని మిషన్ భగీరథ ఏఈ (రాజు) పవన్ స్పష్టం చేశారు. తాళ్లగడ్డ గ్రామంలో ఇంటింటికి మిషన్ భగీరథ నీటి సరఫరా జరుగుతున్న నేపథ్యంలో, కొంతమంది ప్రజలు తమ ఇళ్ల వద్ద నల్లాలకు ట్యాపులు (ట్యాప్) ఏర్పాటు చేయకుండా నీటిని వృథాగా వదిలేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీనివల్ల గ్రామంలోని ఎత్తైన ప్రాంతాల్లో నివసించే ప్రజలకు తాగునీరు సక్రమంగా అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మిషన్ భగీరథ సిబ్బంది అఖిల్ మరియు 14వ వార్డు మెంబర్ గండేపల్లి నాగరాజుతో కలిసి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. నీటిని వృథా చేస్తున్న వారిని హెచ్చరిస్తూ, ప్రతి ఇంటి నల్లాకు తప్పనిసరిగా ట్యాప్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలందరూ సహకరించి నీటి సంరక్షణకు కృషి చేయాలని కోరారు.వార్డు మెంబర్ గండేపల్లి నాగరాజు సేవా దృక్పథం శ్లాఘనీయంగ్రామ సమస్యల పరిష్కారంలో 14వ వార్డు మెంబర్ గండేపల్లి నాగరాజుకు నిరంతరం ముందుంటున్నారు. ప్రజాసేవపై ఉన్న మక్కువతో, ఎంతో అనుభవంతో ఆయన నిరంతరం వార్డు ప్రజల సంక్షేమం కోసం శ్రమిస్తున్నారు. తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులను సమన్వయం చేసుకుంటూ, ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ఆయన చేస్తున్న కృషిని గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఇలాంటి నిస్వార్థ సేవకులను ప్రోత్సహించడం మనందరి బాధ్యత అని గ్రామ ప్రజలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో కన్నబోయిన రాజు, తాళ్లగడ్డ యూత్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం ను సద్వినియోగం చేసుకోవాలి

### 125 రోజుల పని చేస్తున్నా కూలీ లకు మజ్జిగ ప్యాకెట్ లను పంపిణీ

### తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య.



**ములుగు జిల్లా కమలాపురం జూన్03( మీడియా టుడే)**
రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి & స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాల మేరకు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోకన్న గారి సూచనల మేరకు, ఈరోజు మంగపేట మండలం కమలాపురం గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా కూలి పనులకు వచ్చిన గ్రామ ప్రజలు కూలీలతో మాట్లాడి పలు సమస్యలు తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని మాటిస్తే వేసవికాలం దృష్టిలో పెట్టుకొని అందరూ కూడా పలు జాగ్రత్తలు తీసుకొని చల్లగా ఉన్న సమయంలో ఉపాధి హామీ పథకం వినియోగించుకోవాలి అని సూచించారు అదేవిధంగా ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా అందరూ కూడా వినియోగించుకోవడం వలన 40 శాతం ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా సిసి రోడ్ల మంజూరు కూడా జరుగుతుందని వారికి తెలియజేశారు అదేవిధంగా ప్రజా ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్న కొందరికి సంక్షేమ పథకాలు అందరం లేదని కొందరు అంటున్నారు ఇందిరమ్మ ఇల్లు కావచ్చు, పింఛన్ కావచ్చు, ఉచిత కరెంట్ కావచ్చు, రైతు బోనస్ కావచ్చు ఈ పథకాల అర్హత కలిగిన వారు లబ్ది పొందని వారు ఆయా శాఖల కార్యాలయంలో మరొకసారి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచిస్తూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు కచ్చితంగా అందించే విధంగా అధికారులతో సూచిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో.. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ది నరసింహారావు, ఆత్మ డైరెక్టర్ ఇసుగాల కవిత,మండల మహిళా ప్రధాన కార్యదర్శి చింత చంద్రావతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల రాంబాబు, తూడి భగవాన్ రెడ్డి , తోట అశోక్, కోల శివ, అబ్బాస్ రాజు, ఎండి మహిమూద్, సదానందం, గ్రామ మహిళా ప్రధాన కార్యదర్శి వడ్లకొండ భాను, మహిళా నాయకురాలు ఊరు అనిత, గోమాస పద్మ, గ్రామపంచాయతీ కార్యదర్శి సిహెచ్ రంజిత్ కుమార్, సంబంధిత అధికారులు, మరియు జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల,గ్రామ నాయకులు,మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలంపూర్ నియోజకవర్గ రైతుల బాధలు మీకు పట్టవా

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.రా.రామచంద్రారెడ్డి



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (జూన్ 3)**
ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రాజెక్టుల సందర్శన నిమిత్తం నేడు గద్వాలకు విచ్చేస్తున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం కానీ మా అలంపూర్ రైతుల ప్రజల బాధలు మీకు పట్టవా అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ రామచంద్ర రెడ్డి ప్రశ్నించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్కన ఉన్న గద్వాల ప్రాజెక్టులు చూస్తున్నారు మరి మా అలంపూర్ లో గత 50 సంవత్సరాల నుండి ఆర్డీఎస్ సమస్య చాలా జటిలంగా ఉన్నది. అది మీకు తెలుసు కానీ పక్కన గద్వాలకు వచ్చి ఇక్కడకు ఎందుకు రావడం లేదు గతంలో మీరు టిడిపిలో ఉన్నప్పుడు 2016 మే 9న ఇదే ఆర్డీఎస్ చివరి ఆయకట్టు వరకు నీటి సరఫరా కోసం సంపత్ కుమార్ నిరాహార దీక్ష చేస్తే ప్రత్యేకంగా హైదరాబాద్ నుండి సింధనూరుకు వచ్చి సంఘీభావం తెలిపి ఆర్డిఎస్ చివరి ఆయకట్టు వరకు నీళ్లు వచ్చేంతవరకు మా పోరాటం ఆగదు అని ఆరోజు ప్రగల్బాలు పలికి తీరా అధికారం వచ్చిన తర్వాత కనీసం పట్టించుకో పోగా పక్కన ఉన్న గద్వాలకు వచ్చి మా ఆర్డిఎస్ (తుమ్మిళ్ల లిఫ్ట్) సమస్యను ఎందుకు పట్టించుకోవడం లేదు అని ప్రశ్నించారు.గత 50 సంవత్సరాల సమస్య ఆర్డీఎస్ రైతుల సమస్య 87 వేల 500 ఎకరాలకు కాను కేవలం 20వేల ఎకరాలకు మాత్రమే పరిమితం అయినది తుమ్మిళ్ల లిఫ్ట్ కు సంబంధించి మల్లమ్మ కుంట,జులేకల్,వల్లూరు రిజర్వాయర్స్ పూర్తి అయితే ఆర్డీఎస్ చివరి ఆయకట్టు డి 40 వరకు నీళ్లు పారుతాయి కానీ గతంలో పది సంవత్సరాలు పరిపాలించిన బీఆర్ఎస్ కానీ ఇప్పుడు ఉన్న మీ ప్రభుత్వం మా రైతుల బాధలు మీకు పట్టవా ఇంతకు అలంపూర్ నియోజకవర్గం తెలంగాణలో ఉన్నదా లేదా కేవలం ఓట్లకు మాత్రమే మా అలంపూర్ మీకు అవసరమా రేపు గద్వాల నియోజకవర్గ పర్యటన లో తప్పకుండా మా యొక్క ఆర్డిఎస్ రైతుల ఆగ్రహానికి గురికావడం తప్పదు మీకు తప్పకుండా మా నియోజకవర్గ ప్రజలు తగిన బుద్ధి చెప్తారని మండిపడ్డారు ఈ కార్యక్రమం అయిజ మండలం & పట్టణం అధ్యక్షులు గోపాల కృష్ణ తెలుగు నర్సింహ నాయకులు కంపాటి భగత్ రెడ్డి లక్ష్మణ్ గౌడ్ బీమన్న ఖుషి పవన్ అజయ్ వర్మ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు ఆర్థిక అండ

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న మానవత్వం



**ములుగు జిల్లా ఏటూరునాగారం జూన్03(మీడియా టుడే)**
కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడంలో తనకు తానే సాటి అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న గారు మరోసారి నిరూపించుకున్నారు. నిరంతరం ప్రజా సేవలోనే ఉంటూ, మంచి సేవా గుణం కలిగిన నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న ఆయన, తాజాగా ఇద్దరు బాధితులకు ఆర్థిక సహాయం అందించి తన ఉదారతను చాటుకున్నారు.ఆపదలో అండగా

**రోడ్డు ప్రమాద బాధితుడికి సాయం**
ఏటూరునాగారం మండలం, రోహీర్ గ్రామానికి చెందిన దొంగిరి శివమణి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న వెంకన్న గారు బాధితుడిని పరామర్శించి, వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు.

**కిడ్నీ రోగికి ఆర్థిక భరోసా**
అదేవిధంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కొండగొర్ల నర్సింహులు అనే బాధితుడికి కూడా ఆయన ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు.

**ధైర్యం చెప్పిన నాయకుడు**
ఈ సందర్భంగా వెంకన్న గారు బాధితులు మరియు కాంగ్రెస్ కార్యకర్తల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని, తానున్నాననే భరోసా కల్పిస్తూ వారికి ధైర్యం చెప్పారు. ప్రజా సేవకే తన జీవితం అంకితమని, ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ తమ వంతు సహకారం అందిస్తూ ఉంటానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఆపద సమయంలో దేవుడిలా వచ్చి ఆదుకున్న ఇర్సవడ్ల వెంకన్న గారికి బాధితులు, వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.పాల్గొన్న ముఖ్య నాయకులుఈ సేవా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. వారిలో:జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్యమండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్యమండల వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగిరి మధుబాబుటౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## మాందాపూర్ పంచాయతీ కార్యదర్శికి ఘన వీడ్కోలు



**జగదేవ్ పూర్ :మీడియా టుడే (జూన్ 3)**

గత ఆరు సంవత్సరాలుగా మాందాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించి, నిధులను సమర్థవంతంగా నిర్వహించిన కృష్ణకాంత్ రెడ్డి బదిలీపై వేరే గ్రామానికి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన సేవలకు కృతజ్ఞతగా గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లింగాల మౌనిక ముత్యం, ఉప సర్పంచ్ నర్రా రాములు, వార్డు సభ్యులు నర్రా నవీన్, సురేష్, హేమలత మహేందర్, లింగాల గణేష్, పార్వతి సత్తయ్య, కనకమ్మ ఇదయ్య పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు నర్ర విజయ్, గువ్వ ప్రభు, అనిల్, జోగయ్య, రవి, సాయిలు, వినోద్, అంగన్వాడీ లత, శ్రీకాంత్, ప్రశాంత్, స్కూల్ హెచ్ఎం మురళి, కిరణ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కృష్ణకాంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## జగదేవ్ పూర్‌లో మిన్నంటిన హరీష్ రావు బర్త్‌డే సంబరాలు



**జగదేవ్ పూర్ : జూన్ 3 (మీడియా టుడే)**

బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో జగదేవ్ పూర్ మండల కేంద్రంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు గారి 54వ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా మరియు ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. 1972 జూన్ 3న జన్మించిన ఆయన 54వ వసంతంలోకి అడుగుపెట్టిన శుభసందర్భాన్ని పురస్కరించుకుని, స్థానిక శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయనకు దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలు కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆలయ పూజా కార్యక్రమాల అనంతరం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సమకూరి కేక్ కట్ చేసి, ఒకరికొకరు తినిపించుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ అధ్యక్షుడు రంగారెడ్డి యాదవరెడ్డిలు మాట్లాడుతూ.. హరీష్ రావు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి, నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి శ్రమించే నిజమైన ప్రజా నాయకుడని కొనియాడారు. ఆయన భవిష్యత్తులో మరెన్నో ఏళ్లు ప్రజలకు సేవ చేసేలా భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ సంబరాల్లో పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, మాజీ ఎంపీపీ బాలేశం గౌడ్, బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు కవితా శ్రీనివాస్ రెడ్డి, మాజీ కొండపోచమ్మ చైర్మన్లు ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు, స్థానిక ఉపసర్పంచ్ మచ్చ గణేష్, నాయకులు సుధాకర్ రెడ్డి, ఇక్బాల్, కిరణ్ గౌడ్, లోలాకర్ రెడ్డి మరియు వార్డు సభ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లవకుమార్‌కు ఉత్తమ సేవా పురస్కారం

**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సత్కారం**



**వికారాబాద్ మీడియా టుడే జూన్ 3:-**

వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కే. లవకుమార్‌కు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారం లభించింది. ప్రభుత్వ విధుల నిర్వహణలో ఆయన చూపిన క్రమశిక్షణ, నిబద్ధత, ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో లవకుమార్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, సహోద్యోగులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ గుర్తింపు ఆయన చేసిన సేవలకు దక్కిన గౌరవమని పేర్కొన్నారు.అవార్డు అందుకోవడం పట్ల లవకుమార్ హర్షం వ్యక్తం చేస్తూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా భవిష్యత్తులో కూడా అదే అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. ఈ పురస్కారం తనకు మరింత బాధ్యతను, సేవా స్ఫూర్తిని పెంపొందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## మోడీ ప్రభుత్వ యువజన వ్యతిరేక విధానాలకు
# వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పోరాటాలు ఉధృతం చేయాలి

**- ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సమావేశంలో జాతీయ అధ్యక్షుడు రోషన్ కుమార్ సిన్హా పిలుపు**

**-- సెప్టెంబర్ 8, 9 తేదీలలో యాదగిరిగుట్టలో రాష్ట్ర 3వ మహాసభలు**




**హైదరాబాద్, జూన్ 3 (మీడియా టుడే ప్రతినిధి):**

యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పోరాటాలు ఉధృతం చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జాతీయ అధ్యక్షుడు రోషన్ కుమార్ సిన్హా పిలుపునిచ్చారు. బుధవారం హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణ రెడ్డి భవన్‌లో జరిగిన ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రోషన్ కుమార్ సిన్హా మాట్లాడుతూ దేశంలో యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగం, విద్యా సంక్షోభం, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కాంట్రాక్టు ఉద్యోగాల పెరుగుదల, పెరుగుతున్న ఫీజులు, సామాజిక అసమానతలు వంటి అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం యువతను మోసం చేసిందని విమర్శించారు. పదేళ్లకు పైగా అధికారంలో ఉన్నప్పటికీ నిరుద్యోగ సమస్య మరింత తీవ్రమైందన్నారు.కేంద్ర ప్రభుత్వ శాఖల్లో లక్షలాది ఖాళీలు భర్తీ కాకుండానే ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలు అమలు చేస్తున్నారని ఆరోపించారు. రైల్వేలు, రక్షణ రంగం, బ్యాంకులు, బీమా సంస్థలు, విద్యా రంగంలో ప్రైవేటీకరణ వేగవంతం కావడంతో ఉద్యోగ అవకాశాలు క్షీణిస్తున్నాయని పేర్కొన్నారు. విద్యా రంగంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు సామాన్య, మధ్యతరగతి విద్యార్థులపై భారంగా మారాయని, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయకుండా కార్పొరేట్ విద్యాసంస్థలకు ప్రోత్సాహం ఇవ్వడం వల్ల పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని అన్నారు.దేశంలో యువత ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతు సంక్షోభం, విద్యా-ఉపాధి సమస్యల నేపథ్యంలో ప్రత్యామ్నాయ ప్రజా రాజకీయాల పట్ల యువత ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో శాంతి, అభ్యుదయం, శాస్త్రీయ సోషలిజం అనే ఏఐవైఎఫ్ సిద్ధాంతాలతో యువతను సంఘటితం చేసి ఉద్యోగ హక్కు, విద్య హక్కు, సామాజిక న్యాయం, ప్రభుత్వ రంగ పరిరక్షణ కోసం ఉద్యమాలను మరింత విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు.ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. రైల్వేలు, బ్యాంకులు, బీమా సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, యువతకు గౌరవప్రదమైన ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, నైపుణ్యాభివృద్ధి పేరుతో జరుగుతున్న కార్పొరేట్ దోపిడీని అరికట్టాలని కోరారు. విద్య, ఉద్యోగాలలో సామాజిక న్యాయం అమలు చేయాలని, యువత సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లా, నియోజకవర్గ స్థాయిలో ఉద్యమాలను నిర్మించేందుకు ఏఐవైఎఫ్ కార్యకర్తలు సిద్ధం కావాలని సమావేశం పిలుపునిచ్చిందన్నారు.ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో సెప్టెంబర్ 8, 9 తేదీలలో నిర్వహించాలని సమావేశం తీర్మానించింది.సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఆఫీస్ బేరర్లు వెంకటేశ్వర్లు, లింగం రవి, టి. సత్య ప్రసాద్, పేరబోయిన మహేందర్, యుగంధర్, రాష్ట్ర సమితి సభ్యులు ఆర్. బాలకృష్ణ, మొగిలి లక్ష్మణ్, పి. శివకుమార్, ఎల్లంకి మహేష్, శేఖర్, రాజ్‌కుమార్, మహేష్, ఆంజనేయులు, నయీమ్, హేమంత్, వెంకటేష్, మధుకర్, భాను తదితరులు పాల్గొన్నారు.

# చిల్కానగర్‌లో రూ.70 లక్షలతో సీసీ రోడ్డు పనుల పర్యవేక్షణ

**- అభివృద్ధిలో ఉప్పల్ నియోజకవర్గంలో చిల్కానగర్ డివిజన్ నంబర్ వన్‌గా నిలుస్తోంది**

**- మాజీ కార్పొరేటర్ బన్నాల గీత**



**ఉప్పల్, జూన్ 3 (మీడియా టుడే ప్రతినిధి):**

చిల్కానగర్ డివిజన్‌లోని హనుమాన్ ఆలయం పక్కన ఉన్న వీధిలో సుమారు రూ.70 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను మాజీ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ బుధవారం జీహెచ్ఎంసీ అధికారులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా బన్నాల గీత మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ అభివృద్ధిని ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. ముందుగా నూతన మురుగునీటి పైప్‌లైన్లు, తాగునీటి పైప్‌లైన్ల నిర్మాణ పనులను పూర్తి చేసి, ప్రస్తుతం సీసీ రోడ్ల నిర్మాణ పనులను వేగవంతంగా కొనసాగిస్తున్నామని చెప్పారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే తమ లక్ష్యమని పేర్కొంటూ, ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని అన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పరంగా చిల్కానగర్ డివిజన్ ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు.రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని, పనుల నిర్వహణలో జీహెచ్ఎంసీ అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. అలాగే కాంట్రాక్టర్ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ కేదార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్‌రెడ్డి, జల్దీ మోహన్, రవీందర్ గౌడ్, శ్రీశైలం, మాస శేఖర్, మహమ్మద్, సుందర్, జిల్లాల ప్రవీణ్, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక బస్తీవాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అభివృద్ధి పనుల పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణ అడ్వకేట్స్ ప్రొటెక్షన్ చట్టం--2026

**న్యాయవాది భద్రతతో ప్రజాస్వామ్యానికి భరోసా**

**న్యాయవాదిని రక్షించడం అంటే న్యాయాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజల హక్కులను రక్షించడమే**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక సందర్భంలో ప్రజాస్వామ్యం కేవలం ఓటు హక్కుతో నిలబడదని, ప్రతి పౌరుడికి సమాన న్యాయం అందినప్పుడే అది సజీవంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆ న్యాయాన్ని ప్రజల గుమ్మం వరకు తీసుకెళ్లే కీలక వ్యక్తి న్యాయవాది. అందువల్ల న్యాయవాదిపై దాడి అనేది కేవలం ఒక వ్యక్తిపై దాడి మాత్రమే కాదు; అది న్యాయవ్యవస్థపై, ప్రజాస్వామ్యంపై జరిగే దాడిగా పరిగణించాలి.తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ అడ్వకేట్స్ ప్రొటెక్షన్ చట్టం--2026 ఈ నేపథ్యంలో ఒక కీలకమైన చట్టంగా నిలుస్తోంది. ఇది న్యాయవాదుల వ్యక్తిగత భద్రతకే పరిమితం కాకుండా, రాజ్యాంగబద్ధ న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించే చర్యగా భావించవచ్చు. సామాజికంగా వెనుకబడిన వర్గాలు, దళితులు, గిరిజనులు, బహుజనులు, మహిళలు, పేదలు తమ హక్కుల కోసం కోర్టులను ఆశ్రయించినప్పుడు వారి తరఫున పోరాడేది న్యాయవాదే. భూదందాలు, కులవివక్ష, అణచివేత, పోలీసు అక్రమాలు, కార్మిక దోపిడీ వంటి అనేక అంశాల్లో బాధితులకు న్యాయం అందించడంలో న్యాయవాదుల పాత్ర అత్యంత కీలకం. అలాంటి వ్యక్తిని బెదిరించడం అంటే బాధితుడి స్వరాన్ని అణచివేయడమే.చరిత్రను పరిశీలిస్తే అధికారాన్ని ప్రశ్నించే వారిపైనే ఎక్కువగా దాడులు జరిగినట్లు తెలుస్తుంది. న్యాయవాది కూడా అన్యాయం, అక్రమాలు, అధికార దుర్వినియోగాన్ని ప్రశ్నించే వ్యక్తి. అందువల్ల అతని భద్రత ప్రజాస్వామ్య ఆరోగ్యానికి అత్యవసరంగా మారింది.ఈ చట్టం ప్రకారం న్యాయవాది తన వృత్తి విధులు నిర్వర్తిస్తున్న సమయంలో అతనిపై దాడి చేయడం, బెదిరించడం, కార్యాలయాన్ని ధ్వంసం చేయడం, కేసు ఫైళ్లను నాశనం చేయడం, సామాజిక మాధ్యమాల ద్వారా దుష్ప్రచారం చేయడం, కుటుంబ సభ్యులను వేధించడం వంటి చర్యలు తీవ్రమైన నేరాలుగా పరిగణించబడతాయి. అలాంటి చర్యలకు జైలు శిక్షలు, జరిమానాలు, నష్టపరిహారాలు విధించే అవకాశం ఉంటుంది.అయితే ఈ చట్టం యొక్క అసలు బలం శిక్షల్లో కాకుండా అది సమాజానికి ఇచ్చే సందేశంలో ఉంది. కేసులో ఓడిపోయిన వ్యక్తికి అప్పీల్ చేసే హక్కు ఉండొచ్చు, కానీ న్యాయవాదిపై దాడి చేసే హక్కు ఎవరికి ఉండదు.డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించినప్పుడు న్యాయవ్యవస్థను ప్రజాస్వా మ్యానికి కాపలాదారుగా రూపొందించారు. ఆ వ్యవస్థలో న్యాయవాది ఒక ముఖ్యమైన స్తంభం. స్తంభాన్ని కూల్చి భవనాన్ని నిలబెట్టలేనట్లే, న్యాయవాదిని భయపెట్టి న్యాయవ్యవస్థను బలంగా ఉంచడం సాధ్యం కాదు.ఈ చట్టం ప్రత్యేక హక్కుల కోసం రూపొందించ బడినది కాదు. ఇది న్యాయవాదులను చట్టానికి అతీతంగా నిలబెట్టదు. న్యాయవాది కూడా చట్టాలకు లోబడే పౌరుడే. అయితే తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తించే సమయంలో అతనికి భద్రత కల్పించడం రాష్ట్రం యొక్క బాధ్యత.అంబేద్కర్ తత్వం మనకు ఒక స్పష్టమైన సందేశాన్ని అందిస్తుంది. న్యాయం లేకుండా స్వేచ్ఛ ఉండదు; స్వేచ్ఛ లేకుండా ప్రజాస్వామ్యం మనుగడ సాగించదు. న్యాయవాది స్వేచ్ఛగా పనిచేసే పరిస్థితులు లేకపోతే సామాన్య ప్రజలకు న్యాయం అందదు. అందుకే న్యాయవాది రక్షణ అనేది చివరికి ప్రజల హక్కుల రక్షణగానే భావించాలి.తెలంగాణ అడ్వకేట్స్ ప్రొటెక్షన్ చట్టం అమలులోకి రావడం ద్వారా రాజ్యాంగం చేతిలో పట్టుకుని ప్రజల కోసం పోరాడే న్యాయవాదిని బెదిరించే ప్రతి ప్రయత్నం ఇకపై చట్టాన్ని ఎదుర్కోవాల్సిందే అనే స్పష్టమైన సందేశం వెలువడింది.న్యాయవాది చేతిలోని కలం ఒక వ్యక్తి ఆయుధం కాదు; అది రాజ్యాంగం అందించిన సామాజిక న్యాయ సాధనం. ఆ కలాన్ని విరిచే ప్రయత్నం చేసే చేతిని చట్టం అడ్డుకుంటుంది. న్యాయవాదిని రక్షించడం అంటే న్యాయాన్ని రక్షించడం; న్యాయాన్ని రక్షించడం అంటే రాజ్యాంగాన్ని రక్షించడమే.



## చిన్నారిని ఆశీర్వదించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి



**భూపాలపల్లి/ మొగులపల్లి మీడియా టుడే జూన్ 3**
మొగుళ్లపల్లి మండలం ఎల్లారెడ్డిపేట గ్రామంలోని కె ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో మోట్లపల్లి గ్రామానికి చెందిన తోకల వేదశ్రీ--వేణు దంపతుల పుత్రిక అద్విత నూతన ఫల పుష్పాలంకరణ మహోత్సవంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మోర్ రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షులు మోరే వేణుగోపాల్ రెడ్డి, జిల్లా నాయకులు చెవ్వ శేషగిరి, రాష్ట్ర నాయకులు రాయరాకుల మొగిలి, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జలబిందెతో శ్రీ కంఠమహేశ్వరస్వామి ఉత్సవాలు ప్రారంభం

### బ్రాహ్మణపల్లిలో భక్తిశ్రద్ధల మధ్య దేవుని ఉత్సవం



**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా జూన్ 03)**
మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో శ్రీ కంఠమహేశ్వరస్వామి వారి వార్షిక ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. దేవెగౌడ కులస్తుల ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య కొనసాగుతున్నాయి. ఉత్సవాల తొలి రోజు గౌడ పురుషులు సంప్రదాయ తెల్ల పంచెలు ధరించి, జలబిందెలను ఎత్తుకొని ఊరేగింపుగా కాటమయ్య ఆలయానికి చేరుకున్నారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం పాలు, పెరుగు, నెయ్యి, తేనె, చక్కెరతో స్వామివారికి అభిషేకం నిర్వహించారు.గురువారం సాయంత్రం భక్తులు తమ ఇళ్ల నుండి రెండు బోనాలను సమర్పించనుండగా, అదే రోజు రాత్రి అమ్మవారి కల్యాణం వైభవంగా జరగనుంది. శుక్రవారం సామూహిక వనభోజనాల కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుడిగె సతీష్ గౌడ్ తన నివాసం నుండి ప్రత్యేకంగా జలబిందెను ఎత్తుకొని ఆలయానికి చేరుకుని, తన కుటుంబం తో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

## హంగు ఆర్భాటాలు లేవు.. అంతా భక్తిభావం: ఇటిక్యాల బిఆర్ఎస్ నేతల వినూత్నంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు !



**జగదేవ్ పూర్ :జూన్ 3 (మీడియా టుడే)**
బిఆర్ఎస్ పార్టీ అగ్రనేత, మాజీ మంత్రి శ్రీ తన్నీరు హరీష్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని ఇటిక్యాల గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అత్యంత వినూత్న పద్ధతిలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. సాధారణ హంగు ఆర్భాటాలకు భిన్నంగా.. భక్తిభావంతో, వినూత్న శైలిలో ఈ వేడుకలను జరపడం విశేషం హరీషన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజల గుండెల్లో నిరంతరం నిలవాలని ఆకాంక్షిస్తూ.. గ్రామ నాయకులు, కార్యకర్తలు కలిసి ఆ వనదేవతలు సమ్మక్క-సారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవతలకు భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దీన రాజలింగం, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్, ఉపసర్పంచ్ నరేష్ పాల్గొని హరీషన్నకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో వార్డు సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఖమ్మం కవులకు అభినందన



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ రవీంద్ర భారతి లో పాల్కురికి సోమన్న మూల వేదికపై తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ మరియు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారికంగా జరిగిన ప్రత్యేక కవిసమ్మేళనంలో ఖమ్మంకుచెందినకవి ,ఉపాధ్యాయులు కటుకోర్ఘ్వుల రమేష్ , కవి,అధ్యాపకులు చింతకాయల ఆంజనేయులు మంగళవారం పాల్గొన్నారు. తెలంగాణ భాషా సంస్కృతిని కొనియాడుతూ పన్నెండేళ్ళ తెలంగాణ అభివృద్ధిని తమ కవితల్లో గానం చేశారు. ప్రముఖ సాహిత్యవేత్త తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి ఐ ఎ ఎస్ చేతుల మీదుగా ఘన సత్కారం అందుకున్నారు .రాష్ట్రసత్కారం పొందిన ఇరువురు కవులకు జిల్లా సాహిత్యసంస్థలు ఉపాధ్యాయ,అధ్యాపక సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

# వాతావరణ సవాళ్లను(ఎల్ నినో) ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలి

**-రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**

**-ఆయిల్ పామ్, ఉద్యాన పంటలే రైతుల భవిష్యత్‌కు భరోసా**

**-ప్రత్యామ్నాయ పంటల సాగు, నానో యూరియా వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి.**

**--పంట అవశేషాలకు నిప్పు పెడితే కఠిన చర్యలు తప్పవు.**

**-ఖరీఫ్ సాగు ప్రణాళికపై మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి తుమ్మల.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం తో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.బుధవారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, వైరా, సత్తుపల్లి ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూభారత వాతావరణ శాఖతో పాటు పలు అంతర్జాతీయ వాతావరణ సంస్థలు ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం కారణంగా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తున్నాయని తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ఖరీఫ్ వ్యవసాయ ప్రణాళికను సిద్ధం చేశామని చెప్పారు.జిల్లాలోని జలాశయాల్లో ప్రస్తుతం ఉన్న డెడ్ స్టోరేజ్ నీటిని ప్రధానంగా తాగునీటి అవసరాల కోసం మాత్రమే వినియోగించాలని నిర్ణయించినట్లు తెలిపారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచామని, పచ్చి రొట్ట విత్తనాలను సబ్సిడీపై అందజేయ నున్నట్లు పేర్కొన్నారు.తక్కువ నీటి అవసరమయ్యే పంటలను రైతులు సాగు చేయాలని సూచించిన మంత్రి ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన విత్తనాలను ముందుగానే సిద్ధం చేసినట్లు తెలిపారు.రైతులు సాగు చేసే ప్రత్యామ్నాయ పంటల కొనుగోళ్లను కూడా ప్రభుత్వం పర్యవేక్షిస్తుందని, మార్కెటింగ్ పరంగా పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు. దేశం లోని అనేక రాష్ట్రాలు మొక్కజొన్న, జొన్న, పొద్దు తిరుగుడు, సోయాబీన్ వంటి పంటలను కొనుగోలు చేయకపోయినా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మొక్కజొన్న, జొన్న, పొద్దుతిరుగుడు, సోయాబీన్‌తో పాటు 65 లక్షల టన్నుల వరిని కొనుగోలు చేసిందన్నారు .రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లలో కొంత ఆలస్యం జరగడానికి డీజిల్ కొరత, బంగ్లాదేశ్ పరిస్థితుల కారణంగా గన్నీ బ్యాగుల సరఫరాలో అంతరాయం, పశ్చిమ బెంగాల్ ఎన్నికల కారణంగా హమాలీల కొరత, లోడింగ్- అన్‌లోడింగ్ సమస్యలు వంటి పలు కారణాలు ఉన్నాయని వివరించారు. కేంద్ర ప్రభుత్వం గిడ్డంగుల సామర్థ్యాలను పెంచకపోవడం, పాత నిల్వల సమస్యలు కూడా ప్రభావం చూపాయని తెలిపారు. అయినప్పటికీ రైతుల ప్రయోజనాలను కాపాడటంలో తెలంగాణ ప్రభుత్వం విజయవంతమైందన్నారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఉద్యాన పంటలు, కూరగాయలు, పప్పుధాన్యాలు, నూనె గింజల సాగును ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. దేశం ఇప్పటికీ వంటనూనెలు, పప్పుధాన్యాలు, కూరగాయల కోసం విదేశాలపై ఆధార పడుతోందని, ఈ పరిస్థితిని మార్చేందుకు రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రస్థానంలో ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఏడు ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, కల్లూరు ఫ్యాక్టరీ ఈ ఏడాదిలోనే ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 10 లక్షల ఎకరాలకు ఆయిల్ పామ్ సాగును విస్తరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు.ప్రపంచ మార్కెట్ పరిస్థితులు, కేంద్ర ప్రభుత్వ విధానాలు రైతులపై ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. దేశంలో పత్తి సాగు పెద్దఎత్తున జరుగుతున్నప్పటికీ విదేశాల నుంచి పత్తి దిగుమతులు చేయడం రైతులకు నష్టం కలిగిస్తోందన్నారు. అలాగే ఆయిల్ పామ్ దిగుమతి సుంకాలను గణనీయంగా తగ్గించడం వల్ల దేశీయ రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. దిగుమతి సుంకాలను పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని పలుమార్లు కోరినప్పటికీ స్పందన లేదన్నారు.పురుగుమందుల అధిక వినియోగం కారణంగా అంతర్జాతీయ మార్కెట్లలో భారత వ్యవసాయ ఉత్పత్తులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. నాణ్యమైన ఉత్పత్తుల ద్వారా మాత్రమే ప్రపంచ మార్కెట్లలో పోటీ పడగలమన్నారు. రైతులు పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సహజ వ్యవసాయ పద్ధతులు, నానో యూరియా వినియోగంపై దృష్టి సారించాలని సూచించారు.రామగుండం ఎరువుల కర్మాగారం తరచూ ఉత్పత్తి నిలిపివేయడం, కేంద్ర ప్రభుత్వ విధానాల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు.ఖమ్మం జిల్లా ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచిందని మంత్రి తెలిపారు. ఇందుకు జిల్లా కలెక్టర్, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు, సిబ్బంది చేసిన కృషిని అభినందించారు.జిల్లాలో అనేకసార్లు అవగాహన కల్పించినప్పటికీ కొంతమంది రైతులు వరి కొయ్యలు, పంట అవశేషాలను కాల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల పక్కనే ఉన్న పంటలు, తోటలకు నష్టం వాటిల్లడంతో పాటు కొన్ని ప్రాంతాల్లో ప్రాణనష్టం కూడా సంభవించిందన్నారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల భూసారం తగ్గిపోతుందని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.ఈ మీడియా సమావేశంలో అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు తక్షణ పరిష్కారం

**విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ వేణుగోపాల్‌రావు.**

**ములుగు జిల్లా ఏటూరునాగారం జూన్ 03( మీడియా టుడే)**
విద్యుత్ వినియోగదారులకు తక్షణ పరిష్కారం కోసమే విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేసినట్లు సీజీఆర్ఎఫ్ విద్యుత్ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక చైర్మన్ వేణుగోపాలచారి తెలిపారు.బుధవారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో వినియోగదారుల ఫోరం వేదికలో వినియోగదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ అధికారులు వినియోగదారుల సమస్యలను పట్టించుకోకపోతే ఫోరంకు ఫిర్యాదు చేయాలన్నారు. గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు తీసివేయడం, కొత్తవి మార్చడం, మీటర్ల ను అమర్చడం, బిల్ అధికంగా రావడం వంటి సమస్యలను మా ఫోరం సమస్యను పరిష్కరిస్తోంది. ఏటూరునాగారం మండల కేంద్రంలో ప్రధాన రోడ్డు వెంట ఉన్న స్తంబాలు కొత్తవి వేయాలని, తీగలను అమర్చాలని పలువురు ఫిర్యాదు చేశారన్నారు. దీనిపై అధికారులను ఆదేశించి స్తంబాలను నూతనంగా అమర్చాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. 1912కు కూడా సమాచారం అందజేసి సమస్యలను పరిష్కరించుకోవచ్చు అన్నారు. 33 కేవీలైన్స్‌లో కూడా లూజు లైన్స్ ఉన్న ప్రాంతాల్లో కొత్తవి పోల్స్ వేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. స్థానికంగా ఈఆర్ఓ కార్యాలయం అధికారులు బిల్లుల హెచ్చుతగ్గుల విషయాన్ని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. వాట్సప్‌లో కూడా ఫిర్యాదు చేసే అవకాశాలను కల్పించామన్నారు. వెనుకబడిన ప్రాంతాలు కావడంతోపాటు గాలి దుమారాలు వచ్చే ప్రాంతం కావడంతో ఇక్కడ వాటిని తట్టుకునేందుకు 200 కిలోల బరువు ఉన్న సిమెంట్ పోల్స్‌ను ఏర్పాటు చేయడం కోసం ఇప్పటికే సీఎండీ ద్వారా అమనుతి వచ్చిందని, త్వరలోనే గాలి దుమారాలను తట్టుకునే పోల్స్ వేస్తారని ఫోరం చైర్మన్ వేణుగోపాలచారి తెలిపారు. అంతేకాకుండా విద్యుత్ శాఖలో పనిచేసే అధికారులు వినియోగదారులు చెప్పిన ఫిర్యాదును పట్టించుకోకపోతే వాటిని వెంటనే పరిష్కరిస్తూ వినియోగదారుడికి న్యాయం చేస్తామన్నారు. సంబంధిత అధికారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఫైనాన్స్ సభ్యుడు దేవేందర్, ఇండిపెండెంట్ సభ్యుడు రామారావు, డీఈ పురుషోత్తం, ఏడీఈ ఉమారావు, సబ్ ఇంజనీర్లు, ఏఈలు, లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్‌లు పాల్గొన్నారు.

# చంద్రశేఖర్ రావు సేవలు మరువలేనివి

**-గుంటుపల్లి శ్రీనివాసరావు**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
అటవీ శాఖ, ఖమ్మంలో సీనియర్ అసిస్టెంట్‌గా 33 సంవత్సరాల పాటు విశిష్ట సేవలందించిన నీరుకొండ చంద్రశేఖర్ రావు పదవీ విరమణ సందర్భంగా ఖమ్మంలోని స్వర్ణభారతి కళ్యాణ మండపంలో ఘన సన్మాన మహోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు అండ్ టీజీజాక్ ఖమ్మం జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. చంద్రశేఖర్ రావు ఉద్యోగ జీవితమంతా క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో విధులు నిర్వర్తించి సహోద్యోగుల మన్ననలుపొందారనికొనియాడారు .అటవీ శాఖ అభివృద్ధికి ఆయన అందించిన సేవలు మరువలేనివని, శాఖకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో చురుకుగా పాల్గొంటూ ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొని నీరుకొండ చంద్రశేఖర్ రావు కి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి సేవలను స్మరించుకుంటూ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నేతలు మోదుగు వేలాద్రి, శేష ప్రసాద్, విజయ్ కుమార్, తాళ్లూరి శ్రీకాంత్, హరికృష్ణ కోణార్, బుస చంద్రశేఖర్, బెజ్జంకి ప్రభాకర చారి, కోటపాటి రుక్మారావు, రవిచంద్ర, ప్రవీణ్, వెంకట్ రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ నూతన కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎన్ సీ సంతోష్ గుప్త



**గజ్వేల్ జూన్ 3 (మీడియా టుడే)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ నూతన కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన గణేష్ రెడ్డిని బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన బిఆర్ఎస్ యూత్ వింగ్ నాయకుడు ఎన్ సీ సంతోష్, అనంతరం వారు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రజల సమస్యల పరిష్కారానికి నూతన కమిషనర్ ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని, మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బొగ్గుల చందు, బి ఆర్ ఎస్ నాయకులు శివ, బాకీ స్వామి,బొజ్జ రవి, నవాజ్, సింగం,మల్రి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనకుంటే ఆత్మహత్యే శరణ్యం

### కలెక్టరేట్ ఎదుట ధాన్యం రాశులతో రాస్తారోకో



**మెదక్ జిల్లా మీడియా టుడే ప్రతినిధి జూన్ 3:**

ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు చేయను కుంటే ఆత్మహత్యే శరణ్యం అని డిమాండ్ చేస్తూ రైతులు పురుగుల మందు డబ్బాతో రోడ్డెక్కారు.ధాన్యం రాశులతో కలెక్ట రేట్ ఎదుట జాతీయ రహదారి పై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు.ఈ సంఘటన మెదక్ జిల్లా కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. హవేలిఘనాపూర్ మండలం బూరుగుపల్లి, గాజిరెడ్డిపల్లి, వాడి, కప్రాయిపల్లి, నాగారం తదితర ప్రాంతాల్లో రెండు నెలలుగా ధాన్యం కొనుగోళ్లలో జాప్యం జరుగుతుందని రైతులు తెలిపారు.తరుగు పేరిట సంచికి 43, 44 పెడుతున్నా రూ.15 నిర్వాహకులకు ఇస్తున్నా లారీలు సకాలంలో రావడం లేదని ఆరోపించారు. ధాన్యం కళ్ళల్లోనే రోజుల తరబడిగా ఉంటుందని, కొనుగోళ్లు సజావుగా జరుగడం లేదని వాపోయారు.వర్షాలు కురిస్తే చేసిన కష్టం నీటిపాలై నష్టపోయే అవకాశం ఉందన్నారు.కొనుగోళ్లు చేయకుంటే చేసిన అప్పులు ఎట్లా తీర్చాలని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం మొండి వైఖరి నశించాలని నినాదాలు చేశారు.గతంలోనూ వర్షాలతో జరిగిన పంట నష్టానికి పరిహారం చెల్లించిన పరిస్థితులు లేవని చెప్పారు.కొనుగోళు వేగవంతం చేయకుంటే పురుగుల మందు తాగి సచ్చే పరిస్థితి ఉందన్నారు. రైతుల రాస్తారోకో విషయం తెలుసుకున్న మెదక్, హవేలిఘనాపూర్ ఎమ్మార్వో లు లక్ష్మణ్ బాబు, సింధు రేణుక, పట్టణ సీఐ మహేష్, సివిల్ సప్లై డిఎం జగదీష్ వచ్చినా పరిస్తితి అదుపులోకి రాకపోవడంతో అదనపు కలెక్టర్ నగేష్ ఫోన్ ద్వారా రైతులతో మాట్లాడి త్వరితగతిన కొనుగోళ్లు చేస్తామని హామీ ఇచ్చారు.ఇదే క్రమంలో బూరుగుపల్లికి చెందిన రైతు ఏసు పురుగుల మందు తాగేందుకు ప్రయత్నం చేయగా పోలీసులు అప్రమత్తమై పురుగు మందు డబ్బాను లాక్కున్నారు. ఈ సమయంలో కాస్త ఉద్రిక్తత నెలకొనగా, పోలీసులు జోక్యం చేసుకుని రైతులను చెదరగొట్టి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూశారు.

## ఎంపి ఈటల రాజేందర్ పై అసత్య ఆరోపణలు తగవు

### బీజేపీ మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్



**మెదక్ జిల్లా మీడియా టుడే ప్రతినిధి జూన్ 3**

మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ రాజకీయంగా ఎదుగుదలను చూసి కొందరు ఆయనపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని మెదక్ జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్ ఆరోపించారు. బుధవారం రోజు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేస్తున్న నాయకుడి ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే ఇటువంటి ప్రచారం జరుగుతోందని ఆరోపించారు. అయితే,ఈఆరోపణలపై విమర్శకుల వైపు నుంచి భిన్న అభిప్రాయాలు వ్యక్త మవుతున్నాయన్నారు. రాజకీయ నాయకులపై వచ్చే ఆరోపణలు,విమర్శలు వాస్తవాల ఆధారంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారనీ ఆయన అభిప్రాయ పడ్డారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు సహజమే అయినప్పటికీ, నిరాధార ఆరోపణలు లేదా వ్యక్తిగత దూషణలు రాజకీయ సంస్కృతికి మంచివి కావని ఆయన హితవు పలికారు. నిజానిజాలతో ప్రజల ముందుకు రావాలని రాజకీయ చర్చలు వాస్తవాల ఆధారంగా సాగాలని ఆయన సూచించారు.ఇప్పటికైనా ప్రతి పక్షాలు విమర్శలు మాను కోవాలని తెలిపారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలి

### ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు.



**ములుగు జిల్లా జూన్03(మీడియా టుడే)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించనున్న గ్రామ, వార్డు సభలను విజయ వంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు.జూన్ 4, 6, 8, 10 తేదీలలో నిర్వహించనున్న గ్రామ, వార్డు సభల ఏర్పాట్లపై బుధవారం జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్, సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి వీటిని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సభలకు మండల స్థాయి అధికారులు అందరూ విధిగా హాజరుకావాలని, ఇందుకు సంబంధించిన సిబ్బంది వివరాలను తక్షణమే సమర్పించాలని ఆదేశించారు. ఎండాకాలం తీవ్రత దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, గ్రామ సభలను ఉదయమే నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. సభలు జరిగే చోట తాగునీరు వంటి అన్ని కనీస మౌలిక వసతులు కల్పించాలని, షెడ్యూల్ వివరాలను గ్రామాల్లో ముందే చాటింపు వేయించి ప్రజలకు సమాచారం అందించాలని పేర్కొన్నారు.సభలలో కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ కార్యక్రమంపై అవగాహన కల్పించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి కుటుంబం మొక్కలు నాటేలా అవగాహన కల్పించాలని సూచించారు. రహదారుల చుట్టు పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించి అవెన్యూ ప్లాంటేషన్ లో మొక్కలు నాటాలని తెలిపారు. మురుగుకాల్వలు పరిశుభ్రం చేయుట, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఇండ్ల నుండి వచ్చే మురుగునీరు రోడ్లపైకి వెళ్లకుండా కమ్యూనిటి, వ్యక్తిగత ఇంకుడు గుంతలు నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విత్తనాలు, ఎరువులు అందించేందుకు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. గ్రామసభలలో మహిళల రక్షణ, బాల్య వివాహాలు, మాదకద్రవ్యాల నివారణ, రహదారి భద్రతపై అరైవ్ అలైవ్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రానున్న వర్షాకాలంలో గ్రామాలలో పారిశుధ్యం, మురుగు కాలువల శుభ్రత, ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు, భారీ అకాల వర్షాల వల్ల వాగులు వంకలు పొంగితే తీసుకోవాల్సిన రక్షణ చర్యలు ప్రజలను తరలించేందుకు అవగహన కల్పించాలని తెలిపారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలను సిద్ధం చేసుకోవాలని, రాష్ట్ర, కేంద్ర ప్రకృతి విపత్తుల ప్రతిస్పందన బృందాలను, రెస్క్యూ బృందాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. ఎన్ లినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు వ్యవసాయ అధికారులను ఆదేశించారు. పంటల అవశేషాలు కాల్చొద్దని దాని వల్ల భూమిలో ఉన్న పోషకాలు చనిపోతాయని కలియదున్నడం వల్ల భూమికి బలం పెరుగుతుందని తెలిపారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా అధికారులు, తహసిలార్లు, ఎం పి డి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాభివృద్ధికి గీతం పెద్దపీట

### అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో విద్యార్థులకు మార్గనిర్దేశం

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 3 :**

వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగంలో విద్యార్థులకు స్పష్టత, దిశానిర్దేశం అందించే లక్ష్యంతో, గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్, శిక్షణ, మార్గదర్శనం, వృత్తిపరమైన సలహాలు (టీఎంసీజీ) డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విద్యార్థులు పరిశ్రమకు సంబంధించిన నైపుణ్యాలను, కెరీర్ మార్గాలను నిర్మించుకోవడంలో సహాయపడటానికి రూపొందించిన సమగ్ర కెరీర్ మార్గ సూచీల శ్రేణిని ప్రవేశపెట్టారు. నేటి విద్యార్థులకు అపారమైన ఆశయాలు ఉన్నప్పటికీ, అభివృద్ధి చెందుతున్న అనేక రంగాలలో సరైన వృత్తి మార్గాన్ని ఎంచుకోవడంలో వారు తరచుగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని టీఎంసీజీ నిపుణులు గుర్తించారు. దానిని అధిగమించేలా, ప్రాథమిక అభ్యాసం నుంచి పరిశ్రమకు సిద్ధమయ్యే వరకు విద్యార్థుల ప్రయాణాన్ని సులభతరం చేసే నిర్మాణాత్మక అభ్యాస మార్గాలను వారు అభివృద్ధి చేశారు. కృత్రిమ మేధ, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఎంబెడెడ్ సిస్టమ్స్, బ్లాక్ చెయిన్, వీఎల్ఎస్ఐ వంటి మరెన్నో సాంకేతికతలు అభివృద్ధి చెందడంతో, విద్యార్థులు తమ వృత్తి ప్రయాణాన్ని ఎక్కడ, ఎలా ప్రారంభించాలో గుర్తించడంలో తరచుగా తడబడుతున్నారు. ఈ అవసరాన్ని తీరుస్తూ, కొత్తగా ప్రారంభించిన మార్గ సూచీలు వృత్తి నిపుణులు కావాలనుకునే వారికి స్పష్టమైన, ఆచరణాత్మకమైక అభ్యాస మార్గాన్ని అందిస్తున్నాయి. సాంకేతికేతర కెరీర్ రంగాలతో సహా, మరిన్ని అదనపు మార్గ సూచీలు కూడా ప్రస్తుతం అభివృద్ధి దశలో ఉన్నాయి. ఈ కార్యక్రమం గురించి డాక్టర్ రోజీనా మాథ్యూ మాట్లాడుతూ, టెక్నాలజీ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని, వృత్తిపరమైన విజయానికి నిరంతర అభ్యాసం అత్యవసరమని స్పష్టీకరించారు. తాము రూపొందించిన మార్గదర్శకాలు విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో, ఒక లక్ష్యంతో, నిర్మాణాత్మక మార్గదర్శనంతో అభివృద్ధి చెందుతున్న రంగాలను అన్వేషించంలో సహాయపడటానికి ఉద్దేశించినట్టు తెలియజేశారు.'ఏమి నేర్చుకోవాలి, ఎప్పుడు నేర్చుకోవాలి, ప్రాథమిక స్థాయి భావనల నుంచి పరిశ్రమకు సిద్ధంగా ఉన్న నిపుణులుగా ఎలా ఎదగాలి అనే విషయాలను విద్యార్థులు అర్థం చేసుకోవడంలో సహాయపడటానికి ఈ మార్గ



సూచీలను రూపొందించాం. ఒక విద్యార్థి ఒక రంగాన్ని మొదటిసారి అన్వేషిస్తున్నా లేదా నైపుణ్యాలను పెంచుకునే తదుపరి దశకు ప్రణాళిక వేస్తున్నా, ఈ వనరులు ఒక విలువైన ప్రారంభ బిందువుగా ఉపయోగపడతాయి' అని డాక్టర్ రోజీనా వివరించారు. పరిశ్రమ పోకడలు, సాంకేతిక పురోగతులకు అనుగుణంగా నిరంతరం అధునాతనను సంతరించుకునే సజీవ పత్రాలుగా ఈ మార్గ సూచీలను రూపొందించారు. భవిష్యత్ అభ్యాసకులకు ఈ వనరులు ప్రయోజనకరంగా ఉండేలా చూసేందుకు, లేదా మెరుగుదల కోసం సూచనలు తెలియజేయమని విద్యార్థులను అధ్యాపకులు ప్రోత్సహిస్తున్నారు. నైపుణ్యాభివృద్ధి దిశగా చురుకైన చర్యలు తీసుకోవాలని విద్యార్థులను ప్రోత్సహిస్తూ, 'ప్రారంభించడానికి ఉత్తమ సమయం నిన్న. రెండవ ఉత్తమ సమయం ఇప్పుడే' అని వారు ప్రేరేపిస్తున్నారు. విద్యార్థులకు ఆచరణాత్మక మార్గదర్శనం, మెంటార్ షిప్, క్రమబద్ధమైన కెరీర్ అభివృద్ధి వనరులను అందించడం ద్వారా, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నిపుణులను తీర్చిదిద్దడంలో గీతం యొక్క నిరంతర నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తోంది.'అన్వేషించండి, నేర్చుకోండి, నిర్మించండి, ఎదగండి' అనేది ఈ పరివర్తనాత్మక కార్యక్రమానికి మార్గదర్శక సందేశంగా ఈ వినూత్న కార్యక్రమం నిలుస్తుంది.

## ప్రైవేటు పాఠశాలల ఫీజుల దోపిడీ నియంత్రణకు ఉద్యమిద్దాం


### బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్



**మిర్యాలగూడ జూన్ 3 మీడియా టుడే :**

మిర్యాలగూడ పట్టణంలో విచ్చలవిడిగా ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ఫీజుల దోపిడీకి సిద్ధమైన సందర్భంలో వారి దోపిడీకి అడ్డు కట్ట వేయాల్సినటువంటి ప్రభుత్వం పట్టించు కో పోవడానికి నిరసిస్తూ మిర్యాలగూడలో బీసీ యువజన ,విద్యార్థి సంఘం సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ మిర్యాలగూడలో విచ్చలవిడిగా విద్యా వ్యాపారం కొనసాగుతున్నప్పటికీ కూడా నేటికీ విద్యాశాఖ అధికారులు కానీ ప్రభుత్వం కానీ ఫీజుల కట్టడి ఎందుకు చేయడం లేదు పేద విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయలు వసూళ్లు చేస్తున్న కూడా విద్యాశాఖ అధికారులకు కండ్లు కనపడడం లేదా అని ఆయన హెచ్చరించారు విచ్చలవిడిగా ప్రైవేటు పాఠశాలలు ఏర్పాటు చేసుకొని వారు ఇష్టానుసారంగా ఫీజులు నిర్ణయించుకొని విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి పెద్ద మొత్తంలో డబ్బులు వసూళ్లు చేస్తున్నారు .విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల్ని చదివించుకోవడానికి భూములు బంగారం అమ్ముకునే పరిస్థితి మన మిర్యాలగూడ కు కూడా వచ్చింది ఇలాంటి విద్య వ్యాపారాన్ని అరికట్ట వలసినటువంటి ప్రభుత్వం చోద్యం చూస్తుండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక క్షోభకు గురికావడమే కాక అత్యధిక వడ్డీలకు తెచ్చి పాఠశాలలలో చెల్లిస్తున్న సందర్భం ఉంది విద్యని వ్యాపారంగా చేసుకుని వ్యాపార సామ్రాజ్యం మాఫియాగా నడుస్తున్నటువంటి విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోకపోతే మాత్రం బీసీ సంఘం పెద్ద ఎత్తున ఉద్యమం చేయడానికి సిద్ధమైందని ఆయన అన్నారు పాఠశాలలో అత్యధిక ఫీజు వసూళ్లు, మరియు పుస్తకాలు, యూనిఫాం పేరిట దోపిడీకి సిద్ధమైన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోకపోతే మాత్రం ప్రజా ప్రతినిధులు మరియు విద్యాశాఖ అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్క నాగేశ్వరరావు, బీసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు కొర్రపిడిత సురేష్, పట్టేటి రమేష్, శంకర్, ఉపేందర్, గంగాధర్, రాంబాబు, మనీ తదితరులు పాల్గొన్నారు

# అనారోగ్యంతో వ్యక్తి మృతి

**మీడియా టుడే హనుమకొండ లీగల్... జులై 3 2026 బుధవారం**

హనుమకొండ బాల్ అసోసియేషన్ సభ్యురాలు న్యాయవాది రజిని బుధవారం మధ్యాహ్నం స్వర్గస్తులయ్యారు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సమయంలో కుటుంబ సభ్యులు హాస్పిటల్ కి తీసుకెళ్లగా మార్గమధ్యంలో తుది శ్వాస విడి చారు... ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పలువురు న్యాయవాదులు మహిళా న్యాయవాదులు వారి నివాసాన్ని సందర్శించి పుష్పగుచ్చాలతో శ్రద్ధాంజలి ఘటించారు అంతేకాకుండా హనుమకొండ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి.. న్యాయవాది ఊరుకొండ నరేందర్ రేపు ఉదయం 10:30 కు హనుమకొండ జిల్లా ప్రాంగణంలో సంతాప సభ నిర్వహిస్తామని ఈ కార్యక్రమానికి న్యాయవాదులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు

## శ్రీ గణేష్ గడ్డ సిద్ది గణపతి దేవస్థానంలో సంకష్టహర చతుర్దశి పురస్కరించుకొని సిద్ధి గణపతి కి ప్రత్యేక పూజలు

**ఇస్నాపూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 3 :**



పటాన్ చెరు నియోజకవర్గ ఇస్నాపూర్ మున్సిపాలిటీ శ్రీ గణేష్ గడ్డ సిద్ది గణపతి దేవస్థానంలో బుధవారం సంకష్టహర చతుర్దశి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం విశేష పంచామృత అభిషేకము సింధూర వర్ణంతో ప్రత్యేక దర్శనమిస్తున్న సిద్ధి గణపతి అనంతరం మధ్యాహ్నం నిత్య అన్నదాన కార్యక్రమం మరియు సాయంత్రం శ్రీ గణపతి వ్రతం తదుపరి భజన సంకీర్తన భక్తిశ్రద్ధలతో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఆలయ అర్చకులు, సిబ్బంది, చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, కమిటీ సభ్యులు, భక్తులు గ్రామ పెద్దలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

### -తెలుగుదేశం పార్టీ ఖమ్మం నగర కమిటీ వడ్డేం విజయ్

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



అన్న నందమూరి తారక రామారావు ని పార్టీలకు అతీతంగా గౌరవంగా అన్ని సందర్భాలలో వాడుకున్నప్పుడు ఇప్పుడు కొందరు పేటియం బ్యాచి అన్న ఎన్టీఆర్ విగ్రహాలను తెలంగాణలో లేకుండా ఆంధ్రాకు తరలించండి అని అనడం చాలా విడ్డూరంగా ఉంది దీనిని తీవ్రంగా ఖమ్మం తెలుగుదేశం పార్టీ ఖండిస్తుంది. దీని పర్యవసానం ఇప్పుడు ఎవరైతే అన్నఎన్టీఆర్ గురించి తక్కువ చేసి మాట్లాడరో వారికి భవిష్యత్తులో అన్నగారి విగ్రహాన్ని టచ్ చేసి చూడండి దాని పరిణామాలు తీవ్రంగా ఉంటాయి.తెలంగాణలో దీనికి ప్రస్తుతం ఉన్న అధికార పార్టీ స్పందించకపోవడం చాలా బాధాకరంగా ఉంది అంతేకాకుండా నిన్న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రెస్ మీట్ కి గాని మీటింగు కు ఎందుకు అబ్జెక్షన్ పెట్టాల్సి వచ్చింది దీనికి తెలంగాణ అధికార పార్టీ సమాధానం చెప్పాలి. మనం మాత్రం దేశ విదేశాల్లో లేదా వివిధ రాష్ట్రాల్లో ఎక్కడైనా మాట్లాడవచ్చు కానీ తెలంగాణలో తెలంగాణ వాళ్లు మాత్రమే ఉన్నారా ఒక్కసారి పరిశీలించుకోండి దీన్ని ఎందుకు ప్రాంతాలవారీగా చూస్తున్నారు రాజకీయాన్ని రాజకీయంగా చేయండి ప్రాంతాలవారీగా కులాల వారీగా విభజించి పాలించకండి ఈ పద్ధతిని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది అని ఖమ్మం నగర కమిటీ హడాహాక్ కమిటీ సభ్యులు వడ్డేశీ.విజయ్ అన్నారు

## పారదర్శకంగా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రవేశానికి లక్కీడ్రా పూర్తి --జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్03**



2026-27 విద్యా సంవత్సరానికి గానూ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, రామంతాపూర్ నందు ఒకటవ తరగతిలో ఒక ఎస్సీ విద్యార్థి ప్రవేశం కొరకు బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా సమక్షంలో లక్కీడ్రా నిర్వహించారు.ఈ లక్కీ డ్రా లో ఉట్నూర్ గ్రామానికి చెందిన కుమారి ముంజం శిరసందిత తండ్రి ముంజం వసంత్ రావు ఎంపికయ్యారు. అదనంగా వెయిటింగ్ లిస్ట్ 1, 2 స్థానాల కోసం వరుసగా మాస్టర్ జేరి ఆదర్శ్, కె.విజ్ఞాన్ విహారి లను ఎంపిక చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి బి. సునీత కుమారి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మూడు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీ సెంటర్లకు పంపించండి

### :రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోండి

### :సర్పంచి పాలకి సురేష్



**కోదాడ, జూన్ 03 (మీడియా టుడే)-:** మూడు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీ సెంటర్లకు పంపించండి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి పాలకి సురేష్ అన్నారు. మండల పరిధిలోని దోరకుంట గ్రామం లో గల ఆర్అండ్ఆర్ సెంటర్ నెమలిపురి కాలనీలో అంగన్వాడి సెంటర్ నందు పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచి పాలకి సురేష్ పాల్గొని పిల్లలతో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగనవాడి కేంద్రాల ద్వారా చిన్న పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచి పాలకి సురేష్ ,వార్డ్ మెంబర్ కోనపర్తి తిరుమల చారి, అంగన్వాడి టీచర్ నాగమణి పిచ్చిరెడ్డి, కస్పరాజు సురేష్, మధు పిల్లల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో రూ 3.15 లక్షలు ఆస్తి నష్టం

### అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఇంట్లో సామాను దగ్ధం



**మీడియా టుడే ఎర్రుపాలెం:**

వేసవికాలం కావడంతో ఆరు బయట కుటుంబీకులు నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి ఒక్కసారిగా మంటలు చెలరేగగా ఉలిక్కిపడ్డ కుటుంబ సభ్యులు అయోమయానికి గురయ్యారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెంమండలం వెంకటాపురం ఎస్సీ కాలనీలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంగళవారం ఇంట్లో మంటలు చెలరేగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉంచిన లక్ష రూ .1.15 లక్షల నగదు పూర్తిగా కాలి దగ్ధమైందని సుమారు రెండు లక్షల విలువైన గృహోపకరణలు, బట్టలు తదితరు వస్తువులు కాలి బూడిద అయ్యాయని విలపించారు. మొత్తం ఆస్తి నష్టం 3.15 లక్షల మేర నష్టం జరిగినట్లు బాధితుడు కోట ఏసు తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక గ్రామ సర్పంచ్ బొగ్గుల గోవర్ధన రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని అధికారులకు సమాచారం అందించారు .అధికారులు వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించి పంచనామ నిర్వహించి ఉన్నత అధికారులకు నివేదిక పంపించి తగు న్యాయం జరిగేవరకు అండగా ఉంటానని సర్పంచి బాధిత కుటుంబానికి తక్షణ చర్యగా 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు.అనుకోని సంఘటనకు గురైన కుటుంబ సభ్యులు అసలే వేసవి కాలం కావడంతో ఎక్కడ ఉండాలో తెలియక బోరున విలపించారు.తమ దీనస్థితిని గమనించి అధికారులు స్పందించి గూడు ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టి తమను ఆదుకోవాలని బాధితు కుటుంబ సభ్యులు సంబంధిత అధికారులను వేడుకున్నారు

# రాజుపాలెంలో సబ్సిడీపై జిలుగు విత్తనాలు పంపిణీ

### పచ్చి రొట్టె విత్తనాలతో భూసారం పెరిగిద్ది.. ఎం సి చైర్మన్ బండారు నరసింహారావు

**మీడియట్ టుడే ఎర్రుపాలెం:**

భూముల సారాన్ని పెంపొందించడంతోపాటు పంటలు దిగుబడులను మెరుగుపరిచే కీలకమైనపచ్చి రొట్టవిత్తనాలు రైతులు సద్వినియోగం చేసుకోవటం ఉపయుక్తమని మదిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు స్పష్టం చేశారు. ఎర్రుపాలెం మండలంలోని పలు వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయంలో బుధవారం సొసైటీ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి ఏఎంసీ చైర్మన్, సర్పంచుల ఆధ్వర్యంలో రైతులకు రాయితీపై జిలుగు విత్తనాలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పచ్చి రొట్ట పంటలను సాగుచేసి భూములు కలయిదునడం వల్ల నేలలో సేంద్రియ పదార్థం పెరిగి భూసారం గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. దాని ఫలితంగా రసాయనక ఎరువులు వినియోగం తగ్గి సాగు ఖర్చులు తగ్గటంతో పాటు అధిక దిగుబడులు సాధించే అవకాశం మెండుగా ఉందని పేర్కొన్నారు. భవిష్యత్తు తరాలకు సారవంతమైన భూములు అందించాలంటే రైతులు తప్పనిసరిగా పచ్చిరొట్ట పంటలు సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ క్రమంలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడం రైతుల ఆదాయాన్ని పెంచడం,వారిని ఆర్థికంగా ఉన్నత స్థితికి చేర్చి రైతును రాజును చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వివిధ పథకాలు,సబ్సిడీలు అందజేయడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడువేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, సర్పంచులు బొగ్గులు గోవర్ధన్ రెడ్డి,



తలపరెడ్డి నాగిరెడ్డి, గురిజాల మరియమ్మ, ముక్కర రామకృష్ణారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మన్ చావా రామకృష్ణ,పిసిసి సభ్యుడు శీలం ప్రతాపరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్లు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, కోగంటి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ దోమందుల నాగేశ్వరరావు,మాజీ ఎంపీటీసీ దోమందుల సామేలు, నాయకులు శీలం శ్రీనివాస్ రెడ్డి, అనుమోలు కృష్ణారావు, దేవరకొండ శ్రీనివాసరావు, శీలం వెంకటరామిరెడ్డి, సీఈఓ లు బొగ్గుల శివారెడ్డి,మోహన్ రావు, ఏఈఓ వంశీకృష్ణ, కుంపటి శ్రీనివాసరావు, సిబ్బంది, రైతులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మర్కూక్ మండల కేంద్రంలో ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

### మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన కరుణాకర్ రెడ్డి



**మర్కుక్ జూన్ 3 (మీడియా టుడే)**

మర్కుక్ మండల కేంద్రములో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్ణాకర్ రెడ్డి , స్థానిక ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంను కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు.అనంతరం మాజీ మంత్రి సిద్దిపేట జిల్లా ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్ణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద భారీ కేక్ ను ఏర్పాటు చేసి స్థానిక ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కర్ణాకర్ రెడ్డి సౌజన్యంతో మర్కూక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినిలకు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి విద్యార్థినిలను ఘనంగా సన్మానించి స్వీట్ బాక్స్ అందజేసి 18 మంది విద్యార్థినిలకు 3000 చొప్పున నగదును అందజేశారు.ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు.చదువు నేర్పిన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.విద్యార్థులకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందజేస్తానని తెలియజేశారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మండల నాయకుడు కరుణాకర్ రెడ్డి మానవత దృక్పథంతో మర్కూక్ పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీలను ఘనంగా సన్మానించి నగదు ప్రోత్సాహం అందజేయడం, అభినందనీయమని కొనియాడారు.విద్యార్థులకు సన్మానం అనేది ఊరికే రాదని భవిష్యత్తు రోజుల్లో ఉన్నతంగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా విద్యార్థినిలు మమ్మల్ని గుర్తించి సత్కరించినందుకు మాకు ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థినిలు కరుణాకర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పందు గౌడ్,మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం,వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి,మండల బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య,మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య,మండల సర్పంచ్ ల ఫోరం ప్రధాన కార్యదర్శి కవిత రామ్మోహన్ రెడ్డి,మాజి పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాలరాజు,సర్పంచులు బుల్లె రాణి మల్లేశం,నరిగే సత్తమ్మ రమేష్,దుబ్బాసి భవానిబాలకిషన్,శ్యామల లప్రవీణ్,ఉప సర్పంచ్ లు సాయిని మహేష్,జుట్టు సుధాకర్,బిఆర్ఎస్ నాయకులు రాజిరెడ్డి సతీష్ గౌడ్,ప్రవీణ్ చారి,సంతోష్ రెడ్డి,బాపురెడ్డి,పత్తి బాబు,శ్రీనివాస్ గౌడ్,సుధాకర్ రెడ్డి,రాజు, సతీష్,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్03**


బాధిత కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ సంవత్సరం జనవరి 5న ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న 2012 బ్యాచ్ కానిస్టేబుల్ రాథోడ్ విలాస్ (35) గుండెపోటుతో మృతి చెందారు. స్వర్గస్తులైన కానిస్టేబుల్కు భార్య జ్యోతి, ఇద్దరు పిల్లలు రాథోడ్ రష్మిక, రాథోడ్ తనిష్ ఉన్నారు.ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో భూదవారం రాథోడ్ విలాస్ కుటుంబ సభ్యులైన భార్య జ్యోతి, అన్నయ్య కైలాష్లకు భద్రత పథకం ద్వారా మంజూరైన రూ.8 లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన పత్రాలను జిల్లా ఎస్పీ అందజేశారు. ఇందులో భార్య జ్యోతికి రూ.4 లక్షలు, పిల్లలు రాథోడ్ రష్మిక మరియు రాథోడ్ తనిష్ల పేర్లపై తలా రూ.2 లక్షల చొప్పున ఫిక్స్డ్ డిపాజిట్లు చేయడం జరిగింది అన్నారు.కానిస్టేబుల్ రాథోడ్ విలాస్ మరణం పోలీసు శాఖకు తీరని లోటని ఎస్పీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి పోలీసు శాఖ అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ప్రభుత్వం ద్వారా రావలసిన



అన్ని లబ్ధులు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏవో శివకుమార్, సీసీ కొండరాజు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెరుమాళ్ళ ఆశయ సాధనకు ఉద్యమించాలి

### సిపిఐ(ఎం) జిల్లా నాయకుడుగుడవర్తినాగేశ్వరావు



**నేలకొండపల్లి జూన్3 మీడియా టుడే**
సిపిఐ(ఎం) సీనియర్ నాయకుడు అమరజీవి పోతనబోయిన పెరుమాళ్ళ ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడపర్తి నాగేశ్వరరావు,పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని రాజారాంపేట గ్రామంలో పోతనబోయిన పెరుమాళ్ళ సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా పెరుమాళ్ళ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలు ఆయన మాట్లాడుతూ పెరుమాళ్ళ పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, అంకిత భావంతో పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. నేడు ఆయన ఆకస్మిక మరణం పార్టీ అభివృద్ధికి తీరని లోటు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించడమే పెరుమాళ్లకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు దుగ్గి వెంకటేశ్వర్లు, పీర్లెస్ చారి, భూక్య కృష్ణ, మండల కమిటీ సభ్యులు మార్తి కొండలరావు, దుగ్గి నరసింహారావు, మహమూద్, షేక్ మజీద్, రాయగూడెం శాఖ కార్యదర్శి కొండలు, నవాబు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు, మల్లేశం, యాకయ్య, పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి ముక్కరాల నరసింహారావు, కంటూ పుల్లయ్య, గ్రామ మాజీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిపెండెంట్లకు వెంటనే ఉద్యోగాలు కల్పించాలి

### ఏఐటీయూసీ.

**హామీలు అమలు చేయకపోతే ఆందోళనలు తప్పవు: వై. రాంగోపాల్.**

**- ఏరియా అధికారులకు వినతిపత్రం అందజేసిన నాయకులు.**



**మణుగూరు ,జూన్ 03( మీడియా టుడే):**
సింగరేణిలో మెడికల్ ఫిట్ అయి ఆఫీస్ ఆర్డర్ల కోసం ఎదురుచూస్తున్న డిపెండెంట్లకు వెంటనే నియామక ఉత్తర్వులు జారీ చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి ) మణుగూరు బ్రాంచ్ కార్యదర్శి కామ్రేడ్ వై. రాంగోపాల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏరియా ఎస్ఓటు జీఎం బి. శ్రీనివాసాచారి, ఏజీఎం (పర్సనల్) సెలగల రమేష్‌లకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వై. రాంగోపాల్ మాట్లాడుతూ, మెడికల్ ఫిట్‌నెస్ పూర్తి చేసుకుని కూడా ఉద్యోగాల కోసం నెలల తరబడి ఎదురుచూస్తున్న డిపెండెంట్లకు వెంటనే అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇవ్వాలని కోరారు. ఉద్యోగాలు రాకపోవడంతో కార్మిక కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన "సేవ్ సింగరేణి యాత్ర" సందర్భంగా డిపెండెంట్లకు ఉద్యోగాలు కల్పించేందుకు యాజమాన్యం అంగీకరించినప్పటికీ, ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేసి వెంటనే నియామక ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. డిపెండెంట్లకు ఉద్యోగాలు కల్పించే విషయంలో యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి కొనసాగిస్తే సింగరేణి వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి మేకల ఈశ్వరరావు, పుల్లారావు, ఫిట్ సెక్రటరీలు శనిగరపు కుమారస్వామి, సాయి ప్రకాశ్ చారి, రవికుమార్, రాజేశ్వరరావు, వీఎస్పీ చారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్ బౌన్స్ కేసులో ఆరు నెలల జైలు శిక్ష.

**రూ. 11 లక్షలు చెల్లించాలని కోదాడ కోర్టు తీర్పు**

**చెక్ బౌన్స్ కేసులో నిందితుడికి జైలు శిక్ష, జరిమానా**



**కోదాడ, జూన్ 03 (మీడియా టుడే)–;**
చెక్ బౌన్స్ కేసులో నిందితుడికి ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ కోదాడ కోర్టు బుధవారం తీర్పు వెల్లడించింది. కోర్టు వివరాల ప్రకారం 2016వ సంవత్సరంలో కోదాడ పట్టణానికి చెందిన కర్నాటి అశోక్ వద్ద నుంచి ఎలగందుల శ్రీనివాసరావు రూ. 11 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. ఆ మొత్తానికి అశోక్‌కు చెక్ ఇచ్చాడు. అయితే, ఆ చెక్కును బ్యాంకులో వేయగా ఖాతాలో తగినంత సొమ్ము లేకపోవడంతో బౌన్స్ అయింది.?దీనిపై బాధితుడు అశోక్ కోర్టును ఆశ్రయించారు. విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో నిందితుడు శ్రీనివాసరావుకు ఆరు నెలల జైలు శిక్షతో పాటు, చెక్ మొత్తమైన రూ. 11 లక్షలను బాధితుడికి చెల్లించాలని కోర్టు తీర్పునిచ్చింది. ఈ మొత్తాన్ని నెల రోజుల్లోగా చెల్లించని పక్షంలో, అదనంగా మరొక నెల జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని న్యాయస్థానం స్పష్టం చేసింది. బాధితుడి తరఫున న్యాయవాది కంచర్ల శరత్ కుమార్ కోర్టులో వాదనలు వినిపించారు

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పర్యావరణ పోటీలు

### ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు, సర్టిఫికెట్ల ప్రదానం

**ములుగు జూన్03( మీడియా టుడే)**
ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో కళాశాల విద్యార్థులకు వివిధ పర్యావరణ అవగాహన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా నోడల్ అధికారి, అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ సైంటిస్ట్ వి. అరుణాదేవి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని, ముఖ్యంగా యువత ఒక్కసారి వినియోగించే ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలను ఆచరణలో పెట్టి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు, కార్యాచరణకు ప్రేరణనిచ్చే వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థుల కోసం వ్యాసరచన, పోస్టర్ మేకింగ్, పాటల పోటీ, వక్తృత్వ పోటీ వంటి నాలుగు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. "రెఫ్యూజ్ ప్లాస్టిక్ -- రిస్టోర్ నేచర్", "పచ్చని భవిష్యత్తు కోసం సుస్థిర అభివృద్ధి", "ఒక్కసారి వినియోగించే ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలు" వంటి అంశాలపై విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ములుగు ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్, ఎకో క్లబ్ కన్వీనర్ డా. కె. సరిత మాట్లాడుతూ విద్యార్థుల్లో పర్యావరణ స్పృహను పెంపొందించడం, సుస్థిర అభివృద్ధి భావనను బలోపేతం చేయడం, హరిత భవిష్యత్తు నిర్మాణంలో యువత పాత్రను చాటిచెప్పడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్. దేవకి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రసన్న కుమార్, ఎం.డి. ఆయాజ్ ఖాన్, టీజీఎంఎస్ జూనియర్ కాలేజ్ బండారుపల్లి ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో విజేతలకు మెమెంటోలు అందజేసి, పాల్గొన్న వారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. వక్తృత్వ పోటీలో హర్షిత, ఓస్ బారన్, సంజన, పాటల విభాగంలో బన్నీ, పోస్టర్ మేకింగ్‌లో ఎం. సిరివెన్నెల, ఆసిఫ్, మోహిసినా, వ్యాసరచన పోటీల్లో తన్మయి, మనోజ్, సుశాంత్ విజేతలుగా నిలిచారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

# అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### -మణికంఠ సేవా సమితి ఆధ్వర్యంలో



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 3 :**
ఆర్మూర్ పట్టణంలో శ్రీ నవనాథ సిద్ధుల గుట్ట అయ్యప్ప దేవాలయంలో ప్రతి నెల మొదటి బుధవారం పురస్కరించుకుని నగేష్ శర్మ గురుస్వామి ఆధ్వర్యంలో ఉదయం గణపతి సుబ్రహ్మణ్యం అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు హారతి మంత్రపుష్పం, మధ్యాహ్నం 12.30 నిముషాలకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. మణికంఠ సేవా సమితి అధ్యక్షులు చెపూర్ ధనుంజయ్ ఈ సందర్భంగా మణికంఠ సేవా సమితి అధ్యక్షులు చేపూరు దనంజయ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంను వి. అయ్యప్ప శ్రీనివాస్ అయ్యప్ప ఆలయం నిర్మాణ కర్త సహాయ సహకారం అందిస్తున్నందుకు, నవనాథ సిద్ధుల గుట్ట ఆలయ కమిటీ దాతలకు అయ్యప్ప స్వామి భక్తులకు ధన్యవాదాలు తెలుపుతూ, ఆ మణికంఠుడు యొక్క ఆశీస్సులు మీకు మీ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాను ఈ కార్యక్రమం లో మణికంఠ సేవా సమితి ప్రధాన కార్యదర్శి ఉదయ్, ఉపాధ్యక్షులు కొటికేవిజయ్, కోశాధికారి సురేష్ చారి, ప్రచార కార్యదర్శి గంగా మోహన్, కార్యవర్గ సభ్యులు ఒడ్డేన్న, సలహాదారులు శ్రీహరి, నవనాథ సిద్ధుల గుట్ట కమిటీ గురు స్వాములు దత్తు, కొండవీటి శ్యామ్, మోహన్ రావు, గ్యాస్ ప్రభాకర్, నవీన్ రెడ్డి, నర్సారెడ్డి, గోవింద్ పేట్, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పెన్నాక్ సిలాట్ పోటీలు

**మందమర్రి / మీడియా టుడే,జూన్ 3 2026:**
మందమర్రి పట్టణం లోని సిఈఆర్ క్లబ్ నందు ఈ నెల 7వ తేదీన మంచిర్యాల జిల్లా స్థాయి పెన్నాక్ సిలాట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు మంచిర్యాల జిల్లా పెన్నాక్ సిలాట్ స్పోర్ట్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు తెలిపారు. పెన్నాక్ సిలాట్ స్పోర్ట్స్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రంగు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇలాంటి క్రీడలను ఎంచుకున్నామని ఈ యొక్క క్రీడా కేంద్ర ప్రభుత్వం చే గుర్తింపు పొందింది అలాగే ఈ యొక్క క్రీడలో జాతీయస్థాయిలో పతాకాలు సాధించినటువంటి విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే ఉద్యోగ నోటిఫికేషన్ లో రిజర్వేషన్స్ వర్తిస్తాయని అలాగే ఇంతకు ముందు యొక్క క్రీడలో చాలామంది ఉద్యోగాలు ఇతర రాష్ట్రాల క్రీడాకారులు



పొందారని ఈ యొక్క క్రీడా తెలంగాణ రాష్ట్రానికి కొత్తది అయినప్పటికీ త్వరలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ యొక్క క్రీడకు గుర్తింపు లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు అలాగే ఈ 7తారీకు జిల్లా స్థాయి పోటీలలో గెలుపొందినటువంటి విద్యార్థులు 14 వ తారీకు హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని వారు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో పెన్నాక్ సిలాట్ స్పోర్ట్స్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి రాజేశ్వర్. కోశాధికారి మోయిన్ ఖాన్. సలహాదారులు రంగ రమేష్. జాయింట్ సెక్రెటరీ వినయ్ తదితరులు పాల్గొన్నారు

# పాలమూరు జిల్లాను వలసల జిల్లాగా మార్చిన రేవంత్ రెడ్డికు నడిగడ్డకు వచ్చే అర్హత లేదు

**బీఆర్ఎస్ నాయకుల పాదయాత్రతో వెన్నులో వణుకు పుట్టిన రేవంత్ రెడ్డి సర్కార్‌కు**


**బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య**



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (జూన్ 3)**
పాలమూరు జిల్లా ప్రజలకు క్షమాపణలు చెప్పిన తర్వాతనే పాలమూరు జిల్లా ప్రాజెక్టుల సందర్శనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావాలి. అలంపూర్ నియోజకవర్గశీ ఐజ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ మా బీఆర్ఎస్ నాయకుల పాదయాత్ర తో రేవంత్ రెడ్డికి వెన్నులో వణుకు పుట్టి ప్రాజెక్టుల సందర్శనకు శ్రీకారం చుట్టినాడు అని అన్నారు ఇది ప్రాజెక్టుల సందర్శన కాదు ప్రాజెక్టుల విహారయాత్రఏం ముఖం పెట్టుకొని ప్రాజెక్టు సందర్శనకు వస్తున్నావు ఏమైనా నీవు ఒక ప్రాజెక్ట్ నైనా ప్రతిపాదించినవా..? లేదా ఒక ప్రాజెక్టు కైనా బడ్జెట్ కేటాయించినవా..? లేదా ఒక ప్రాజెక్టు తట్టేడు మట్టినైన తీసినవా..? అని ప్రశ్నించారు దేనికోసం సందర్శనకు వస్తున్నావు నీ ప్రమేయం ఏముంది ఈ పాలమూరు ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులలో అని అన్నారుపాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో గత కేసిఆర్ ప్రభుత్వం 90% పనులు పూర్తి చేసి కేవలం 10% పనులు మాత్రమే మిగిలి ఉన్నాయి. వాటిని పూర్తి చేసి ఉమ్మడి పాలమూరు జిల్లాకు 12:50 లక్షల ఎకరాలకు నీళు ఇవ్వాల్సిన పరిస్థితి ఉంటే ఇవాళ దాన్ని మూలకు పడేసినవ్ దాన్ని పట్టించుకున్న పాపాన పోలేదు. పదేపదే పాలమూరు బిడ్డని అని చెప్పుకోవడానికి సిగ్గు లేదా పాలమూరు బిడ్డవు అయితే పాలమూరు జిల్లాకు ఇంతవరకు ఏమైనా చేసినావా ఒకసారి ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక కొత్త ప్రాజెక్టునైనా శాంక్షన్ చేసినావా ? విద్యా వ్యవస్థలను మంజూరు చేసినావా ? మరి దేనికోసం పాలమూరు బిడ్డ అని చెప్పుకుంటున్నావు నీవల్ల పాలమూరు జిల్లాకు ఒరుగబెట్టేది ఏమన్నా ఉందా ..?నడిగడ్డలో పావుల పనైనా తట్టెడు మట్టినైన, ఏ ఒక్క ప్రాజెక్టు కైనా బడ్జెట్ కేటాయించిన పాపాన పోలేదన్నారు. గత ప్రభుత్వంలో ఆర్డీఎస్ కింద తుమ్మెల లిఫ్ట్ ఇరిగేషన్ మొదటి దశ ను పూర్తి చేసి 55,000 వేల ఎకరాలకు నీళ్లు అందించిన ఘనత ఆనాటి కెసిఆర్ ప్రభుత్వందనారు కానీ రేవంత్ రెడ్డి సర్కార్ మేము అధికారంలోకి వచ్చిన వెంటనే మల్లమ్మ జూలకల్లు వల్లూరు రిజర్వాయర్లను పూర్తి చేసి మొత్తం సాగునీరు త్రాగునీరు అందిస్తామని అన్నారు కానీ నేడు ఆర్డీఎస్ ను మూలకు పడేసినవ్, ఎన్నికలలో ఇచ్చిన హామీఏమైంది మల్లమ్మకుంట, జూలకల్లు, వల్లూరు రిజర్వాయర్ల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు గట్టు ఎత్తిపోతల పథకానికి అతి గతి లేదు. గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ 1.19 టిఎంసి అయితే దాన్ని 15 ఎవీజ ల వరకు విస్తరిస్తారంట రేవంత్ రెడ్డి సర్కార్ ఇది సాధ్యమయ్యే పనేనా. రెండు నదుల మధ్య ఉన్న నడిగడ్డ ప్రాంతం ఇవాళ సాగుకు త్రాగుకు నోచుకోవడం లేదు నది పరివాహ ప్రాంతాలకు కూడా నీళ్లు ఇచ్చే పరిస్థితి ఈ ప్రభుత్వానికి లేదన్నారు నడిగడ్డ సాగు విస్తీర్ణం దాదాపు నాలుగు లక్షల ఎకరాలు కానీ అడిగడ్డ ప్రాంతంలో లక్ష ఎకరాలకు కూడా సాగునీరు అందించే పరిస్థితి లేక ప్రజలు రైతులు తల్లడిల్లి పోతున్నారు తలాపున మా నుంచి కింది ప్రాంతాలకు నీళ్లు పోతున్న కూడా మాకు సాగునీరు త్రాగునీరు అందించలేని పరిస్థితి ఈ రేవంత్ రెడ్డి సర్కార్ మూటాకట్టుకున్నది అని అన్నారు 6 గ్యారెంటీలను 420 హామీలను గాలికి వదిలేసి ఊరేగుతున్న రేవంత్ రెడ్డి సర్కార్. ఖబర్దార్ రేవంత్ రెడ్డి కచ్చితంగా ఈ నడిగడ్డ ప్రాంతానికి ఏదైనా చేసిన తర్వాతనే ఈ ప్రాంతానికి రావాలి లేకుంటే ఎట్టి పరిస్థితుల్లో అడుగు పెట్టనివ్వమని ఈ సందర్భంగా హెచ్చరిస్తు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగస్వామి, పురుషోత్తం, ప్రవీణ్ గౌడ్, కృష్ణ, రాజుతదితరులు పాల్గొన్నారు.

# ఎక్సలెన్స్ ఇన్ సిఎస్ఆర్-2026 అవార్డుకు నవ లిమిటెడ్ ఎంపిక

**- సామాజిక సేవలకు గుర్తింపుగా ప్రతిష్ఠాత్మక పురస్కారం**



The Federation of Telangana Chambers of Commerce and Industry
ISO 9001:2015
Empowering Industry, Commerce & Trade
Registered under the Companies Act, 1956
REGD OFFICE : 11-6-841, Federation House, Federation Marg, Red Hills, Hyderabad - 500004, Telangana, India. Tel : 91-40-23395515, 16, 17 e-Mail : info@ftcci.in ; Website : www.ftcci.in
ESTD:1917
CIN U91110TG1964NPL001030

R. Ravi Kumar, President | K K Maheshwari, Senior Vice President | Srinivas Garimella, Vice President

FTCCI/Excellence Awards/2026 — 3rd June 2026

To,
**Mr. CH.SRINIVASA RAO**
MANAGER-CSR
**Nava Limited**
Hyderabad.

Dear Sir,
Greetings from FTCCI!
We are delighted to inform you that, **Nava Limited** has been selected as the recipient of the **'Excellence in CSR'** Award at the FTCCI Excellence Awards 2026.

This prestigious recognition is a testament to your organization's exemplary performance, unwavering commitment to excellence, innovation, and significant contribution to the industrial growth and development of the nation. The Jury was highly impressed by your achievements and accomplishments, which distinguished your organization among the many outstanding nominations received.
We are pleased to invite you to receive the award at the **FTCCI Excellence Awards 2026 Ceremony**, scheduled to be held on **9th June 2026** from 5.30pm onwards at **JRC Convention Centre, Jubilee Hills, Hyderabad**. We would be honored by your presence on this special occasion as we celebrate excellence and recognize the achievements of industry leaders.

**పాల్వంచ,జూన్ 03( మీడియా టుడే):**
ఆరోగ్యం, విద్య, జీవనోపాధి, మహిళా సాధికారత తదితర రంగాల్లో విశిష్ట సామాజిక సేవలు అందిస్తున్న నవ లిమిటెడ్ సంస్థకు ప్రతిష్ఠాత్మక ఎఫ్‌టీసీసీఐ ఎక్సలెన్స్ ఇన్ సిఎస్ఆర్–2026 అవార్డు లభించింది. సంస్థ చేపడుతున్న కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (జూ=) కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు వైస్ ప్రెసిడెంట్ ,యూనిట్ హెడ్ (తెలంగాణ ఆపరేషన్స్) రియర్ అడ్మిరల్ ఎల్.వి. శరత్ బాబు (వి) తెలిపారు.ఈ నెల 9వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును నవ లిమిటెడ్ ప్రతినిధులు అందుకోనున్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను గ్రామ సర్పంచ్ రామటంకి శ్రీలత

**మందమర్రి / మీడియాటుడే జూన్ 3 2026:**



మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మందమర్రి మండలం చిర్రకుంట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిర్మాణం పూర్తి అయిన ఇళ్లను గ్రామ సర్పంచ్ రామటంకి శ్రీలత తిరుపతి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్ కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు పేదల సంక్షేమం కొరకు పాటుపడుతుందని అన్నారు గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో పేదవాడికి కనీసం ఒక ఇల్లు కూడా కట్టించిన దాఖలాలు లేవని అన్నారు ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒకరికి సంక్షేమ ఫలాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ మహేష్ కార్యదర్శి రమేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హరీష్ రావుకు వినూత్నంగా ఏఐ హోలోగ్రామ్ టెక్నాలజీ తో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ నాయకులు బాలగౌని సాయి చరణ్ గౌడ్

**తెల్లాపూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 3 :**
మాజీ మంత్రి, ట్రబుల్ షూటర్ తన్నీరు హరీష్ రావు జన్మదినాన్ని ఏఐ హోలోగ్రామ్ టెక్నాలజీతో తెల్లాపూర్ బీఆర్ఎస్ నాయకులు బాలగౌని సాయి చరణ్ గౌడ్ వినూత్నంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జూన్ 3వ తేదీన తన్నీరు హరీష్ రావు జన్మదిన సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు పూల బొకేలు, శాలువాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వినూత్నంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయాలని ఏఐ హోలాగ్రామ్ టెక్నాలజీతో వీడియో తయారుచేసి శుభాకాంక్షలు తెలియజేసినట్టు తెల్లాపూర్ టిఆర్ఎస్ నాయకులు బాలగౌని సాయిచరణ్ గౌడ్ తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వెన్నంటే ఉండి పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన హరీష్ రావుకు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం ఆనందంగా ఉందన్నారు. ఏఐ హోలోగ్రామ్ టెక్నాలజీతో తయారైన వీడియో ప్రజలను, టిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను ఎంతగానో ఆకట్టుకుంటుంది.

## ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతమే లక్ష్యం

**వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**




**ములుగు జూన్03( మీడియా టుడే)**
ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదును పెంచడం, విద్యా నాణ్యతను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. బుధవారం హైదరాబాద్ నుండి విద్యాశాఖ కార్యదర్శి యోగిత రానా (ఙూూ), సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ దేవసేన (ఙూూ) అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులతో ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.విద్యా రంగ అభివృద్ధి, సాంకేతిక విద్యా విస్తరణపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ములుగు జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో విద్యా ప్రమాణాల పెంపునకు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ప్రవేశాల సంఖ్యను పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారులు మరియు ఇతర సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు




# ఎంజీఎం సమస్యల పరిష్కారానికి అభివృద్ధి కమిటి లో సమీక్ష

**ప్రజల నమ్మకాన్ని నిలబెట్టడమే ఎంజీఎం డాక్టర్ల పాత్ర..మంత్రి కొండా సురేఖ**

**డాక్టర్స్ బయోమెట్రిక్ తప్పని సరి ..ఎంపీ కడియం కావ్య**

**ఎంజీఎం ఆస్పత్రి అభివృద్ధికి ఆర్థిక సాయం అందిస్తాం మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే నాగరాజు రిటైర్డ్ ఐపీఎస్**




**మీడియా టుడే హనుమకొండ , జూన్ 3**
జిల్లా కలెక్టర్ మరియు ఎంజీఎం అభివృద్ధి కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన నిర్వహించిన అభివృద్ధి కమిటి లో మానవ వనరుల మరియు మౌలిక సదుపాయాలు. ఆరోగ్యశ్రీ రివాల్వింగ్ ఫండ్ మరియు వైద్య పరికరాలు అవసరాలు..నర్సింగ్ పాఠశాల..వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం పూర్తయినందున ప్రారంభించుటకు కావలసిన మౌలిక సదుపాయాల పై సమీక్ష నిర్వహించడం జరిగింది.ఈ అభివృద్ధి కమిటీ సమావేశానికి రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ, వరంగల్ ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు రిటైర్డ్ ఐపిఎస్ గారు, కూడా చైర్మన్ ఏనుగాల వెంకటరామిరెడ్డి గార్లు, వరంగల్ జిల్లా కలెక్టర్ మరియు కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ సత్య శారద, హనుమకొండ జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, లు పాల్గొని ఎంజీఎం ఆసుపత్రి అభివృద్ధి మరియు వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వహణ అంశాలపై కమిటీలో చర్చించడం జరిగింది.బుధవారం జరిగిన ఎంజీఎం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆసుపత్రి అవసరాలు, అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య, నర్సింగ్ సిబ్బంది పోస్టులు, అత్యవసర విభాగంలో రద్దీ, ఆధునిక వైద్య పరికరాల కొరత, పెండింగ్ బిల్లులు, పీఎంఎస్ఎస్‌వై ఆసుపత్రి నిర్వహణ సమస్యలను అధికారులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎంజీఎం ఆసుపత్రిలో నెలకొన్న మౌలిక వసతులు, సిబ్బంది, పరికరాల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా అవసరమైన నిధులు, పరికరాల సమీకరణకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.అలాగే శిథిలావస్థకు చేరుకున్న నర్సింగ్ స్కూల్ భవనం సమస్య, ఆసుపత్రి మౌలిక వసతుల అభివృద్ధి, పరికరాల మరమ్మతులు, సిబ్బంది భర్తీ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గారు ప్రభుత్వ ఆసుపత్రులే కాకుండా పాఠశాలల్లో కూడా కంప్లైంట్స్ బాక్స్ లు ఏర్పాటు చేసి వాటి ద్వారా ప్రక్షాళన ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని,అందువల్ల ఎంజీఎం గతం లో కంటే మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని మంత్రి గారు అన్నారు ఈ సమీక్ష సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ... ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అతిపెద్ద ప్రభుత్వ వైద్య సంస్థగా పేరొందిన ఎంజీఎం ఆస్పత్రి నిరుపేదలకు ఆపద్బాంధవుడిగా నిలుస్తోందని, ఈ ఆస్పత్రిని మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉత్తర తెలంగాణ ప్రజలకు ఆరోగ్య భరోసాగా నిలుస్తున్న ఈ ఆస్పత్రి సేవలను మరింత విస్తరించేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఆస్పత్రి అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం హెచ్‌డీఎస్ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. ఆస్పత్రికి సంబంధించిన సమస్యలు, అవసరాలను తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎంజీఎం ఆస్పత్రి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ పీఎంఎస్ఎస్‌వై (గ్రామీణ్) పథకం కింద మరిన్ని నిధులు తీసుకురావడానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఆస్పత్రిలో న్యూరో సర్జరీల సంఖ్య ఎందుకు తగ్గిందని అధికారులను ప్రశ్నించిన ఎంపీ, న్యూరో సర్జరీ విభాగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి సేవలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రజలకు అత్యవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో ట్రాన్స్‌జెండర్ల కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి, వారికి అవసరమైన వసతులు కల్పించాలని సూచించారు. వారి ఆరోగ్య సమస్యల పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు తెలిపారు.వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా అందుబాటులో ఉండి అంకితభావంతో విధులు నిర్వర్తించాలని, రోగుల పట్ల మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు సేవ చేయడం వైద్యుల ప్రధాన కర్తవ్యమని, ముఖ్యంగా నిరుపేదలు ఎక్కువగా వచ్చే ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సేవల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. ఆస్పత్రికి సంబంధించిన ఏ సమస్య అయినా తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని ఎంపీ డాక్టర్ కడియం కావ్య హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ఎంజీఎం ఆస్పత్రిని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన వైద్య సంస్థగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్ నాగరాజు రిటైర్డ్ ఐపీఎస్ గారు మాట్లాడుతూ ఎంజీఎం ఆసుపత్రి అభివృద్ధి కి కృషి చేస్తామని అన్నారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లో సేవలందించుటకునైపుణ్యం కలిగిన డాక్టర్లను తీసుకురావాలని, ప్రజలకు కార్పొరేట్ లెవెల్ వైద్య సేవలు అందించుటకు కృషి చేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఆసుపత్రికి గేటు ప్రాంగణానికి చాలా దూరం ఉన్నందున సి ఎస్ ఆర్ నిధులనుండి బ్యాటరీ సైకిల్ రిక్షా లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూడాలని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఆసుపత్రుల ప్రక్షాళన అభివృద్ధి నాణ్యమైన వైద్యం అందించుటలో జిల్లా యంత్రాంగాన్ని అడ్మిన్ కమిటీ గా ఏర్పాటు చేసి పేద ప్రజలకు వైద్య సేవలు అందించే క్రమంలో మా వంతు కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఎంజీఎం అభివృద్ధి కమిటీలు నిర్వహించి ఆసుపత్రి ఇన్ఫ్రా స్ట్రక్చర్ మరియు మ్యాన్ పవర్ , పరిపాలన సౌలభ్యం పై తరచూ సమీక్షలు నిర్వహించి ఎంజీఎం ఆస్పత్రి ప్రజలకు నిరంతర సేవలు అందించుటలో ముందుంటుందని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంజీఎం సూపర్డెంట్ డాక్టర్ హరిచంద్ర రెడ్డి,డాక్టర్ అశ్విన్ కుమార్, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిబిసిడివో పుష్పలత, డిటిడిఓ నారాయణరెడ్డి, డి ఆర్ డి ఓ నాగ పద్మజ అభివృద్ధి కమిటీ మెంబర్స్ డాక్టర్ బి శ్రీనివాస్ గౌడ్ డాక్టర్ టి రఘునాథ్ స్వామి డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి డాక్టర్ సిహెచ్ మురళి డాక్టర్ అనిల్ , కె ఎస్ కె ప్రసాద్, డాక్టర్ లోకేష్ కుమార్ డాక్టర్ మన్మోహన్ రాజ్ , ఇవి శ్రీనివాస్ ఐ ఆర్ సి ఎస్ నెంబర్, శ్రీ వనపర్తి శ్రీనివాస్, కన్నుజు లావణ్య రమేష్ , డాక్టర్ సాంబశివరావు డాక్టర్ సంధ్యా డాక్టర్ శరత్ బాబు మరియు సంబంధిత అధికారులు ఎంజీఎం డాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు

## శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,జూన్ 3, 2026:**
గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్‌సెటీఐ) మంచిర్యాల శాఖ ఆధ్వర్యంలో జూట్ బ్యాగుల తయారీపై అందిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి అన్నారు. బుధవారం ఆర్‌సెటీఐ మంచిర్యాల లో ఏర్పాటు చేసిన 14 రోజుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా వయోజన విద్యా కార్యక్రమ అధికారి శ్రీనివాస్, ఆర్‌సెటీఐ సంచాలకులు ఆశిష్ వార్లే, కార్మల్ పాఠశాల ప్రిన్సిపల్ సారూప్య లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూట్ ఉత్పత్తుల రంగంలో ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని, ఆర్‌సెటీఐ ప్రత్యేక శిక్షకుల ద్వారా జూట్ బ్యాగుల తయారీకి సంబంధించిన సాంకేతిక అంశాలు, నాణ్యత ప్రమాణాలు, ముడి పదార్థాల ఎంపిక, ఉత్పత్తి ప్రక్రియ తదితర అంశాలపై శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు, మార్కెటింగ్ టెక్నిక్స్, వ్యాపార నిర్వహణ,




వ్యక్తిత్వ వికాసం, ఇతర నైపుణ్యాభివృద్ధి అంశాలపై కూడా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తైన అనంతరం స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకోవాలనుకునే అభ్యర్థులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించడంతో పాటు, అర్హులైన వారికి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు కల్పించి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పర్యావరణ పోటీలు

**ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు, సర్టిఫికెట్ల ప్రదానం**

**ములుగు జూన్03( మీడియా టుడే)**
ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో కళాశాల విద్యార్థులకు వివిధ పర్యావరణ అవగాహన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా నోడల్ అధికారి, అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ సైంటిస్ట్ వి. అరుణాదేవి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని, ముఖ్యంగా యువత ఒక్కసారి వినియోగించే ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలను ఆచరణలో పెట్టి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు, కార్యాచరణకు ప్రేరణనిచ్చే వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు.విద్యార్థుల కోసం వ్యాసరచన, పోస్టర్ మేకింగ్, పాటల పోటీ, వక్తృత్వ పోటీ వంటి నాలుగు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. “రెఫ్యూజ్ ప్లాస్టిక్ -- రిస్టోర్ నేచర్”, “పచ్చని భవిష్యత్తు కోసం సుస్థిర అభివృద్ధి”, “ఒక్కసారి వినియోగించే ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలు” వంటి అంశాలపై విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు.ప్రభుత్వ డిగ్రీ




కళాశాల, ములుగు ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్, ఎకో క్లబ్ కన్వీనర్ డా. కె. సరిత మాట్లాడుతూ విద్యార్థుల్లో పర్యావరణ స్పృహను పెంపొందించడం, సుస్థిర అభివృద్ధి భావనను బలోపేతం చేయడం, హరిత భవిష్యత్తు నిర్మాణంలో యువత పాత్రను చాటిచెప్పడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్. దేవకి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రసన్న కుమార్, ఎం.డి. ఆయాజ్ ఖాన్, టీజీఎంఎస్ జూనియర్ కాలేజ్ బండారుపల్లి ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో విజేతలకు మెమెంటోలు అందజేసి, పాల్గొన్న వారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.వక్తృత్వ పోటీలో హర్షిత, ఓస్ బారన్, సంజన, పాటల విభాగంలో బన్నీ, పోస్టర్ మేకింగ్‌లో ఎం. సిరివెన్నెల, ఆసిఫ్, మోహిసినా, వ్యాసరచన పోటీల్లో తన్మయి, మనోజ్, సుశాంత్ విజేతలుగా నిలిచారు.కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

# హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఫ్లాష్ ఫ్రేమ్ టీమ్



**మర్కూక్ జూన్ 3(మీడియా టు డే )**
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన ఫ్లాష్ ఫ్రేమ్ టీమ్ సభ్యులు సోమ శ్రీధర్,తాండ యోగి గౌడ్ మాజీ మంత్రి హరీష్ రావు పుట్టినరోజు సందర్భంగా మాజీ కార్పొరేటర్ మధుసూదన్ రెడ్డితో కలిసి హరీష్ రాను మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు

# విద్యార్థికి సన్మానించిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 3 :**
ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి నివాసంలో తన గ్రామమైన అంకాపూర్ కు చెందిన అంబటి వైష్ణవి సంతోష్ దంపతుల కుమారుడు రామ్ చరణ్ బాసర త్రిబుల్ ఐటీ లో సీట్ సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలు తల్లిదండ్రులు గర్వపడేలా ఉండాలని చదువుతోపాటు మానసికంగా శరీరకంగా మంచి లక్షణాలు అలవర్చుకోవాలని రామ్ చరణ్ కు భవిష్యత్తులో ఏ అవసరం వచ్చిన తాను ముందుండి సాయం చేస్తానని మరింత ఉన్నతంగా ఎదగాలని ఎమ్మెల్యే అన్నారు.

# అశ్వాపురం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎస్పీ రవీందర్ రెడ్డి.

**అశ్వాపురం,జూన్ 03( మీడియా టుడే):**



అశ్వాపురం పోలీస్ స్టేషన్‌ను మణుగూరు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి (డీఎస్పీ) రవీందర్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, కేసు ప్రాపర్టీలు, ఆయుధాల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందితో సమావేశమై వారి విధుల నిర్వహణ, ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని, కేసుల దర్యాప్తులో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా వ్యవహరించాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఆయుధాలు, కేసు ప్రాపర్టీల నిర్వహణలో నిబంధనలు పాటించాలని ఆదేశించారు.

# ధాన్యం తరలింపునకు అదనపు లారీలు కేటాయించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,జూన్ 3, 2026:**
జిల్లాలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు చేయబడిన వరి ధాన్యం తరలింపునకు అదనపు లారీలు కేటాయించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలంలోని కొత్తూరు గ్రామంలో గల జై యోగేశ్వర రైస్ మిల్లును తహసీల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని, ఈ క్రమంలో తరలించబడిన ధాన్యాన్ని లారీల నుంచి త్వరితగతిన దిగుమతి చేసి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని రైస్ మిల్లర్ ను ఆదేశించారు. ధాన్యం దిగుమతి ప్రక్రియను వేగవంతం చేసి, లారీల నిల్వ సమయాన్ని తగ్గించాలని సూచించారు.అనంతరం లక్షెట్టిపేట మండల తహసిల్దార్ కార్యాలయంలో ఐకేపీ సీసీలు, పీఏసీఎస్ సీసీలు, సెక్టార్-1 సిబ్బంది, రవాణా గుత్తేదారుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే తరలించేందుకు అదనపు వాహనాలను ఏర్పాటు చేయాలని రవాణా గుత్తేదారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు, రవాణా, దిగుమతి ప్రక్రియలు జాప్యం కాకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి, రైతులకు సకాలంలో సేవలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్‌లో వెడ్డింగ్ ఫోటోగ్రఫీ, AI వర్క్‌షాప్ పోస్టర్ ఆవిష్కరణ

## ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపీ నర్సింలు - ఈ నెల 7న ప్రతిష్టాత్మకంగా వర్క్‌షాప్ నిర్వహణ



**గజ్వేల్ జూన్ 3(మీడియా టు డే )**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల ఫోటోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ ఆదివారం రోజున నిర్వహించనున్న వెడ్డింగ్ ఫోటోగ్రఫీ ఏఐ వర్క్‌షాప్ పోస్టర్‌ను గజ్వేల్ ఏసీపీ నర్సింలు బుధవారం ఆవిష్కరించారు. ఈ వర్క్‌షాప్‌నకు హాజరుకావాల్సిందిగా నిర్వాహకులు ఆయనకు సాదర ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఏసీపీ నర్సింలు మాట్లాడుతూ సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఫోటోగ్రాఫర్లు తమ నైపుణ్యాలను పెంచుకోవడానికి ఈ వర్క్‌షాప్ ఒక అద్భుతమైన అవకాశమని కొనియాడారు. సరికొత్త టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ ) అంశాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా వృత్తిలో మరింత రాణించవచ్చని ఆయన ఆకాంక్షించారు. తమను ఈ కార్యక్రమానికి ఆహ్వానించడం పట్ల నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల ఫోటోగ్రాఫర్స్ సంఘం అధ్యక్షుడు బొల్లిబత్తుల నాగరాజు, ఉపాధ్యక్షుడు సురేష్, ప్రధాన కార్యదర్శి ఇండియన్ మిక్సింగ్ శ్రీను, కోశాధికారి అల్వాల యాదగిరి, సహాయ కార్యదర్శి బండారి మహేందర్‌తో పాటు మండల కమిటీ నిర్వాహకులు, సీనియర్ ఫోటోగ్రాఫర్లు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూ పోరాట తొలి అమరవీరుడు కుసుంబ లింగయ్యకు ఘన నివాళులు

## ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని ఎం.సి.పి.ఐ(యు) పిలుపు

**వరంగల్ జిల్లా బ్యూరో జూన్ 3, మీడియా టుడే.**
భూమి కోసం, బలహీన వర్గాల హక్కుల కోసం తన ప్రాణాలను అర్పించిన భూ పోరాట తొలి అమరవీరుడు కామ్రేడ్ కుసుంబ లింగయ్య త్యాగం చిరస్మరణీయమని ఎం.సి.పి.ఐ(యు) నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అన్నారు. బుధవారం దుగ్గొండి మండలంలోని రేబల్లె గ్రామంలో కుసుంబ లింగయ్య 55వ వర్ధంతి సందర్భంగా ఆయన స్మారక స్థూపం వద్ద ఘన నివాళుల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా స్మారక స్థూపానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించిన అనంతరం రాజా సాహెబ్ మాట్లాడుతూ, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (ఐక్య) వ్యవస్థాపకులు అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ నాయకత్వంలో గ్రామీణ పేదల హక్కుల కోసం కుసుంబ లింగయ్య విశేషంగా పోరాడారని గుర్తుచేశారు. “దున్నే వాడికే భూమి” అనే నినాదాన్ని ఆచరణలో పెట్టేందుకు కృషి చేసిన ఆయన, 1971 జూన్ 3న గ్రామంలోని ప్రభుత్వ పంచరాయి భూమిని పేదలకు పంపిణీ చేయాలనే లక్ష్యంతో దున్నుతున్న సమయంలో భూస్వామ్య శక్తుల దాడిలో అమరుడయ్యారని పేర్కొన్నారు కుసుంబ లింగయ్య త్యాగం భూ హక్కుల ఉద్యమ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందని, భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు.ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన కుసుంబ లింగయ్య ఆశయాలను కొనసాగించడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పార్టీ నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, కుసుంబ లింగయ్య కుమారులు కామ్రేడ్ కుసుంబ బాబురావు, గ్రామ మాజీ సర్పంచులు కామ్రేడ్ మహమ్మద్ హుస్సేన్, గీసపాక కొమురయ్య, పార్టీ మండల కమిటీ సభ్యులు పకిడె చందర్‌రావు, పేరబోయిన ఐలోని, చేరాలు, లాల్ మహమ్మద్, సిరిబొమ్మల భాస్కర్, మేరుగు సుధాకర్, గటికె ప్రభాకర్, ఐలుకొమురు, కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పంచాయతీల్లో గ్రామ, వార్డు సభల నిర్వహణపై సమీక్ష

## అధికారులకు దిశానిర్దేశం చేసిన అదనపు కలెక్టర్లు



**నిజామాబాదు జూన్3 (మీడియా టుడే ప్రతినిధి)**
ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 4, 6, 8, 10వ తేదీలలో పంచాయతీల్లో గ్రామ సభలు, మున్సిపాలిటీల్లో వార్డు సభల నిర్వహణకు సంబంధించి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, తహసిల్దార్లు, ఎం.పీ.ఓలు, వివిధ శాఖల అధికారులకు జిల్లా ఉన్నతాధికారులు గ్రామ, వార్డు సభల నిర్వహణకు సంబంధించి పాటించాల్సిన విధి, విధానాలు, ప్రస్తావించాల్సిన అంశాలు, ప్రజలకు విశదపర్చాల్సిన విషయాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం గురించి అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగరావు దిశానిర్దేశం చేశారు. గ్రామ, వార్డు సభలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యేలా ప్రణాళికాబద్దంగా కృషి చేయాలని అన్నారు. సభ నిర్వహణకు ఒకరోజు ముందే టాంటాం ద్వారా, ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలకు ముందస్తుగానే సమాచారం తెలియజేయాలని తెలిపారు. పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పన కోసం కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియ గురించి సభలలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఈ కార్యక్రమానికి సహకరించాల్సిందిగా కోరాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ అమలులో బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర క్రియాశీలకం అయినందున రాజకీయ పార్టీలు సత్వరమే బీ.ఎల్.ఏలను నియమించుకుని నిర్దేశిత నమూనాలో జాబితాను సమర్పించేలా ప్రజాప్రతినిధులను కోరాలని అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎరువులు, విత్తనాలు అందించేందుకు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈసారి ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు తక్కువగా కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన దరిమిలా పంటల మార్పిడి ఆవశ్యకత గురించి రైతులకు తెలియజేయాలని, వర్షపు నీటి నిలువ, పొదుపుగా సాగు జలాల వినియోగం, అవసరం మేరకే ఎరువులు, క్రిమిసంహారక మందుల వాడకంపై అవగాహన కల్పించాలని హితవు పలికారు. పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటి, వాటిని సంరక్షించాల్సిన ఆవశ్యకత గురించి నొక్కి చెప్పాలని, ప్రకృతి సమతుల్యత కోసం అడవుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని అన్నారు. అనుకోని రీతిలో ప్రకృతి విపత్తులు సంభవించిన సమయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆపదమిత్ర వాలంటీర్ల సేవలను సద్వినియోగం చేసుకోవడం, ఎవరికైనా విపత్తుల వల్ల నష్టం సంభవిస్తే ఆయా పథకాల ద్వారా ప్రభుత్వాలు అందించే నష్టపరిహారం గురించి సభలలో తెలియజేయాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, తడి,పొడి చెత్త నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగం నియంత్రణపై ప్రజల్లో అవగాహనను పెంపొందించాలని, వాల్టా, వన్యప్రాణి సంరక్షణ చట్టాల గురించి తెలియజేయాలని సూచించారు. రక్షిత మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, సానిటేషన్ వంటి వాటి కోసం ప్రభుత్వపరంగా తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరిస్తూ, వారి నుండి వచ్చే ఫిర్యాదులను సానుకూలంగా స్వీకరిస్తూ యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో ప్రజలు భాగస్వాములయ్యేలా చూడాలని, రహ్ వీర్ వంటి పథకాల గురించి వారికి విశదపర్చాలని అన్నారు. ఆపద్బంధు, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం వంటి వాటిని అర్హులైన వారి సద్వినియోగం చేసుకునేలా ఆయా పథకాల గురించి అర్ధమయ్యే రీతిలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ పథకం గురించి, రెండవ విడత ఇళ్ళ మంజూరీ ప్రక్రియ గురించి సభలలో వివరించాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ, గ్రామ, వార్డు సభల విజయవంతానికి అంకిత భావంతో కృషి చేయాలని హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు డీ.సీ.పీ శుభం నగ్రాలే, డీ.ఆర్.ఓ గీత, డీ.ఎఫ్.ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, జెడ్పీ సీ.ఈ.ఓ సాయగౌడ్, నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్, బోధన్ ఆర్డీఓలు రాజేంద్రకుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రం ఏర్పాటు



**మందమర్రి / మీడియా టుడే,జూన్ 3 2026:**
మందమర్రి పాత బస్టాండ్ ఫ్లైఓవర్ దగ్గర అఖిల భారత యాదవ మహాసభ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బండి సదానందం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని ఎండాకాలంలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బుధవారం నాడు మజ్జిగ పంపిణీ చేయడం మరొక రోజు పెరుగన్నం పెట్టడం పేద ప్రజల కోసం ఈ చలివేంద్రంలో ఏదో ఒకటి పెట్టడం జరుగుతుందని చలివేంద్ర నిర్వాహకులు బత్తుల తిరుపతి అన్నారు. ఆయన మాట్లాడుతూ కాకా వెంకటస్వామి, కలవతమ్మ జ్ఞాపకార్థం ఈ చలివేంద్రంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. మంత్రి వివేక్ వెంకటస్వామి ఆశీస్సులు ఎంపీ వంశీకృష్ణ ఆశీస్సులు ఆ భగవంతుని ఆశీస్సులు బండి సదానందం యాదవకు ఎల్లవేళలా ఉండాలని,కోరుకుంటున్నామన్నారు. వారి ఆశీస్సులతో ప్రజలకు మరింత సేవ చేయడానికి ముందుకు వస్తాడని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేకల రాజన్న నాగుల దుర్గయ్య కే సత్తయ్య వడ్ల రాజయ్య పలువురు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ని సన్మానించిన అంకాపూర్ సర్పంచ్



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 3 :**
అంకాపూర్ సర్పంచ్ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గం సభ్యులు ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేడ్ స్కూల్ అంకాపూర్ శివారులో 200 కోట్ల రూపాయలతో మంజూరు చేసిన ఎమ్మెల్యే కు శాలువతో సన్మానించారు. అంకాపూర్ గ్రామానికి అభివృద్ధి విషయంలో గ్రామ పాలకవర్గం పార్టీలకు అతీతంగా తొడ్పాటు అందిస్తామని గ్రామ సర్పంచ్ దేవేందర్ రెడ్డీ తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడతూ జన్మనిచ్చిన ఊరుకు ఏమిచ్చిన రుణం తీర్చుకోలేనిదని విస్తృతంగా అభివృద్ధి చేస్తూ అంకాపూర్ గ్రామాన్ని అభివృద్ధి లో మొదటి స్థానంలో ఉండేలా గ్రామ పాలకవర్గానికి పూర్తి స్థాయి మద్దతు ఇస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తుకారాం, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

# సొంతింటి కల సాకారం - నిరుపేదల ఆనందం

**సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ ఇండ్లు...**

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి...**



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: నాగారం జూన్ 03**
నిరుపేదలకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో సొంత ఇంటి కల నెరవేరిందని నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం నాగారం డివిజన్ పరిధిలోని శిల్పానగర్ లో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులతో కలిసి ఆయన గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఇండ్ల యజమానులతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ కలలుగన్న ఆశయాలను సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆయన గుర్తు చేశారు. ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబీకులకు సొంత ఇంటి కల నెరవేర్చడానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం శరవేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గృహప్రవేశం చేసిన కుటుంబ సభ్యులకు, నాయకులు శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ గృహప్రవేశ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, పంగ హరిబాబు, సుమిత్ర సురేష్, మాజీ సర్పంచ్ గూడూరు అశోక్ గౌడ్, మాజీ ఎంపీటీసీ లు పంగ ముత్యాలు, కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్, యువ నాయకులు కౌకుంట్ల జీవన్ రెడ్డి, వంగేటి పర్వత్ రెడ్డి, కౌకుట్ల శ్రీనివాస్ రెడ్డి, కందాడి శ్రీనివాస్ రెడ్డి, చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, భద్రు నాయక్ , పంగా సంతోష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాపకుల చిరకాల స్వప్నం సహకారం




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రేకనింగ్ ఆఫ్ సర్వీస్ జి ఓ నశీ.. 21 పట్ల తెలంగాణ కళాశాల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా సంఘం హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరిపింది. సందర్భంగా స్థానికఎస్ ఆర్ అండ్ బిజిఎన్నర్ ప్రభుత్వ కళాశాల నందు జిల్లాలోని అధ్యాపకులందరూ సంబరాలు నిర్వహించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యంగా జీవో విడుదలకు సహకరించిన ముఖ్యమంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కి, తెలంగాణ విద్యాశాఖ అధికారిణి యోగితారాణా, కాలేజీయేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ జీవోను సాధించుటలో అత్యంత కీలకమైన మరియు ముఖ్యపాత్ర పోషించిన టీజీసీటి ఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నంద్రు గోపి నాయకత్వాన్ని సమర్థిస్తూ వారు చేసిన కృషికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నంద్రు గోపి మాట్లాడుతూ అధ్యాపకుల చిరకాల స్వప్నమైన రేకనింగ్ సర్వీస్ జీవో సాధించడం పట్ల అసోసియేషన్ నిబద్ధతను గుర్తు చేశారు అధ్యాపకుల న్యాయమైన సమస్యల పరిష్కారంలో అసోసియేషన్ అధ్యాపకులకు అండగా ఉంటుందని తమపై నమ్మకం ఉంచిన సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు డాక్టర్ సురేందర్ రెడ్డి నాయకత్వాన్ని కళాశాల అధ్యాపకలు పూర్తి మద్దతును ప్రకటించారు, తమకు సహకరించిన ముఖ్యమంత్రిలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కళాశాల కమిషనర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ ఎన్ మాధవరావు, రాష్ట్ర బాధ్యులు డాక్టర్ వి శాంత కుమార్, జిల్లా బాధ్యులు డాక్టర్ కిరణ్ కుమార్, సూరంపల్లి రాంబాబు డాక్టర్ పి విజయకుమార్, డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్, డాక్టర్ బూరుగు శ్రీనివాస్, డాక్టర్ వెంకన్న, డాక్టర్ శ్రీనివాస్ కుమార్, డాక్టర్ శ్యామ్, డాక్టర్ కార్తీక్, డాక్టర్ జి వెంకయ్య, డాక్టర్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ కవిత, డాక్టర్ మాధవి డాక్టర్ బిందు శ్రీ , డాక్టర్ శ్యామల, డాక్టర్ శ్రీరామ్ రాకేష్ బి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రవేశాలు పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ అంకిత్ - బడిబాట కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలి**

**- ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రుల్లో అవగాహన పెంచాలి**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 03(మీడియా టుడే):**
ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రానా, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలస్ అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ విద్యాసంస్థల్లో అడ్మిషన్లు, బడిబాట కార్యక్రమం, మౌలిక సదుపాయాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్‌లు, ఐటీఐలు, ఇతర ఉన్నత విద్యాసంస్థల్లో అందుబాటులో ఉన్న సీట్లను పూర్తిస్థాయిలో భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు కొత్త కోర్సులను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, బడిబాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులను చైతన్యపరచాలని ఆదేశించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ విద్యా సదుపాయాల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు .అనంతరం ఐడీఓసీ క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లాలో ఎస్‌ఎస్‌సీ, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్, ఐటీఐలు, ఇతర వృత్తి విద్యా కోర్సుల్లో చేరేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, పరిశుభ్రత తదితర మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థలపై ప్రజల్లో నమ్మకం పెంచి అడ్మిషన్ల సంఖ్య గణనీయంగా పెరిగేలా క్షేత్రస్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

# డివిజన్ల అభివృద్ధికి నిధులు కేటాయించండి

**సీఎంసీ కమిషనర్ సృజన ను కోరిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 3 :**
అమీన్ పూర్ సర్కిల్, పటాన్ చెరు సర్కిల్ పరిధిలోని తొమ్మిది డివిజన్ల సమగ్ర అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయడంతో పాటు.. తెల్లాపూర్, అమీన్ పూర్ , బొల్లారం మున్సిపాలిటీలు జిహెచ్ఎంసిలో విలీనమయ్యే సమయంలో రూ.250 కోట్ల మిగులు నిధులను సైతం డివిజన్ల అభివృద్ధికి మంజూరు చేయాలని సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజనను పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. బుధవారం గచ్చిబౌలిలోని సిఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ సృజనతో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా మినీ స్టేడియాలు, చెరువులు, స్మశాన వాటికలు, మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయించాలని కోరారు. రెండు సర్కిళ్ల పరిధిలో శరవేగంగా నూతన కాలనీలు ఏర్పాటు అవుతున్నాయని.. ఇందుకు అనుగుణంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విధి దీపాల ఏర్పాటుకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కమిషనర్ సృజన.. త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా.. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ తో ఎమ్మెల్యే సమావేశమై పలు అంశాలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ శాఖల అధికారుల మధ్య సమన్వయం లోపిస్తుందని.. దీని మూలంగా అభివృద్ధి పనులు నెమ్మదిగా సాగుతున్నాయని తెలిపారు. నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ పరిష్కరించాలని సూచించారు. అమీన్ పూర్ డివిజన్ పరిధిలో




వరద నీటి సమస్య పరిష్కారానికి ఇటీవల క్షేత్రస్థాయిలో పర్యటించడం జరిగిందని.. కాలువల నిర్మాణానికి 10 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయబోతున్నట్లు జోనల్ కమిషనర్ అమిత్.. ఎమ్మెల్యే జిఎంఆర్ కు తెలిపారు. తెల్లాపూర్ డివిజన్ పరిధిలో గల రేడియం రోడ్డు లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు ఉర్జిత్ విల్లాస్ సమీపంలో వరద నీటి సమస్య పరిష్కారం కోసం ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. మినీ స్టేడియాల అభివృద్ధికి వెంటనే నిధులు కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్సీ శంకరయ్య, అమీన్ పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఈఈ సురేష్, డిఈ కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# కోటిమంది మహిళల కు 67 వేల కోట్ల వడ్డీలేని రుణాలు

**ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి - మహిళా స్వశక్తికి రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకం**

**మహిళా సాధికారత దిశగా చేయూత -మహిళలను స్వయంచాలకంగా నిలబడేలా చొరవ**

**ప్రతి సంక్షేమ పథకం మహిళల పేరు పైనే - మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట**


**పవన్ కల్యాణ్ మాటల్లో అహంకారం కనిపిస్తోంది**



**నిజామాబాదు జూన్3 (మీడియా టుడే ప్రతినిధి)**
మహిళలు స్వయంచాలకంగా ఎదిగేందుకు.. అండగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడమే కాకుండా కోటిమంది మహిళమనులను కోటీశ్వరులు చేయాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు వెళు న్నామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో మెప్మా సౌజన్యంతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా డివిజన్ నంబర్ 3 గూపన్ పల్లిలో బుధవారం ఏర్పాటు చేసిన ఉచిత చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేను నిర్వాహకులు, స్థానిక నాయలు సాదరంగా ఆహ్వానించారు. అనంతరం సంబంధిత అధికారులు మహిళా సంక్షేమార్థం తమ శాఖ ద్వార చేపడుతున్న కార్యక్రమాల ప్రగతి నివేదికను చదివి వినిపించారు. అనంతరం మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా చీరల పంపిణీ చేపట్టారు .ఈ మేరకు ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూ.. మహిళలు స్వతంత్రంగా తమ కాళ్ల పై తాము నిలబడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అందులో భాగంగానే వడ్డీలేని ఋణాలు, వ్యాపార నిమిత్తం స్త్రీనిధి ఋణాలు అందించడం జరుగుతుందన్నారు. మహిళామణులు స్వయంగా తయారుచేసిన వస్తువులకు మార్కెటింగ్ కల్పిస్తూ.. శిల్పారంలో ప్రత్యేకకంగా స్టాళ్లు కేటాయించడం జరిగిందన్నారు. ఇక గూపన్ పల్లి అభివృద్ధికి పార్టీలకి అతీతంగా తనవంతు కృషి ఎల్లపుడు ఉంటుందని తెలిపారు. తనకు కూడా ఇక్కడి నుండే ఓటుహక్కు ఉందని గుర్తుచేశారు. పవన్ కల్యాణ్ మాటల్లో అహంకారం కనిపిస్తోందిపవన్ కళ్యాణ్ ఇటీవల చేసిన వ్యాఖ్యల పై ఎమ్మెల్యే ఘాటుగా స్పందించారు. తెలంగాణ ఏమైనా పాకిస్తాన్ లో ఉందా అన్న పవన్ కళ్యాణ్ మాటల్లో అహంకారం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ప్రతి పౌరుడుకి దేశంలో ఎక్కడైనా తిరిగే స్వేచ్ఛ ఉందని .. పవన్ కళ్యాణ్ ఎక్కడ తిర్గినా.. ఎక్కడి నుండి పోటీ చేసిన తమకు అభ్యంతరం లేదన్నారు. కానీ తెలంగాణ పట్ల అనుచితంగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులు హైదరాబాద్ లోన్ నివసిస్తున్నారు.. అలాంటిది తెలంగాణపై మాట్లాడడం సబబు కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మాజీ ఐడీసీఎంఎస్ చైర్మన్ సాయరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవ్ రెడ్డి, ఉమ్మాజి నరేష్, హన్మండ్లు, తరుణ్, అంబర్ సింగ్, స్థానిక కార్పొరేటర్ ప్రసూన, మెప్మా డి ఎం సీ మాధురి లత, టీఎంసీ శోభారాణి, స్త్రీనిధి ఆర్ ఎమ్ రాందాస్,మేనేజర్ సుగుణ, కో అర్చన స్త్రీనిధి, మహిళా సమాఖ్య సంఘం సభ్యులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గడ్డపోతారం మున్సిపాలిటీకి నూతన కమిషనర్

**బాధ్యతలు స్వీకరించిన పి. తాన్య.. అభివృద్ధి, ప్రజాసేవలపై ప్రత్యేక దృష్టి**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, గడ్డ పోతారం /జూన్ 3**
గడ్డపోతారం పురపాలక సంఘానికి నూతన కమిషనర్‌గా నియమితులైన పి. తాన్య (గ్రేడ్-2) బుధవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పదవీ బాధ్యతలను చేపట్టగా, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ పి. తాన్య మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, మౌలిక వసతుల కల్పన, ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు పారదర్శక పాలనకు కట్టుబడి పనిచేస్తామని ఆమె స్పష్టం చేశారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సమన్వయంతో పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. నూతన కమిషనర్ బాధ్యతలు స్వీకరించడంతో మున్సిపల్ పరిపాలన మరింత వేగవంతమై ప్రజా సమస్యల పరిష్కారానికి ఊతం లభిస్తుందనే ఆశాభావాన్ని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖకు చెందిన పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కండి

**- 96.26 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్య సాధనకు సమిష్టిగా కృషి చేయాలి**

**- జీఎం దుర్గం రామచందర్.**



**మణుగూరు ,జూన్ 03( మీడియా టుడే):**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మణుగూరు ఏరియాలో సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ రన్ నిర్వహించి అమరవీరుల స్థూపం, కొమరం భీమ్, చాకలి ఐలమ్మ విగ్రహాల వద్ద ఘన నివాళులు అర్పించారు. జీఎం కార్యాలయంలో జరిగిన ప్రధాన కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులు, సేవా సభ్యులు, సింగరేణి పాఠశాల విద్యార్థులను సన్మానించి బహుమతులు అందజేశారు. విధి నిర్వహణలో విశిష్ట ప్రతిభ కనబరిచిన వారికి గుర్తింపుగా ఈ సత్కార కార్యక్రమం నిర్వహించారు.

**తెలంగాణ అభివృద్ధికి సింగరేణి వెన్నెముక.**

ఈ సందర్భంగా మాట్లాడిన జీఎం దుర్గం రామచందర్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తోందన్నారు. రాష్ట్రానికి ఆదాయం సమకూర్చడంలోనే కాకుండా విద్యుత్ ఉత్పత్తి, పర్యావరణ పరిరక్షణ, రక్షణ రంగాల్లో కూడా సంస్థ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతోందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారం, సీఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాశ్ జ్యోతి ఐఏఎస్ నాయకత్వంలో సంస్థ మరింత పురోగమిస్తోందన్నారు .2025-26 ఆర్థిక సంవత్సరంలో మణుగూరు ఏరియా 114.90 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించిందని జీఎం తెలిపారు. అలాగే 134.71 లక్షల టన్నుల బొగ్గు రవాణా, 342.7 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగింపు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ విజయాలు అధికారులు, కార్మికులు, ఉద్యోగుల సమిష్టి కృషి ఫలితమని అభినందించారు.ఉద్యోగుల సంక్షేమం కోసం సంస్థ అనేక పథకాలను అమలు చేస్తోందని జీఎం పేర్కొన్నారు. కారుణ్య నియామకాలు, వైద్య సదుపాయాలు, విద్యా సహాయం, గృహ నిర్మాణ పథకాలు, రిటైర్మెంట్ ప్రయోజనాల అమలులో సింగరేణి దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోందన్నారు. మణుగూరు ఏరియాలో కూడా వందలాది మంది డిపెండెంట్లకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు వివరించారు. కాలనీలు, గని ప్రాంతాలు, పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జీఎం తెలిపారు. పర్యావరణ పరిరక్షణను సంస్థ సామాజిక బాధ్యతగా భావిస్తూ పచ్చదనం పెంపుకు కట్టుబడి ఉందన్నారు.

**96.26 లక్షల టన్నుల లక్ష్యంపై ఫోకస్..**

2026-27 ఆర్థిక సంవత్సరానికి మణుగూరు ఏరియాకు నిర్దేశించిన 96.26 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించేందుకు అధికారులు, కార్మికులు, ఉద్యోగులు సమిష్టిగా కృషి చేయాలని జీఎం పిలుపునిచ్చారు. నాణ్యత, రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. బంగారు తెలంగాణ నిర్మాణంలో ప్రతి సింగరేణి ఉద్యోగి భాగస్వామి కావాలని ఆకాంక్షించారు.బొర్పట్లలో రూ.1,000 కోట్ల భారీ పెట్టుబడితో థెరానైమ్ బయోలాజిక్స్ ప్లాంట్ ప్రారంభంతెలంగాణ ఫార్మా రంగానికి మరో మైలురాయి.. 1,500 మందికి ఉద్యోగావకాశాలుప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు.. హాజరైన మంత్రి దామోదర్ రాజనర్సింహ, నిర్మలా జగ్గారెడ్డి, అరబిందో చైర్మన్ నిత్యానంద రెడ్డిసంగారెడ్డి జిల్లా మీడియా టుడే బ్యూరో, హత్నూర, జూన్ 3: తెలంగాణను ప్రపంచ స్థాయి లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ, ఫార్మా తయారీ కేంద్రంగా తీర్చిదిద్దాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం బొర్పట్ల గ్రామంలో మరో భారీ పారిశ్రామిక ప్రాజెక్టు ఆవిష్కృతమైంది. ప్రముఖ ఔషధ సంస్థ అరబిందో ఫార్మాకు చెందిన అనుబంధ సంస్థ థెరానైమ్ బయోలాజిక్స్ రూ.1,000 కోట్ల భారీ పెట్టుబడితో నిర్మించిన అత్యాధునిక బయోలాజికల్ ఔషధాల తయారీ కేంద్రాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బుధవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, అరబిందో ఫార్మా చైర్మన్ నిత్యానంద రెడ్డి, కంపెనీ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధికి మరో బలమైన అడుగు**

తెలంగాణ ఏర్పడిన తర్వాత పరిశ్రమలకు అనుకూల విధానాలతో దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా గుర్తింపు పొందింది. ముఖ్యంగా ఫార్మా, బయోటెక్నాలజీ, మెడికల్ డివైసెస్ రంగాల్లో తెలంగాణ పెట్టుబడిదారుల తొలి ఎంపికగా మారింది. ఇప్పటికే హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకుని ప్రపంచ ప్రఖ్యాత ఔషధ సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తుండగా, ఇప్పుడు జిల్లాల వైపు కూడా భారీ పెట్టుబడులు విస్తరిస్తున్నాయి.బొర్పట్లలో ప్రారంభమైన థెరానైమ్ బయోలాజిక్స్ ప్లాంట్ ఈ దిశగా కీలకమైన ముందడుగుగా భావిస్తున్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన ఈ యూనిట్ ద్వారా అధునాతన బయోలాజికల్ ఔషధాల తయారీ జరగనుంది.

**క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించే ఔషధాల తయారీ**

ఈ ప్లాంట్‌లో ప్రధానంగా క్యాన్సర్, ఆటో ఇమ్యూన్ వ్యాధులు, అరుదైన వ్యాధులు మరియు ఇతర ప్రాణాంతక ఆరోగ్య సమస్యల చికిత్సలో ఉపయోగించే బయోలాజికల్ ఔషధాలను ఉత్పత్తి చేయనున్నారు.సాంప్రదాయ రసాయన ఆధారిత మందులతో పోలిస్తే బయోలాజిక్స్ ఔషధాలు అత్యాధునిక వైద్య చికిత్సలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా వీటి డిమాండ్ వేగంగా పెరుగుతోంది. అలాంటి మందుల తయారీ తెలంగాణలో జరగడం రాష్ట్రానికి గర్వకారణమని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి.

**1,500 మందికి పైగా ఉద్యోగాలు**

ఈ ప్లాంట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 1,500 మందికి పైగా యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. స్థానిక ప్రాంత యువతకు ప్రాధాన్యత ఇస్తూ శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కంపెనీ ముందుకు రావడం అభినందనీయమన్నారు. సంగారెడ్డి జిల్లా ఇప్పటికే పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఈ కొత్త యూనిట్ మరిన్ని అనుబంధ పరిశ్రమలకు దారితీయనుం దని అధికారులు భావిస్తున్నారు.

**అమెరికా సహా ప్రపంచ దేశాలకు ఎగుమతులు**

బొర్పట్లలో తయారయ్యే ఔషధాలు కేవలం దేశీయ అవసరాలకే కాకుండా అమెరికా, యూరప్, ఆసియా దేశాలు సహా పలు అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి కానున్నాయి. ప్రపంచ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఈ ప్లాంట్‌ను నిర్మించినట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు.
"మేడ్ ఇన్ తెలంగాణ" పేరుతో ప్రపంచ మార్కెట్లో మరింత గుర్తింపు సాధించేందుకు ఈ యూనిట్ దోహదపడుతుందని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

**ఎంఎస్‌డీతో ఒప్పందం**

ప్రపంచ ఫార్మా రంగంలో అగ్రగామి సంస్థల్లో ఒకటైన ఎంఎస్‌డీ (మెర్క్ షార్ప్ అండ్ డోహ్మ్) సింగపూర్ విభాగంతో కుదుర్చుకున్న మాస్టర్ సర్వీస్ అగ్రిమెంట్ (ఎంఎస్ఏ)లో భాగంగా థెరానైమ్ బయోలాజిక్స్ ఈ తయారీ కేంద్రాన్ని నిర్మించింది.ఈ ఒప్పందం ద్వారా ప్రపంచ స్థాయి బయో-మాన్యుఫ్యాక్చరింగ్ సేవలను అందించే కేంద్రంగా బొర్పట్ల యూనిట్ అభివృద్ధి చెందనుంది. ఇది తెలంగాణ పరిశ్రమల సామర్థ్యానికి అంతర్జాతీయ గుర్తింపుగా నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.అత్యాధునిక సాంకేతిక సదుపాయాలుఈ ప్లాంట్‌లో ఏర్పాటు చేసిన మమ్మాలియన్ సెల్ కల్చర్ బయోరియాక్టర్లు, ఐసోలేటర్ ఆధారిత ఫిల్లింగ్ లైన్లు, నాణ్యత నియంత్రణ వ్యవస్థలు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయి.ఏడాదికి సుమారు 2.5 కోట్ల నుంచి 3 కోట్ల వయల్స్ ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని ఈ యూనిట్ కలిగి ఉంది. అత్యున్నత భద్రతా ప్రమాణాలతో పాటు ఆటోమేటెడ్ తయారీ ప్రక్రియలను ఇందులో అమలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమలకు సంపూర్ణ సహకారం అందిస్తోందని తెలిపారు. పెట్టుబడిదారులకు అనుమతులు, భూమి కేటాయింపు, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం వేగంగా స్పందిస్తోందన్నారు.ప్రపంచ స్థాయి ఫార్మా, బయోటెక్ సంస్థలు తెలంగాణ వైపు ఆకర్షితులవుతున్నాయని, రాబోయే రోజుల్లో మరిన్ని భారీ పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

**సంగారెడ్డి జిల్లాకు ప్రత్యేక గుర్తింపు**

పటాన్‌చెరు, గడ్డ పోతారం ఐడియా బొల్లారం, కాజీపల్లి , సంగారెడ్డి, కొండాపూర్, హత్నూర ప్రాంతాలు ఇప్పటికే పరిశ్రమల కేంద్రాలుగా అభివృద్ధి చెందుతున్నాయి. తాజాగా బొర్పట్లలో ప్రారంభమైన ఈ భారీ బయోలాజిక్స్ ప్లాంట్‌తో సంగారెడ్డి జిల్లా దేశ ఫార్మా పరిశ్రమలో మరింత ప్రాధాన్యత సంతరించుకోనుంది.ఉపాధి, ఆర్థికాభివృద్ధి, ఎగుమతులు, సాంకేతిక పరిజ్ఞానం పరంగా ఈ ప్రాజెక్టు జిల్లాకు ఎంతో మేలు చేయనుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.హైలైట్స్ రూ.1,000 కోట్ల పెట్టుబడి హత్నూర మండలం బొర్పట్లలో ఏర్పాటు 1,500 మందికి పైగా ఉద్యోగాలు. క్యాన్సర్ సహా ప్రాణాంతక వ్యాధుల ఔషధాల తయారీ అమెరికా సహా పలు దేశాలకు ఎగుమతులు ఏడాదికి 2.5--3 కోట్ల వయల్స్ ఉత్పత్తి సామర్థ్యంతెలంగాణ ఫార్మా రంగానికి మరో మైలురాయిబొర్పట్లలో ప్రారంభమైన థెరానైమ్ బయోలాజిక్స్ ప్లాంట్ తెలంగాణ పారిశ్రామిక ప్రగతికి ప్రతీకగా నిలవడమే కాకుండా, సంగారెడ్డి జిల్లా అభివృద్ధి చరిత్రలో ఒక ముఖ్య ఘట్టంగా నిలిచిపోనుంది.

**పరిశ్రమలతోనే అభివృద్ధి సాధ్యం: నిర్మలా జగ్గారెడ్డి**

బొర్పట్లలో రూ.1,000 కోట్లతో ఏర్పాటు చేసిన థెరానైమ్ బయోలాజిక్స్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందుకు అనుగుణంగా పెట్టుబడిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, అనుమతులను వేగంగా అందిస్తోందన్నారు. ఫలితంగానే దేశ విదేశాలకు చెందిన ప్రముఖ సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని పేర్కొన్నారు.సంగారెడ్డి జిల్లా పారిశ్రామిక అభివృద్ధిలో ముందంజలో ఉందని, బొర్పట్లలో ప్రారంభమైన ఈ బయోలాజిక్స్ ప్లాంట్ జిల్లా అభివృద్ధికి కొత్త ఊపునిస్తుందన్నారు. రూ.1,000 కోట్ల పెట్టుబడితో ఏర్పాటైన ఈ పరిశ్రమ ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు అనుబంధ రంగాలు కూడా అభివృద్ధి చెందుతాయని తెలిపారు.క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల చికిత్సకు ఉపయోగపడే బయోలాజికల్ ఔషధాలు ఇక్కడ తయారుకావడం విశేషమన్నారు. తెలంగాణలో తయారయ్యే ఔషధాలు ప్రపంచ దేశాలకు ఎగుమతి కావడం రాష్ట్రానికి గర్వకారణమని చెప్పారు. ఉపాధి కల్పనతో పాటు ఆర్థికాభివృద్ధికి దోహదపడే పరిశ్రమలను మరింత ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని నిర్మలా జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# సామాజిక కార్యకర్త ముసుగులో అసత్య ప్రచారం మానుకోవాలి

**కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు**



**కోదాడ జూన్ 03 (మీడియా టుడే)-:**
సోషల్ మీడియా వేదికగా సామాజిక కార్యకర్త ముసుగులో కోదాడ అభివృద్ధిపై అసత్య ప్రచారం చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులు రావెల కృష్ణారావు హెచ్చరించారు.. మంగళవారం వారు మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా సామాజిక కార్యకర్త పేరుతో అసత్య ప్రచారం నిర్వహించడం హేయమైన చర్యని అన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దంపతులు కోదాడ నియోజకవర్గంలో వేలాది కోట్ల రూపాయలతో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ వైద్యశాల, కోర్టు భవనం మున్సిపల్ కార్యాలయము, ఇరిగేషన్ కార్యాలయము, బాలాజీ నగర్ లో కేంద్రీయ విద్యాలయం చిలుకూరు మండల పరిధిలో ఇంటికి రేటెడ్ స్కూల్ వ్యవసాయ అవసరాల నిమిత్తం చెక్ డ్యాములు నియోజకవర్గ పరిధిలో డబుల్ రోడ్ల నిర్మాణం మున్సిపల్ పరిధిలో డ్రైనేజీలు సిసి రోడ్లు ఇలా వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి జరుగుతుంది. ఈ అభివృద్ధి మీకు కనపడక పోగా... కోదాడ మున్సిపాలిటీ పై అసత్య ప్రచారం చేయడం.. మానుకోవాలని హెచ్చరించారు. 50 సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధి ఇప్పుడు జరుగుతుందని అన్నారు. సోషల్ వర్కర్ ముసుగులో అసత్య ప్రచార నిర్వహిస్తే , పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయమే లేదు

**కార్యకర్తల ముఖాలు కూడా నీకు తెలియవు పెద్ద నాయకత్వం మాత్రం కవాలా**

**ఇల్లంతకుంట కాంగ్రెస్ అధ్యక్షుడిపై బద్దం ఎల్లారెడ్డి తీవ్ర విమర్శలు**



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్**
**మీడియా టుడే , జూన్ 03**

మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయమే లేదు.... కార్యకర్తల ముఖాలు కూడ నీకు తెలియవు పెద్ద నాయకత్వం మాత్రం కవాల...? ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి పై బద్దం ఎల్లారెడ్డి తీవ్ర విమర్శలు చేశాడు "పోరాటాలు మాకు... పదవులు మీకా..?" "మీ ముగ్గురు పార్టీలో ఉంటే సరిపోతుందా..?"అని మండి పడ్డాడు మిమ్ములను చూసి"ప్రతిపక్ష నాయకులే నవ్వుకుంటున్నారు... ఇంకా అవమానంగా అనిపించడం లేదా..?" అసలు మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఉందా..? కిరాయి కట్టాల్సి వస్తుందని తీసుకోలేదా..? "ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి తీరుపై నాయకుడు బద్దం ఎల్లారెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మండలంలో పార్టీని బలోపేతం చేయడం, కార్యకర్తలను కలుపుకొని వెళ్లడం మానేసి కేవలం పదవుల రాజకీయాలకే పరిమితమయ్యారని ఆరోపించారు. మండల అధ్యక్షుడిగా కొనసాగుతున్న వ్యక్తికి గ్రామ స్థాయిలో పార్టీ పరిస్థితి కూడా తెలియదని విమర్శించారు. "అసలు నీకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు ఎవరో తెలుసా..? గ్రామాల్లో పార్టీ జెండా మోసే కార్యకర్తల పేర్లు అయినా తెలుసా..?" అంటూ ప్రశ్నించారు.మీ ముగ్గురు పార్టీలో ఉంటే సరిపోతుందా..? గ్రామాల్లో పార్టీ కోసం పగలు రాత్రి కష్టపడే కార్యకర్తలు మీకు కనిపించడం లేదా..? ఎన్నికల సమయంలో గుర్తొచ్చే కార్యకర్తలు, ఇప్పుడు ఎందుకు గుర్తుకు రావడం లేదు..? అంటూ నిలదీశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున కూడా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించకపోవడం కాంగ్రెస్ నాయకత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. అధికారంలో ఉండి కూడా ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించకపోవడం వల్ల ప్రతిపక్ష పార్టీల నాయకులే కాంగ్రెస్ పరిస్థితిని చూసి ఎద్దేవా చేస్తున్నారని పేర్కొన్నారు."పోరాటాలు మేము చేస్తాం... ప్రజల్లో మేము తిరుగుతాం... కేసులు మాపై పడతాయి... కానీ పదవులు మాత్రం మీరు అనుభవిస్తారా..?" అంటూ ఘాటుగా ప్రశ్నించారు. గత సంవత్సరం తెలంగాణ అవతరణ దినోత్సవం గుర్తుకు వచ్చిన నాయకత్వానికి ఈసారి ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించిన ఎల్లారెడ్డి, ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే జయంతులు, వర్ధంతులు కూడా పట్టించుకోని నాయకత్వం పార్టీకి ఏం ఉపయోగమని విమర్శించారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ కోసం జీవితాన్ని అంకితం చేసిన నాయకుల జయంతులు, వర్ధంతులు నిర్వహించే ఆలోచన కూడా లేదని, ప్రస్తుతం మంత్రులుగా ఉన్న కాంగ్రెస్ నాయకుల జన్మదిన వేడుకలు నిర్వహించే చొరవ కూడా కనిపించడం లేదని అన్నారు.అసలు మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఉందా..? మండల గ్రామాల ప్రజలు చూస్తున్నారు కార్యకర్తలు వచ్చి కూర్చొని మాట్లాడుకునే స్థలం అయినా ఏర్పాటు చేశారా..? కిరాయి కట్టాల్సి వస్తుందని పార్టీ కార్యాలయం కూడా తీసుకోలేదా..?" అంటూ ఎద్దేవా చేశారు. కార్యకర్తలతో సంబంధం లేకుండా, పార్టీ కార్యక్రమాలపై ఆసక్తి లేకుండా, కేవలం పదవుల చుట్టూ తిరిగే నాయకత్వం వల్లే కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయిలో బలహీనపడుతోందని బద్దం ఎల్లారెడ్డి ఆరోపించారు. "కార్యకర్తలే పార్టీకి వెన్నెముక. వారిని గౌరవించని నాయకత్వానికి ప్రజలే తగిన సమాధానం చెబుతారు" అని హెచ్చరించారు

# సీనియర్ జర్నలిస్టు జూలూరు పుండరీ చారికి ఘన సన్మానం



**హైదరాబాద్ జూన్ 03( మీడియా టుడే):**
సీనియర్ జర్నలిస్టు జూలూరు పుండరీచారికి విశ్వకర్మ లెజెండరీ అవార్డు అందుకున్న సందర్భంగా అదేవిధంగా వారి కూతురు జూలూరు కావ్య శ్రీ దోస్తు ఫస్ట్ ప్లేస్ లో కోటి ఉమెన్స్ కళాశాలలో( చాకలి ఐలమ్మ మెమోరియల్ యూనివర్సిటీ) లో దీూజ(మీూ) సీటు వచ్చిన సందర్భంగా బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేష్ జూలూరు పుండరీ చారిని, జూలూరు కావ్య శ్రీ ని శాలువాతో సత్కరించారి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ మహిళా ఉద్యమ నాయకురాలు సరస్వతి, మా మేనకోడలు పోలోజు వకులేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ




**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 3 :**
ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి ఆరోగ్య ఉపకేంద్రాన్ని, బస్తీదవాఖానని బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు పట్టికను, మందుల నిల్వ రిజిస్టర్ ను, ఓపి రిజిస్టర్ ను, తనిఖీ చేశారు. సిబ్బందికి సమయపాలన పాటించాలని సూచించారు. వచ్చేది వర్షాకాలం కావున సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. బుధవారం జరుగుతున్న చిన్న పిల్లల టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నే డెలివరీలు అయ్యేలాగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా. ప్రీతి పావని బస్తి దవాఖాన వైద్యాధికారి, స్టాఫ్ నర్స్, ఆరోగ్య కార్యకర్త, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బొర్పట్లలో రూ.1,000 కోట్ల భారీ పెట్టుబడితో
# థెరానైమ్ బయోలాజిక్స్ ప్లాంట్ ప్రారంభం

**తెలంగాణ ఫార్మా రంగానికి మరో మైలురాయి.. 1,500 మందికి ఉద్యోగావకాశాలు**

**ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు.. హాజరైన మంత్రి దామోదర్ రాజనర్సింహ, నిర్మలా జగ్గారెడ్డి, అరబిందో చైర్మన్ నిత్యానంద రెడ్డి**




**సంగారెడ్డి జిల్లా మీడియా టుడే బ్యూరో, హత్నూర, జూన్ 3**
తెలంగాణను ప్రపంచ స్థాయి లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ, ఫార్మా తయారీ కేంద్రంగా తీర్చిదిద్దాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం బొర్పట్ల గ్రామంలో మరో భారీ పారిశ్రామిక ప్రాజెక్టు ఆవిష్కృతమైంది. ప్రముఖ ఔషధ సంస్థ అరబిందో ఫార్మాకు చెందిన అనుబంధ సంస్థ థెరానైమ్ బయోలాజిక్స్ రూ.1,000 కోట్ల భారీ పెట్టుబడితో నిర్మించిన అత్యాధునిక బయోలాజికల్ ఔషధాల తయారీ కేంద్రాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, అరబిందో ఫార్మా చైర్మన్ నిత్యానంద రెడ్డి, కంపెనీ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, వివిధ శాఖలఅధికారులు పాల్గొన్నారు.

**తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధికి మరో బలమైన అడుగు**
తెలంగాణ ఏర్పడిన తర్వాత పరిశ్రమలకు అనుకూల విధానాలతో దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా గుర్తింపు పొందింది. ముఖ్యంగా ఫార్మా, బయోటెక్నాలజీ, మెడికల్ డివైసెస్ రంగాల్లో తెలంగాణ పెట్టుబడిదారుల తొలి ఎంపికగా మారింది. ఇప్పటికే హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకుని ప్రపంచ ప్రఖ్యాత ఔషధ సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తుండగా, ఇప్పుడు జిల్లాల వైపు కూడా భారీ పెట్టుబడులు విస్తరిస్తున్నాయి. బొర్పట్లలో ప్రారంభమైన థెరానైమ్ బయోలాజిక్స్ ప్లాంట్ ఈ దిశగా కీలకమైన ముందడుగుగా భావిస్తున్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన ఈ యూనిట్ ద్వారా అధునాతన బయోలాజికల్ ఔషధాల తయారీ జరగనుంది.

**క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించే ఔషధాల తయారీ**
ఈ ప్లాంట్‌లో ప్రధానంగా క్యాన్సర్, ఆటో ఇమ్యూన్ వ్యాధులు, అరుదైన వ్యాధులు మరియు ఇతర ప్రాణాంతక ఆరోగ్య సమస్యల చికిత్సలో ఉపయోగించే బయోలాజికల్ ఔషధాలను ఉత్పత్తి చేయనున్నారు. సాంప్రదాయ రసాయన ఆధారిత మందులతో పోలిస్తే బయోలాజిక్స్ ఔషధాలు అత్యాధునిక వైద్య చికిత్సలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా వీటి డిమాండ్ వేగంగా పెరుగుతోంది. అలాంటి మందుల తయారీ తెలంగాణలో జరగడం రాష్ట్రానికి గర్వకారణమని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి.

**1,500 మందికి పైగా ఉద్యోగాలు**
ఈ ప్లాంట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 1,500 మందికి పైగా యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. స్థానిక ప్రాంత యువతకు ప్రాధాన్యత ఇస్తూ శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కంపెనీ ముందుకు రావడం అభినందనీయమన్నారు. సంగారెడ్డి జిల్లా ఇప్పటికే పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఈ కొత్త యూనిట్ మరిన్ని అనుబంధ పరిశ్రమలకు దారితీయనుందని అధికారులు భావిస్తున్నారు.

**అమెరికా సహా ప్రపంచ దేశాలకు ఎగుమతులు**
బొర్పట్లలో తయారయ్యే ఔషధాలు కేవలం దేశీయ అవసరాలకే కాకుండా అమెరికా, యూరప్, ఆసియా దేశాలు సహా పలు అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి కానున్నాయి. ప్రపంచ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఈ ప్లాంట్‌ను నిర్మించినట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. "మేడ్ ఇన్ తెలంగాణ" పేరుతో ప్రపంచ మార్కెట్లో మరింత గుర్తింపు సాధించేందుకు ఈ యూనిట్ దోహదపడుతుందని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

**ఎంఎస్‌డీతో ఒప్పందం**
ప్రపంచ ఫార్మా రంగంలో అగ్రగామి సంస్థల్లో ఒకటైన ఎంఎస్‌డీ (మెర్క్ షార్ప్ అండ్ డోహ్మ్) సింగపూర్ విభాగంతో కుదుర్చుకున్న మాస్టర్ సర్వీస్ అగ్రిమెంట్ (ఎంఎస్ఏ)లో భాగంగా థెరానైమ్ బయోలాజిక్స్ ఈ తయారీ కేంద్రాన్ని నిర్మించింది. ఈ ఒప్పందం ద్వారా ప్రపంచ స్థాయి బయో-మాన్యుఫ్యాక్చరింగ్ సేవలను అందించే కేంద్రంగా బొర్పట్ల యూనిట్ అభివృద్ధి చెందనుంది. ఇది తెలంగాణ పరిశ్రమల సామర్థ్యానికి అంతర్జాతీయ గుర్తింపుగా నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అత్యాధునిక సాంకేతిక సదుపాయాలుఈ ప్లాంట్‌లో ఏర్పాటు చేసిన మమ్మాలియన్ సెల్ కల్చర్ బయోరియాక్టర్లు, ఐసోలేటర్ ఆధారిత ఫిల్లింగ్ లైన్లు, నాణ్యత నియంత్రణ వ్యవస్థలు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయి. ఏడాదికి సుమారు 2.5 కోట్ల నుంచి 3 కోట్ల వయల్స్ ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని ఈ యూనిట్ కలిగి ఉంది. అత్యున్నత భద్రతా ప్రమాణాలతో పాటు ఆటోమేటెడ్ తయారీ ప్రక్రియలను ఇందులో అమలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమలకు సంపూర్ణ సహకారం అందిస్తోందని తెలిపారు. పెట్టుబడిదారులకు అనుమతులు, భూమి కేటాయింపు, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం వేగంగా స్పందిస్తోందన్నారు .ప్రపంచ స్థాయి ఫార్మా, బయోటెక్ సంస్థలు తెలంగాణ వైపు ఆకర్షితులవుతున్నాయని, రాబోయే రోజుల్లో మరిన్ని భారీ పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

**సంగారెడ్డి జిల్లాకు ప్రత్యేక గుర్తింపు**
పటాన్‌చెరు, గడ్డ పోతారం ఐడియా బొల్లారం, కాజీపల్లి , సంగారెడ్డి, కొండాపూర్, హత్నూర ప్రాంతాలు ఇప్పటికే పరిశ్రమల కేంద్రాలుగా అభివృద్ధి చెందుతున్నాయి. తాజాగా బొర్పట్లలో ప్రారంభమైన ఈ భారీ బయోలాజిక్స్ ప్లాంట్‌తో సంగారెడ్డి జిల్లా దేశ ఫార్మా పరిశ్రమలో మరింత ప్రాధాన్యత సంతరించుకోనుంది. ఉపాధి, ఆర్థికాభివృద్ధి, ఎగుమతులు, సాంకేతిక పరిజ్ఞానం పరంగా ఈ ప్రాజెక్టు జిల్లాకు ఎంతో మేలు చేయనుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. హైలైట్స్ రూ.1,000 కోట్ల పెట్టుబడి హత్నూర మండలం బొర్పట్లలో ఏర్పాటు 1,500 మందికి పైగా ఉద్యోగాలు. క్యాన్సర్ సహా ప్రాణాంతక వ్యాధుల ఔషధాల తయారీ అమెరికా సహా పలు దేశాలకు ఎగుమతులు ఏడాదికి 2.5--3 కోట్ల వయల్స్ ఉత్పత్తి సామర్థ్యంతెలంగాణ ఫార్మా రంగానికి మరో మైలురాయిబొర్పట్లలో ప్రారంభమైన థెరానైమ్ బయోలాజిక్స్ ప్లాంట్ తెలంగాణ పారిశ్రామిక ప్రగతికి ప్రతీకగా నిలవడమే కాకుండా, సంగారెడ్డి జిల్లా అభివృద్ధి చరిత్రలో ఒక ముఖ్య ఘట్టంగా నిలిచిపోనుంది.

**పరిశ్రమలతోనే అభివృద్ధి సాధ్యం: నిర్మలా జగ్గారెడ్డి**
బొర్పట్లలో రూ.1,000 కోట్లతో ఏర్పాటు చేసిన థెరానైమ్ బయోలాజిక్స్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందుకు అనుగుణంగా పెట్టుబడిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, అనుమతులను వేగంగా అందిస్తోందన్నారు. ఫలితంగానే దేశ విదేశాలకు చెందిన ప్రముఖ సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా పారిశ్రామిక అభివృద్ధిలో ముందంజలో ఉందని, బొర్పట్లలో ప్రారంభమైన ఈ బయోలాజిక్స్ ప్లాంట్ జిల్లా అభివృద్ధికి కొత్త ఊపునిస్తుందన్నారు. రూ.1,000 కోట్ల పెట్టుబడితో ఏర్పాటైన ఈ పరిశ్రమ ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు అనుబంధ రంగాలు కూడా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల చికిత్సకు ఉపయోగపడే బయోలాజికల్ ఔషధాలు ఇక్కడ తయారుకావడం విశేషమన్నారు. తెలంగాణలో తయారయ్యే ఔషధాలు ప్రపంచ దేశాలకు ఎగుమతి కావడం రాష్ట్రానికి గర్వకారణమని చెప్పారు. ఉపాధి కల్పనతో పాటు ఆర్థికాభివృద్ధికి దోహదపడే పరిశ్రమలను మరింత ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని నిర్మలా జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## సైబర్ జాగృత్ దివస్" కార్యక్రమంలో భాగంగా చెర్యాల్ గ్రామంలోని ఎక్సెల్ ప్లాంట్ యూనిట్-4 ఉద్యోగులు సిబ్బందికి సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**బిజినెస్ ఇన్వెస్ట్‌మెంట్, లోన్ యాప్, ప్రకటనల పేర్లతో జరుగుతున్న మోసాల గురించి అవగాహన**

**సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాహన ఒక్కటే మార్గం.. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్**




సంగారెడ్డి జిల్లా మీడియా టుడే బ్యూరో, జూన్ 3. సైబర్ నేరాల నుండి ప్రజలకు విముక్తి కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఏర్పాటు చేసిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా సైబర్ జాగ్రుకత దివాస్ పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలియజేశారు. జూన్ నెల మొదటి బుధ వారాన్ని దృష్టిలో ఉంచుకొని సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా సైబర్ జాగ్రుకత దివాస్ పేరుతో ఆన్లైన్ మోసాల గురించి అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎన్.వేణుగోపాల్ రెడ్డి, ఆధ్వర్యంలో సంగారెడ్డి మండలం, చర్యాల్ గ్రామంలోని ఎక్సెల్ ప్లాంట్ యూనిట్-4 ఉద్యోగులు మరియు సిబ్బందికి సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా సైబర్ నేరగాళ్ళు ప్రస్తుతం ఉపయోగిస్తున్న వివిధ రకాల మోసపూరిత పద్ధతుల గురించి వివరించి, సైబర్ నేరాల,ారీన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. 1బిజినెస్ ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు- - అధిక లాభాల పేరుతో పెట్టుబడులు వస్తాయని మోసపూరిత మాటలు చెప్పి మొదట డబ్బులు వస్తున్నట్లు చూపించి, సైబర్ నేరాలకు పాల్పడతారని అన్నారు. 2. అడ్వర్టైజ్‌మెంట్ ఫ్రాడ్ -- నకిలీ కస్టమర్ కేర్ నంబర్లు, ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసిన వస్తువులు అందకపోవడం వంటి మోసాలు. 3.ఇంపర్సనేషన్ / కొరియర్ ఫ్రాడ్ -- కొరియర్ కంపెనీ ప్రతినిధులమని లేదా ఇతర అధికారులమని చెప్పి మోసం చేసే పద్ధతులు. 4.లోన్ యాప్ ఫ్రాడ్ అక్రమ రుణ యాప్‌ల ద్వారా ప్రజలను మోసం చేయడం, వేధించడం. 5. ఓఎల్ఎక్స్ (రూాశ) ఫ్రాడ్ -- వస్తువుల కొనుగోలు, అమ్మకాల పేరుతో జరిగే ఆన్‌లైన్ మోసాలు. గుర్తు తెలియని వ్యక్తులు, అనుమానాస్పద ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు మరియు పెట్టుబడి ఆఫర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత మరియు బ్యాంకు వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైనట్లు తెలిసిన వెంటనే 1930 హెల్ప్‌లైన్ కు కాల్ చేయాలని లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి4సి డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, ఇన్స్పెక్టర్ రవి, ఇంద్రకరణ్ ఎస్ఐ విజయ్, సైబర్ సెల్ సిబ్బంది, ఎక్సెల్ ప్లాంట్ యూనిట్-4 యాజమాన్యం, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకట సాయి నగర్ కాలనీ లో పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్ల మంజూరుకు ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన అధ్యక్షులు విజయేందర్ రెడ్డి

**ఉప్పల్ జూన్ 03(మీడియా టుడే):**




వెంకట సాయి నగర్ కాలనీలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను తక్షణమే మంజూరు చేయాలని కోరుతూ కాలనీ అధ్యక్షుడు ఏ. విజయేందర్ రెడ్డి కాలనీ గౌరవ సభ్యులు, టీం సభ్యులు కలిసి ఎమ్మెల్సీ ఏ.వి.ఎన్. రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాలనీలో సరైన రోడ్లు లేకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో రహదారులు పూర్తిగా బురదమయంగా మారి ప్రజలు రాకపోకలు సాగించడంలో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వృద్ధులు, మహిళలు, చిన్నారులు జారి పడే ప్రమాదం కూడా అధికంగా ఉందని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. కాలనీలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల కు అవసరమైన నిధులు మంజూరు చేసి పనులను త్వరితగతిన చేపట్టేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్సీ ఏ.వి.ఎన్. రెడ్డి సమస్యను సానుకూలంగా పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్‌తో పాటు సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సీసీ రోడ్ల మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీ గౌరవ సభ్యులు రమేష్ గౌడ్, రవికుమార్, సంజీవ్, ఐలేష్ యాదవ్, రమేష్ యాదవ్, శంకర్, రమేష్ శెట్టి, గోపాల్, సర్వ సత్తయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఆర్. గోవింద్, జి. అశోక్, బి. చలపతి రావు,సి.హెచ్. శ్రీనివాస్ గౌడ్, కొల్ల నవీన్ కుమార్, భూపతి నరసింహ, విద్యాసాగర్, రామకృష్ణ, శివ, బాల కొమురయ్య, నరేష్, జగన్, స్వామి, చంద్రం చారి, గణేష్, హుసేన్ తదితరులు పాల్గొన్నారు.


# ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులు రోడ్లపై తిరిగితే సీజ్


**- విద్యార్థుల భద్రతపై రాజీ లేదు: ఎంవీఐ సంగం వెంకట పుల్లయ్య**

**మణుగూరు,జూన్ 03( మీడియా టుడే):**
విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని, ఫిట్‌నెస్ లేని విద్యాసంస్థల బస్సులు రోడ్లపై నడిస్తే వాటిని సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని భద్రాచలం యూనిట్ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య హెచ్చరించారు. రవాణా శాఖ భద్రాచలం యూనిట్ ఆధ్వర్యంలో మణుగూరు స్నేహ గార్డెన్స్‌లో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మణుగూరు డివిజన్ పరిధిలోని విద్యాసంస్థల యాజమాన్యాల ప్రతినిధులు, స్కూల్ బస్సు డ్రైవర్లు, సహాయకులు పాల్గొన్నారు. పిల్లలు దేశ భవిష్యత్తని, వారి భద్రతను కాపాడాల్సిన బాధ్యత విద్యాసంస్థల యాజమాన్యాలు, డ్రైవర్లు, సహాయకులతో పాటు రవాణా శాఖపై కూడా ఉందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలకు వాహనం లేదా రోడ్డు పరిస్థితులు మాత్రమే కాకుండా డ్రైవర్ మైండ్‌సెట్ కూడా ప్రధాన కారణమవుతుందని చెప్పారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, నిద్రమత్తులో వాహనం నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, అతివేగం, ఆవేశం, నిర్లక్ష్యం వంటి అంశాలు ప్రమాదాలకు దారితీస్తాయని తెలిపారు. డ్రైవర్లు ఓర్పు, క్రమశిక్షణ, బాధ్యతతో వ్యవహరిస్తే అనేక ప్రమాదాలను నివారించవచ్చన్నారు.

**ప్రత్యేక నిబంధనలు తప్పనిసరి..**
ప్రతి స్కూల్ బస్సుకు చెల్లుబాటు అయ్యే ఫిట్‌నెస్ సర్టిఫికేట్, పర్మిట్, ఇన్సూరెన్స్, పీయూసీ ధ్రువపత్రాలు ఉండాలని సూచించారు. ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్, ఎమర్జెన్సీ ఎగ్జిట్, స్పీడ్ గవర్నర్, జీపీఎస్ వంటి భద్రతా సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. స్కూల్ బస్సు డ్రైవర్లకు కనీసం ఐదేళ్ల అనుభవం ఉండాలని, వారి వయస్సు 60 ఏళ్లు మించరాదని తెలిపారు. 15 సంవత్సరాలకు పైబడిన బస్సులను విద్యార్థుల రవాణాకు వినియోగించరాదని స్పష్టం చేశారు.








**'అరైవ్--అలైవ్' లక్ష్యం ప్రాణాల రక్షణే..**
రాష్ట్ర ప్రభుత్వం, రవాణా శాఖ చేపట్టిన »ARRIVE--ALIVEµ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవడమేనని తెలిపారు. ప్రతి ఉదయం బస్సులో ఎక్కే విద్యార్థి సాయంత్రం క్షేమంగా ఇంటికి చేరుకోవడమే అందరి లక్ష్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల ప్రతినిధులు ఎమ్ అరవింద్ కుమార్,జి. మధు సూదన్ రెడ్డి, యూసుఫ్ షరీఫ్, ప్రతాప్ రెడ్డి,ఐజాక్ థామోస్,శ్రీనివాస్,చంద్ర మౌళి,సంపత్ రెడ్డి, జానిమియా ఖాన్,రామన్ రెడ్డి,నరేందర్ డ్రైవర్లు, సహాయకులు, రవాణా శాఖ సిబ్బంది భీముడు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని విషాహారంతో స్పృహకోల్పోయిన దున్న

**- ఆరు గంటల వైద్యంతో జీవం పోసుకున్న దున్న**

**కోదాడ, జూన్ 03 (మీడియా టుడే)-:**



కోదాడ పట్టణం లో ఒక పశువుల యజమాని ఎప్పటిలానే తన పశువులను బైటకు వదిలారు. రాత్రి పొద్దుపోయిన తరువాత ఇంటికి వచ్చి తెల్లారేసరికి నోటి నుండి చొంగ కారుతూ స్పృహలేకుండా ఒళ్లు బిగదీసుకొని పడిపోయింది. వైద్యం కోసం స్థానిక ప్రాంతీయ పశువైద్యశాలకు తరలించగా పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య ఇక కాలం లో రెండు రకాల గ్లూకోజ్ అందిస్తూ, విషానికి విరుగుడు ఇస్తూ ఆరుగంటల పాటు శ్రమించిన అనంతరం దున్న మెళకువ లోకి వచ్చి తల లేపి కూర్చుంది. ప్రాణం పోయింది అనుకున్న దూడ లేచి కూర్చోవడం తో యజమాని సంతోషించారు చికిత్సా కార్యక్రమములో సిబ్బంది చంద్రకళ, సాగర్ పాల్గొన్నారు

# బాధ్యతల స్వీకరణ..



**రాయికల్-మీడియా టుడే-జూన్ 3:**
రాయికల్ మండలం అల్లీపూర్ క్లస్టర్ ఏఈఓగా రమ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్లస్టర్ పరిధిలోని అల్లిపూర్, కిష్టంపేట, కుర్మపల్లి, ఉప్పుమడుగు, అయోధ్య, శ్రీరాంనగర్, సింగారావుపేట గ్రామాల ప్రజలు పంట అవశేషాలు కాల్చకుండా నేలలో కలియదున్నాలని సూచించారు.

# మహిళ మృతదేహం లభ్యం



**రాయికల్-మీడియా టుడే-జూన్ 3:**
రాయికల్ మండలం మైతాపూర్ శివారులోని చాకలి ఐలమ్మ విగ్రహం దగ్గర గల వ్యవసాయ బావిలో బుధవారం రాత్రి గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం అయింది. బావి ఒడ్డుకు పారగాన్ చెప్పులు, తెల్ల రంగు టవల్ ఉంది. మృతదేహన్ని చూచిన వారు పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యుత్ ఘాతంతో రెండు ఆవులు మృతి



**రాయికల్-మీడియా టుడే-జూన్ 3:**
రాయికల్ మండలం బోర్నపల్లి గ్రామ శివారులో విద్యుత్ ఘాతంతో బుధవారం రెండు ఆవులు మృతి చెందాయి. పెరికపెల్లి గ్రామానికి చెందిన రైతు బొడ్డు సత్తన్నకు చెందిన ఆవులు శనిగ వాగు ఒడ్డున గడ్డి మేస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ తీగలు తగిలి విద్యుత్ ఘాతంతో రెండు ఆవులు మృతి చెందాయి. విద్యుత్ అధికారులు నష్టపరిహారం అందించి బాధిత రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## లబ్ధిదారులకు సీఎం సహాయనిధి
# చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి

**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి జూన్ 03**



ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి ఈరోజు హైదరాబాద్‌లోని తమ నివాసంలో వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు మరియు ఎల్ఓసీ పత్రాలను మండలాల ముఖ్య నాయకుల సమక్షంలో అందజేశారు,అనంతరం కడ్తాల్ మండలంలోని గోవిందాయపల్లి తండాకు చెందిన గ్రామ సర్పంచ్ రమేష్,ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు,ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు మద్దతు ప్రకటించారు,తదుపరి, ఆమనగల్ మరియు కడ్తాల్ మండలాలకు చెందిన న్యాయవాదులు పట్టణంలో నూతన భవనం నిర్మాణం మరియు సకల సదుపాయాల కల్పనకు సంబంధించి ఎమ్మెల్యే కి వినతిపత్రం సమర్పించారు,అలాగే, వెల్దండ మండలంలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన దినేష్ సాగర్ కు ఎమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కందికట్కూర్ గ్రామస్తున్ని సీపీఆర్ చేసి
# ప్రాణాన్ని కాపాడిన కోర్టు కానిస్టేబుల్ భాస్కర్

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 03 :**



జిల్లా కోర్టు ఆవరణలో గుండె నొప్పితో కుప్పకూలిని వ్యక్తికి సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడిన కొనరావుపేట కోర్టు కానిస్టేబుల్ భాస్కర్ . కోర్టు కానిస్టేబుల్ భాస్కర్ ని అభినందించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే బుధవారం రోజు జిల్లా కోర్టు ఆవరణలో ఇల్లంతకుంట మండలం కట్కూరు గ్రామానికి చెందిన వెంకటేశం కోర్టు కి హాజరు కాగా అకస్మాత్తుగా గుండె నొప్పితో కుప్పకులగా అక్కడే ఉన్న కొనరావుపేట పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ భాస్కర్ సకాలంలో స్పందించి సీపీఆర్ చేయడంతో బాధితుడు స్పృహలోకి రావడంతో పాటు ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు కానిస్టేబుల్స్ చాకచక్యంగా వ్యవహరించడంతో వెంకటేశం ప్రాణాలతో బయటపడ్డారు. సీపీఆర్ చేసి వ్యక్తి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ లను నెటిజన్లు అభినందిస్తున్నారు. హార్ట్ ఎటాక్ వచ్చిన వారికి తక్షణం సాయపడేలా పోలీసులకు ఉన్నతాధికారులు ఇప్పించిన సీపీఆర్ శిక్షణ ఓ నిండు ప్రాణం నిలబెట్టింది

# స్పోర్ట్స్ ఆఫ్ అథారిటీ ఆఫ్ ఇండియాకి ఎంపికైన విద్యార్థిని

**ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గత మూడు దశాబ్దాలలో ఇదే మొదటిసారి..**

**పలువురు ప్రముఖుల అభినందనలు..**

**ఘనంగా సన్మానించిన మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్..**

**మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన విస్డం పాఠశాల యజమాన్యం..**



**రాయికల్: మీడియా టుడే:జూన్ 3:**
జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రానికి చెందిన విస్డం పాఠశాల లో చదువుతున్న చిదుమల్ల సాన్విక అనే విద్యార్థిని హైదరాబాద్ గచ్చిబౌలిలోని స్పోర్ట్స్ ఆఫ్ అథారిటీ ఆఫ్ ఇండియా (క్రీడా పాఠశాల) కు ఎంపికైంది.. గత మూడు దశాబ్దాల కాలంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఇదే మొదటిసారి కావడం గమనార్హం... ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కరీంనగర్ జగిత్యాల లాంటి పట్టణాలలో అన్ని రకాల వసతులు ఉన్నా కూడా గత మూడు దశాబ్దాల కాలంలో ఏ పాఠశాల విద్యార్థి కూడా ఈ ఎంపిక కాలేకపోవడం ఒకింత బాధ కలిగించే విషయం..కానీ సాన్విక ఈ ఘనత సాధించడం పట్ల విస్డం పాఠశాల కరస్పాండెంట్ రాజిరెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాల నుంచి విద్యార్థులను క్రీడారంగంలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పాల్గొన విధంగా శిక్షణ ఇస్తున్నామని. ఈరోజు అందుకు తగిన ప్రతిఫలం లభించిందని హర్షం వ్యక్తం చేశారు. సాన్విక మొదటి నుండి క్రీడలలో చురుకుగా పాల్గొంటుందని అది గుర్తించి ఆమెపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి శిక్షణ ఇచ్చామని ఆమెకే కాకుండా పాఠశాలలో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి క్రీడలలోని ప్రాథమిక అంశాల నుండి వారి లోపాలను సరిదిద్దుతూ శిక్షణ కొనసాగు తుందన్నారు. చదువులలో విద్యార్థులు రాణించా లంటే వారు క్రీడల పట్ల కూడా అవగాహన కలిగి ఉండాలి.మేము చదువుతో పాటు క్రీడలపై కూడా విద్యార్థులను ప్రోత్సహిస్తాం.. క్రీడల ద్వారా శారీరక మరియు మానసిక ప్రశాంతత నెలకొంటుంది.. ఆత్మవిశ్వాసంతో విద్యార్థులు ముందుకు సాగుతారు..కేవలం క్రీడలనే కాకుండా విద్యార్థులు ఏ ఏ రంగాలలో తమ నైపుణ్యాన్ని చూపిస్తారో వాటిలో వారికి శిక్షణ ఇస్తాం అన్నారు.

**మంత్రి చేతుల మీదుగా సన్మానం అందుకోవడం ఆనందంగా ఉంది...**

ఇలా ఉండగా గత మూడు దశాబ్దాల కాలంలో మొదటిసారిగా క్రీడా పాఠశాలకు ఎంపికైన తమ పాఠశాల విద్యార్థిని సాన్వికను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ సన్మానించడం పట్ల విస్డం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఏ.ఎమ్ .రాజు రెడ్డి మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా.. ఆహ్లాదం పెంచేలా వేములవాడ బండ్ పార్క్ అభివృద్ధి

**భక్తులకు కనువిందు చేసేలా, ప్రత్యేక ఆకర్షణగా 40 ఫీట్ల మహాశివుడి విగ్రహం, సప్తమాత్రికల విగ్రహాలు**

**త్వరలో అందుబాటులోకి బోటింగ్ సదుపాయం**

**రాజన్న పుణ్య క్షేత్రానికి మరింత శోభ.. పర్యాటక రంగానికి ఊతం**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే, జూన్ 03 :**
దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ పుణ్య క్షేత్ర ఆధ్యాత్మిక శోభ మరింత వెల్లివిరిసేలా గుడి చెరువు బండ్ పార్క్ పై మహాశివుడి విగ్రహం, సప్తమాత్రికల విగ్రహాల ఏర్పాటు పూర్తి అయింది. వేములవాడ గుడి చెరువు బండ్ పార్కును భక్తి భావం పెంచేలా.. ఆహ్లాదం.. ఆనందాన్ని పంచేలా వీటీఏడీఏ (వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ) ఆధ్వర్యంలో అందంగా తీర్చిదిద్దుతున్నారు. వేములవాడ దేవస్థానానికి సమీపంలో ఉన్న ఈ బండ్ పార్క్ ను పట్టణ ప్రజలు, ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడంతో పాటు, సుందరీకరణ పనులు చేపడుతున్నారు. గుడి చెరువు అభివృద్ధి పనులను గత ఆరు నెలల క్రితం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రణాళిక ప్రకారం చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు ఆధ్యాత్మికత భావం ఉట్టిపడేలా, భక్తి భావం పెంపొందించేలా మహాశివుడి విగ్రహంతో పాటు, సప్తమాత్రికల విగ్రహాలు, అలాగే గుడి చెరువులో బోటింగ్ సదుపాయం ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆలోచన, ఆదేశాల మేరకు పర్యాటక శాఖ అధికారులు బండ్ పార్క్ లో 40 ఫీట్ల ఎత్తైన మహాశివుడి విగ్రహం, సప్తమాత్రికల విగ్రహాలు ఏర్పాటు చేశారు. గుడి చెరువులో బోటింగ్ సదుపాయం అందుబాటులోకి తీసుకువచ్చేందుకు టెండర్ దశలో ఉన్నాయి. వేగంగా టెండర్ ప్రక్రియ పూర్తి చేసి బోటింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేసేందుకు పర్యాటక శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. బోటింగ్ సదుపాయం అందుబాటులోకి వస్తే కుటుంబాలతో వచ్చే భక్తులు, పర్యాటకులకు మరింత వినోదాన్ని అందించడంతో పాటు వేములవాడలో పర్యాటక రంగ అభివృద్ధికి కూడా దోహదపడనుంది. బండ్ పార్క్ లో శివుని విగ్రహం, సప్తమాత్రికల విగ్రహాల ఏర్పాటు, బోటింగ్ సదుపాయం, ఇతర అభివృద్ధి పనులపై పట్టణ ప్రజలు సానుకూల స్పందన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రారంభానికి సిద్ధం చేయాలి : జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
తుది దశకు చేరుకున్న బండ్ పార్క్ మిగతా అభివృద్ధి పనులను పూర్తి చేసి, బోటింగ్ సదుపాయం అందుబాటులోకి తీసుకువచ్చి త్వరగా ప్రారంభానికి సిద్ధం చేసేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం వేములవాడ పట్టణంలోని గుడి చెరువు బండ్ పార్క్ ను క్షేత్ర స్థాయిలో సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.నేమ్ బోర్డు, టాయిలెట్లు, ఎవెన్యూ ప్లాంటేషన్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పనులు పూర్తి చేసి త్వరలో ప్రారంభానికి సన్నాహాలు చేయాలని సూచించారు.

# భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పక్కడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాల పల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 3 :**
జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు.ప్రత్యేక ఓటరు సవరణపై బుధవారం ఐడిఓసి కార్యాలయం నుండి రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్ అధికారు లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా 01.10.2026 ను అర్హత తేదీగా నిర్ణయించి షెడ్యూల్ విడుదల చేశారని అప్పటి వరకు 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరు నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా 25.06.2026 నుండి 24.07.2026 వరకు బూతు స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్వహిస్తారని,బూతు స్థాయి అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి, ఓటర్ల వివరాలను సేకరిస్తారని తెలిపారు. ఓటర్లు తమవివ రాలనుసరిచూసుకోవాలని ఏవైనా పొరపాటు ఉంటే బూతు స్థాయి అధికారులకు తెలియ చేయాలని తెలిపారు. బూతు స్థాయి అధికారి ప్రతి ఇంటిని తప్పకుండా మూడు సార్లు సందర్శించాలని తెలిపా రు. ఓటర్లు ఆన్‌లైన్ ద్వారా అవసరమైన ఫారాలు డౌన్‌లోడ్ చేసుకుని సమర్పించవచ్చని, బూతు స్థాయి అధికా రులు ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖా స్తులు పరిగ ణనలోకి తీసుకోవాలని సూచించారు. 31.07.2026 న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించబడు తుందని, తదుపరి 31.07.2026 నుండి 30.08.2026 వరకు అభ్యంతరాలు మరియు క్లెయిమ్‌లు స్వీకరించాలని తెలిపారు.

# ఆయిల్ పామ్ పంట దగ్ధం



**రాయికల్-మీడియా టుడే-జూన్ 3:**
రాయికల్ పట్టణంలోని పిల్టర్ బెడ్ దగ్గర రైతు మోసరపు సాయబుకి చెందిన ఆయిల్ పామ్ తోటకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టగా చేతికి వచ్చిన దాదాపు అరవై వరకు చెట్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. అగ్నిమాపక శకటం ఆలస్యం గా రావడంతో పంట నష్టం మరింత పెరిగింది. అధికారులు స్పందించి రైతుకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103